ప్రభాత
# నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | TGTEL/25/A0100 | వాస్తవాలే వార్తలుగా..

22.7.2025
మంగళవారం Tuesday
సంపుటి (volume): 1
సంచిక (Issue): 47
పేజీలు : 14
Pages : 14
వెల రూ. 2.00
Published from : Hyderabad
Circulated to : Telangana

రిపోర్టర్లు కావలెను
జర్నలిజంలో ఆసక్తి ఉన్నవారికి నేటి సాక్షి ఆహ్వానం పలుకుతుంది.
తెలుగు రాష్ట్రాలలో జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయిలో రిపోర్టర్లుగా పని చేయుటకు ఆసక్తి, అనుభవం ఉన్నవారు ఈ క్రింది నంబర్లకు కాల్ చేసి సంప్రదించగలరు.

9119949944
7897222788 - 7897222789



# భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండండి

**హైదరాబాద్, జూలై 21:** భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్లను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. అన్ని విభాగాల అధికారులను అప్రమత్తం చేయాలని వారికి సూచించారు. సోమవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో అన్ని జిల్లాల కలెక్టర్లతో సీఎం రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జూన్ నుంచి ఇప్పటి వరకు 21 శాతం వర్షపాతం నమోదు అయ్యిందని.. ఇది తక్కువ వర్షపాతమని సీఎం పేర్కొన్నారు. అయితే గత మూడు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయని.. అన్ని విభాగాలను మిగతా 2 లో

- ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలి
- అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలి
- హైదరాబాద్‌లో ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూడండి
- అంటువ్యాధులు ప్రబలకుండా గిరిజన ప్రాంతాల్లో దృష్టి
- యూరియా కొరత లేకున్నా కొందరు అసత్య ప్రచారాలు
- 25 నుంచికొత్త రేషన్ కార్డుల పంపిణీకి చర్యలు
- కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎం రేవంత్ రెడ్డి

## ఆదివాసీల ఆందోళనతో దిగొచ్చిన ప్రభుత్వం

- జీవో 49ని నిలిపివేస్తూ సీఎం నిర్ణయం
- సీఎంను కలిసిన మంత్రి సీతక్క తదితరులు

02



## 42శాతం రిజర్వేషన్లపై కాంగ్రెస్ మోసం

- సాధ్యం కాదని తెలిసీ బీసీ ఓట్ల రాజకీయం
- రిజర్వేషన్లను తొమ్మిదో షెడ్యూల్‌లో ఎలా పెడతారు
- ఢిల్లీలో మీడియా సమావేశంలో బీజేపీ అధ్యక్షుడు రామ్

02



## పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభం




03

- లోక్‌సభలో నినాదాలతో తొలిరోజు వాయిదా
- రాజ్యసభలో నలుగురు కొత్త సభ్యుల ప్రమాణం

04

## ఆపరేషన్ సిందూర్‌పై చర్చించాలి



- ట్రంప్ వ్యాఖ్యలపై వివరణ ఇవ్వాలి
- రాజ్యసభలో విపక్షనేత ఖర్గే డిమాండ్

04

# విజయోత్సవ వేళ పార్లమెంట్ సమావేశాలు

- ఉగ్రవాదం, నక్సలిజం నుంచి విముక్తి
- ఆపరేషన్ సిందూర్‌తో పాక్ ఉగ్రమూకల ధ్వంసమైన సైనిక శక్తిని ప్రపంచం గుర్తించింది
- అంతరిక్షంలో త్రివరణ పతాకం ఎగరేసిన శుభాంశు శుక్లా
- పార్లమెంట్ ముందు మీడియాతో ప్రధాని మోడీ

04

స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి భారతదేశం ఉగ్రవాదం, నక్సలిజం వంటి సమస్యలను ఎదుర్కొంటోందని ప్రధాని మోడీ అన్నారు. నేడు నక్సలిజం, మావోయిజం ప్రభావం వేగంగా తగ్గుతోందని చెప్పారు. పార్లమెట్ సమావేశాలను పురస్కరించుకుని ఆయన పార్లమెంట్ ముందు మీడియాతో మాట్లాడారు. వర్షాకాలం సమావేశాలకు మీ అందరికీ స్వాగతం అని ప్రధాన మంత్రి మోదీ అన్నారు. దేశ భద్రత, సైనిక శక్తి, ఆర్థిక వ్యవస్థ, సైన్స్ అండ్ టెక్నాలజీ, వ్యవసాయ రంగంలో జరుగుతున్న అభివృద్ధిని గురించి ఆయన మాట్లాడారు.




## లోక్‌సభలో గొంతు నొక్కారు



- మాట్లాడే అవకాశం ఇవ్వడం లేదు
- విపక్షనేత రాహుల్ గాంధీ ఆరోపణ

04

## కేరళ మాజీ సీఎం కన్నుమూత

### ఆస్పత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస



తిరువనంతపురం, జూలై 21: భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు)లో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. సీనియర్ కమ్యూనిస్టు నేత, కేరళ మాజీ సీఎం వీఎస్ అచ్యుతానందన్ (101) కన్నుమూశారు. గుండెపోటుతో గతనెల 23వ తేదీన ఆస్పత్రిలో చేరిన ఆయన.. పరిస్థితి విషమించి సోమవారం తుది శ్వాస విడిచారు. ఆయన మ రణవార్త తెలిసి కమ్యూనిస్టు నేతలంతా దిగ్భ్రాంతికి గురయ్యారు. 1923 అక్టోబర్ 20న అలప్పుజ జిల్లాలోని పున్నప్రాలో ఒక కార్మిక కుటుంబంలో జన్మించిన అచ్యుతానందన్. ట్రేడ్ యూనియన్ కార్యకలాపాల ద్వారా రాజకీయా ల్లోకి అడుగుపెట్టాడు. 1939లో స్టేట్ కాంగ్రెస్లో చేరారు. 1940లో కమ్యూ నిస్ట్ పార్టీ సభ్యుడయ్యారు. 15 ఏళ్లు వరుసగా కేరళ అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నారు. 2006 నుంచి 2011 వరకు కేరళ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఆయన పనిచేశారు. చివరిసారిగా 2016 నుండి 2021 వరకు కేబినెట్ హోదాతో పరిపాలనా సంస్కరణల కమిషన్ చైర్మన్ గా ప్రభుత్వ పదవిలో ఉన్నారు.

# గురుకులాల్లో ఫుడ్ పాయిజనింగ్‌లు

- వందమంది పిల్లలు ప్రాణాలు పోయినా లెక్కలేదు
- సీఎం రేవంత్ తీరుపై మండిపడ్డ హరీష్ రావు

**హైదరాబాద్, జూలై 21:** ఢిల్లీకి చక్కర్లు కొట్టడం తప్ప, రాష్ట్రంలో పరిపాలనను చక్కదిద్దడం చేతగాదా అని సిఎం రేవంత్ రెడ్డిపై బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు మండిపడ్డారు. గురుకులాల్లో ఫుడ్ పాయిజన్ ఘటనలపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు మండిపడ్డారు. 20నెలల కాంగ్రెస్ పాలనలో పాము కాట్లు, ఆత్మహత్యలు, ఫుడ్ పాయిజనింగ్‌లతో 100కు పైగా గురుకుల విద్యార్థులు ప్రాణాలు కోల్పోతే ఎందుకు సీరియస్‌గా తీసుకోవడం లేదని ప్రశ్నించారు. కేసీఆర్ గురుకులాల ఖ్యాతిని ఎవరెస్ట్ శిఖరం ఎత్తున నిలబెడితే.. రేవంత్ రెడ్డి అధఃపాతాళానికి దిగజార్చాడని విమర్శించారు. ఇంకెంత మంది ప్రాణాలు కోల్పోతే మీ రాతి గుండె కరుగుతుందని ప్రశ్నించారు. మిగతా 3 లో



## హెచ్‌సీఏ అక్రమాల్లో కేటీఆర్, కవిత

తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి గురువారెడ్డి

03





## కల్లు దుకాణాలు బంద్ చేస్తే ఊరుకోం

03

బంద్ పెడితే అవినీతి ఎమ్మెల్యేల పేర్లు బయటపెడతాం
మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్

## ఉద్దేశ్యపూర్వకంగానే నాపై దాడి

పార్టీకి చెందిన వారే దాడికి పాల్పడ్డారు
కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేశ్ ఆరోపణ

03



## సినీ సెలబ్రిటీలకు షాక్

- రానా, విజయ్ దేవరకొండ, మంచు లక్ష్మి, ప్రకాశ్ రాజ్‌కు ఈడీ నోటీసులు

02



ప్రభాత నేటి సాక్షి
TGTEL/25/A0100 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..





# సినీ సెలబ్రిటీలకు షాక్

**రానా, విజయ్ దేవరకొండ, మంచు లక్ష్మి, ప్రకాశ్ రాజ్‌కు ఈడీ నోటీసులు**

**హైదరాబాద్, జూలై 21:** బెట్టింగ్ యాప్ కేసులో ఈడీ అధికారులు సినీ సెలబ్రిటీలకు షాక్ ఇచ్చారు. ఈ కేసులో ముమ్మరంగా విచారణ చేస్తున్న క్రమంలో బెట్టింగ్ యాప్ కేసులో నిందితులుగా ఉన్న సినీ సెలబ్రెటీలకు సోమవారం నోటీసులు జారీ చేశారు. ఇప్పటికే పలువురిని పోలీసులు విచారించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో దగ్గుబాటి రానా, ప్రకాష్‌రాజ్, విజయ్ దేవరకొండ, మంచు లక్ష్మీప్రసన్న విచారణకి హాజరవ్వాలని ఈడీ అధికారులు నోటీసులు పంపించారు. జులై 23న దగ్గుబాటి రానా, జులై30న ప్రకాష్‌రాజ్, ఆగస్ట్ 6న విజయ్ దేవరకొండ, ఆగస్ట్ 13న మంచు లక్ష్మీప్రసన్న విచారణకి హాజరవ్వాలని నోటీసులో తెలిపారు. విదేశీ బెట్టింగ్ యాప్‌లను వీరు ప్రమోట్ చేసినట్లు ఈడీ అధికారులు గుర్తించారు. ఈ క్రమంలో వీరిని మనీ లాండరింగ్ కోణంలో ఈడీ అధికారులు విచారణ చేయనున్నట్లు తెలుస్తోంది. బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేసినందుకు ఆయా కంపెనీల నుంచి సినీ సెలబ్రెటీలకు నగదు ఎక్కడి నుంచి వచ్చిందనే విషయంపై విచారణ చేయనున్నారు. ఇప్పటికే హైదరాబాద్, సైబరాబాద్ పోలీసులు వీరిపై కేసులు నమోదు చేశారు. ఎఫ్‌ఐఆర్‌ల ఆధారంగా ఈడీ అధికారులు కేసు నమోదు చేశారు. సినీ సెలబ్రెటీలు బెట్టింగ్ యాప్‌లని ప్రమోట్ చేయడంతోనే పలువురు ఆకర్షితులు అయ్యారని ఈడీ అధికారులు, పోలీసులు చెబుతున్నారు. బెట్టింగ్ యాప్‌లలో పెట్టుబడి పెట్టి అమాయకులు మోసపోయినట్లు అధికారులకి ఫిర్యాదులు అందాయి. ఈ క్రమంలో ఈడీ అధికారులు, పోలీసులు ముమ్మరంగా దర్యాప్తు జరుపుతున్నారు. ఎంతోమంది బెట్టింగ్ యాప్‌ల బారిన పడి ఆత్మహత్యలు చేసుకోవడంతో ఈడీ అధికారులు, పోలీసులు ఈ కేసుని సీరియస్‌గా తీసుకుని విచారణ జరుపుతున్నారు.


# ఆదివాసీల ఆందోళనతో దిగొచ్చిన ప్రభుత్వం



**హైదరాబాద్,జూలై21:** ఆదిలాబాద్ జిల్లాలో కుమురం భీం కన్జర్వేషన్ కారిడార్ కోసం ఇచ్చిన జీవో 49ని రాష్ట్ర ప్రభుత్వం నిలిపివేసింది. ఆదివాసీల అనుమానాలు, ఆందోళనల నేపథ్యంలో జీవో 49 నిలిపివేయాలని అధికారులను సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. తడోబా –టైగర్ రిజర్వ్, కవ్వాల్ –టైగర్ రిజర్వ్‌లను కలుపుతూ మధ్యలో ఉన్న ప్రాంతంలో కుమురంభీం కన్జర్వేషన్ కారిడార్ ఏర్పాటు– చేస్తూ గత నెల 30న ప్రభుత్వం జీవో 49 విడుదల చేసింది. ఆసిఫాబాద్, కెరమెరి, రెబ్బెన, తిర్యాణి, కాగజ్‌నగర్, సిర్పూర్, కర్జెల్లి, బెజ్జూర్, పెంచికల్‌పేట్ రేంజ్‌లలో లక్షా 49 వేల హెక్టార్లను టైగర్ రిజర్వులోకి మారుస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. అయితే, జీవో 49ను రద్దు చేయాలని ఆదివాసీ ప్రజలతో పాటు– మంత్రి సీతక్క, ఆదివాసీ ఎమ్మెల్యేలు కోరారు. మంత్రి సీతక్క, ఆదిలాబాద్ జిల్లా ఇంఛార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ వివిధ అంశాలు చర్చించి.. జీవో 49 అమలును నిలిపివేయాలని సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో జీవో 49ను నిలిపివేస్తూ ప్రభుత్వం సోమవారం మెమో జారీ చేసింది. మంత్రి సీతక్క, ఆదివాసీ ఎమ్మెల్యేలు, నేతలు సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఇదిలావుంటే జీవోకు నిరసనగా జిల్లా బంద్‌ను కూడా నిర్వహించారు. పెద్ద ఎత్తున నిరసనలు రావడంతో సిఎం కూడా సానుకూలంగా స్పందించారు.

# నగరంలో పలుచోట్ల భారీ వర్షం

**హైదరాబాద్,జూలై21:** హైదరాబాద్ మహానగరంలోని వివిధ ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. సోమవారం సాయంత్రం భారీ వర్షం కురిసే అవకాశముందని ఇప్పటికే ట్రాఫిక్ పోలీసులు ఎక్స్ ఖాతా వేదికగా వెల్లడించారు. అత్యవసరమైతే తప్ప.. అనవసరంగా ప్రయాణాలు చేయవద్దని ఈ సందర్భంగా ప్రజలకు సూచించారు. ట్రాఫిక్ పోలీసులు, హైదరాబాద్ నగర పాలక సంస్థ, డీఆర్‌ఎఫ్ అందించే సమాచారాన్ని తెలుసుకుని.. వారి సూచనలు పాటించాలని విజ్ఞప్తిచేశారు. తెలంగాణలోని వివిధ ప్రాంతాల్లో పలు చోట్ల భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తున్న సంగతి తెలిసిందే. హైదరాబాద్ నగరంలో సైతం ఇటీ–వల పలు రోజులపాటు– వరుసగా వర్షాలు కురిసిన విషయం విదితమే. భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలంటూ ప్రజలకు ప్రభుత్వం ఇప్పటికే సూచించింది. అలాగే ఉన్నతాధికారులకు సైతం ప్రభుత్వం కీలక ఆదేశాలు జారీ చేసింది. మరోవైపు భారీ వర్షాల నేపథ్యంలో.. జీహెచ్‌ఎంసీ, డీఆర్‌ఎఫ్ సిబ్బందిని ప్రభుత్వం అప్రమత్తం చేసింది. మరోవైపు జులై 21, 22 తేదీల్లో హైదరాబాద్‌లో భారీ వర్షాలు కురుస్తాయని ఇప్పటికే భారత వాతావరణ విభాగం వెల్లడించిన సంగతి తెలిసిందే. అలాగే తెలంగాణలోని వివిధ జిల్లాల్లో సైతం భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ఈ నేపథ్యంలో తెలంగాణలోని వివిధ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ ప్రకటించింది. ఈ వర్షాలు.. సోమ, మంగళవారాలే కాకుండా.. మరో రెండు రోజులు వరకు కురిసే అవకాశముందని భారత వాతావరణ విభాగం తెలిపింది. మరి ముఖ్యంగా తూర్పు, దక్షిణ, మధ్య తెలంగాణలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. అలాగే ఉదయం, సాయంత్రమే కాకుండా రాత్రి సమయాల్లో సైతం భారీ వర్షం కురుస్తుందని వివరించింది.



# భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండండి

మొదటి పేజీ తరువాయి



అప్రమత్తం చేసి ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడాలని ఆదేశించారు. భారీ వర్షాల నేపథ్యంలో హైదరాబాద్ నగరంలో ఇప్పటికే 150 బృందాలను ఏర్పాటు– చేశామని ముఖ్యమంత్రి చెప్పుకొచ్చారు. వాతావరణ సూచనలకు అనుగుణంగా కమాండ్ కంట్రోల్ రూమ్ నుంచి సమన్వయం చేసుకుని ముందుగానే బృందాలను పంపిస్తున్నామని చెప్పారు. పోలీస్ కమిషనరేట్లల్లోని ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో ఉండాలని ఆదేశించారు. హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా సమన్వయంతో పని చేయాలని సూచించారు. జిల్లాల్లో పిడుగుపాటు– కారణంగా జరిగే నష్టాల వివరాలు నమోదు చేయాలని వారికి వివరించారు. గిరిజనులు అంటువ్యాధుల బారిన పడకుండా ఐటీడీఏ ప్రాంతాల అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యులు ఎల్లవేళలా ప్రజలకు అందుబాటు–లో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే పశువులకు సంబంధించి వెటర్నరీ విభాగం సైతం అప్రమత్తంగా ఉండాలని హుకుం జారీ చేశారు. ఆ క్రమంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్లను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. అజాగ్రత్తగా ఉంటే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి తేల్చి చెప్పారు. ప్రతీరోజు జిల్లా కలెక్టర్ల కార్యాచరణకు సంబంధించి ప్రభుత్వానికి పూర్తి నివేదికను అందించాలని సీఎస్ రామకృష్ణారావును ఈ సందర్భంగా సిఎం ఆదేశించారు. భారీ వర్షాలను దృష్టిలో పెట్టుకుని.. సాగునీటికి సంబంధించి వాటర్ మేనేజ్‌మెంట్ ఉండాలని సీఎం రేవంత్ రెడ్డిగ అభిప్రాయపడ్డారు. 2 కోట్ల 85 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం ఉత్పత్తి చేయడం ద్వారా దేశంలోనే తెలంగాణ నెంబర్ వన్ స్థానంలో నిలిచిందని ఆయన గుర్తు చేశారు. యూరియా స్టాక్‌కు సంబంధించి ప్రతీ ఎరువుల దుకాణం వద్ద స్టాక్ వివరాలను బోర్డుపై ప్రదర్శించాలని అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. స్టాక్ డిటైల్స్ ఆన్‌లైన్‌లో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎరువుల కొరత ఉన్నట్లు– కొందరు కృత్రిమ కొరత సృష్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. రాష్ట్రంలో కావాల్సినంత యూరియా స్టాక్ ఉందని ఆయన స్పష్టం చేశారు. ఇతర వ్యాపార అవసరాలకు యూరియా ఉపయోగిస్తే కఠిన చర్యలు తీసుకోండంటూ అధికారులను ఆదేశించారు. రైతుల కంటే ఏదీ ముఖ్యం కాదని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఎరువులకు సంబంధించి ఫిర్యాదులకు ప్రత్యేక డెస్క్ ఏర్పాటు– చేయాలని ఉన్నతాధికారులను ఈ సందర్భంగా సీఎం రేవత్ రెడ్డి ఆదేశించారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 96 లక్షల 95 వేల 299 రేషన్ కార్డులు ఉన్నాయన్నారు. గతంలో రేషన్ షాపులపై ఆసక్తి ఉండేది కాదని.. సన్న బియ్యంతో రేషన్ కార్డులకు డిమాండ్ పెరిగిందన్నారు. అంతేకాదు రేషన్ కార్డు విలువ, రేషన్ షాపు విలువ పెరిగిందన్నారు. జులై 25 నుంచి ఆగస్టు 10వ తేదీ వరకు అన్ని మండల కేంద్రాల్లో అధికారికంగా రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం జరపాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఇన్‌చార్జి మంత్రులు రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమాలను జిల్లా కలెక్టర్లు కో–ఆర్డినేట్ చేసుకోవాలని.. అలాగే ప్రతీ మండలంలో జిల్లా కలెక్టర్లు, అడిషనల్ కలెక్టర్లు పాల్గొనాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. జిల్లాల పరిధిలోని ఐఏఎస్ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలని, రోజూ కలెక్టర్లు ఏ పనిచేశారో తనకు తెలియజేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. వారి కార్యాచరణ రిపోర్టు రోజూ తనకు పంపించాలన్నారు. వర్షాలు, వానాకాలం పంటసాగు, సీజనల్ వ్యాధులు, రేషన్‌కార్డుల పంపిణీ తదితర అంశాలపై చర్చించారు. రాయితీ ఎరువులను ఇతర అవసరాలకు వాడితే కఠిన చర్యలు తీసుకోవాలి. కలెక్టర్లు వాటర్ మేనేజ్‌మెంట్‌పై దృష్టి పెట్టాలి. అత్యవసర పరిస్థితుల్లో కలెక్టర్లు ఖర్చు చేసేందుకు ఒక్కొక్కరికి రూ.కోటి కేటాయించాలి. రేషన్ కార్డుల పంపిణీ నిరంతర పక్రియ.. ఆందోళన అవసరం లేదని సీఎం అన్నారు. ఈ సమీక్షా సమావేశంలో వివిధ శాఖల మంత్రులు, ఉన్నతాధికారులు, కలెక్టర్లు పాల్గొన్నారు.

# 42శాతం రిజర్వేషన్లపై కాంగ్రెస్ మోసం

**సాధ్యం కాదని తెలిసీ బిసీ ఓట్ల రాజకీయం**

**రిజర్వేషన్లను తొమ్మిదో షెడ్యూల్‌లో ఎలా పెడతారు**

**ఢిల్లీలో మీడియా సమావేశంలో బిజెపి అధ్యక్షుడు రామ్**



న్యూఢిల్లీ, జూలై 21: బీసీ రిజర్వేషన్ల విషయంలో కేంద్ర ప్రభుత్వం, భాజపాపై నిందలు వేస్తే ఊరుకోబోమని ఆ పార్టీ తెలంగాణ అధ్యక్షుడు రామచంద్రరావు అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని మోసం చేశారని.. సాధ్యం కాదని తెలిసినా బిల్లు తీసుకొచ్చారని విమర్శించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధ్యం కాదని తెలిసినా.. ఓటు– బ్యాంకు పాలిటిక్స్ కోసం మోసం చేస్తున్నారని మండిపడ్డారు. దిల్లీలో నిర్వహించిన మీడియా సమావేశంలో రామచంద్రరావు మాట్లాడారు. అసాధ్యమైన పనిని కేంద్రంపైకి నెట్టివేస్తున్నారన్నారు. భాజపా, కేంద్ర ప్రభుత్వంపై నిందలు వస్తే ఊరుకోం. మీకు న్యాయ సలహాదారులు లేరా?ముస్లింలకు 10 శాతం రిజర్వేషన్ తీసివేసి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలి. ముస్లింలకు ఇచ్చినవి రాజకీయ రిజర్వేషన్లు.. అందుకే వ్యతిరేకిస్తున్నాం. 42 శాతం బీసీ రిజర్వేషన్లను తొమ్మిదో షెడ్యూల్‌లోకి తీసుకురాలేం. దానికి సుప్రీంకోర్టు అనుమతించదు. తొమ్మిదో షెడ్యూల్‌లో చేర్చాలని అసెంబ్లీలో ఎందుకు చెప్పలేదని రామచంద్రరావు ప్రశ్నించారు. పార్టీని ఎలా నడిపించాలనే విషయంపై పెద్దల మార్గదర్శనం తీసుకునేందుకు ఢిల్లీకి వచ్చానని బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు రామచందర్ రావు అన్నారు. 46 సార్లు ఢిల్లీకి వచ్చిన సీఎం రేవంత్ రెడ్డికి రాహుల్ గాంధీ అపాయింట్‌మెంట్ దక్కలేదన్నారు. కానీ ప్రధానమంత్రి సహా కేంద్ర మంత్రులందరూ ఎప్పుడు అడిగితే అప్పుడు రేవంత్ రెడ్డికి సమయం ఇచ్చారని, మీ పార్టీ ముఖ్యమంత్రికి మీరే ఎందుకు సమయం ఇవ్వడం లేదు చెప్పాలన్నారు రామచందర్ రావు. మతపరమైన రిజర్వేషన్లను మేము వ్యతిరేకిస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. తొమ్మిదో షెడ్యూల్లో పెట్టడం కేంద్రం బాధ్యత అని అని అంటున్నారని, లీగల్ ఒపీనియన్ లేకుండా ఆర్డినెన్స్ తీసుకువచ్చారన్నారు. తొమ్మిదో షెడ్యూల్లో పెట్టే అంశాలు కూడా న్యాయ సమీక్షకు లోబడి ఉంటాయని కేశవనంద భారతి కేసులో సుప్రీంకోర్టు స్పష్టం చేసిందని, 2006లో అయ్యర్ కోహ్లీ కేసులో .. సుప్రీంకోర్టు మరోసారి కేశవనంద భారతి కేసు తీర్పు ను దగ్గర మరోసారి పునరుద్ఘాటించిందన్నారు. తెలంగాణ బీసీలను తప్పుదోవ పట్టించేందుకు ముఖ్యమంత్రి ఆర్డినెన్స్ తెచ్చారని, న్యాయపర మైన చిక్కులు తెలిసి ...బీసీలను మోసం చేస్తున్నందుకు ముఖ్యమంత్రి క్షమాపణ చెప్పాలన్నారు. బీసీ బిల్లుకు, ఆర్డినెన్స్ కు మద్దతు ఇచ్చాం.. వాటిని అమలు చేయాల్సిన బాధ్యత కాంగ్రెస్ పార్టీదేనని ఆయన వ్యాఖ్యానించారు. అంతేకాకుండా.. ఎన్నికలు జరగకుండా ఉండేందుకు జరిగే ఎత్తుగడే ఈ మోసమని ఆయన ఆరోపించారు. తమిళనాడు తీర్పు నేపథ్యంలో ...తొమ్మిదో షెడ్యూల్ లో పెట్టే పరిస్థితి లేదని, పార్టీ క్రమశిక్షణ దాటితే ఊరుకునే ప్రసక్తి లేదన్నారు రామచందర్‌రావు. నాయకులందరూ పార్టీ విధానాలకు లోబడే పని చేయాలని, ఈ అంశాన్ని అధిష్టానం దృష్టికి తీసుకెళ్లామన్నారు. కాంగ్రెస్‌లో రేవంత్ రాజగోపాల్ రెడ్డి మధ్య సమస్యలు.. బీఆర్ఎస్ లో కవితకు పార్టీకి మధ్య గొడవలు ఉన్నాయన్నారు. ప్రతి పార్టీలోనూ గొడవలు ఉన్నాయి వాటిని అంతర్గతంగా పరిష్కరించుకుంటామన్నారు.

# మరో 681 మంది డయాలసిస్ పేషెంట్లకు చేయూత

**హైదరాబాద్, జూలై 21 :** డయాలసిస్ పేషెంట్లకి రేవంత్ రెడ్డి ప్రభుత్వం శుభవార్త చెప్పింది. నూతనంగా 681 మంది డయాలసిస్ పేషెంట్లకు తెలంగాణ సర్కార్ చేయూత పెన్షన్లని మంజూరు చేయనుంది. దీంతో లబ్దిదారుల సంఖ్య 4710కి చేరింది. ఈ మేరకు ఫైలుపై మంత్రి సీతకక్క సంతకం చేశారు.

# సమాచార కమిషనర్లలో బిసిలు, ఎస్టీలు ఏరీ: కవిత



**హైదరాబాద్, జూలై 21 :** ఇటీవల కాలంలో తెలంగాణ జాగృతి తరపున ఎమ్మెల్సీ కవిత కీలక పోరాటాలు చేస్తూ తరచూ వార్తల్లో నిలుస్తున్నారు. అధికార కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలతో పాటు సొంతపార్టీ బీఆర్ఎస్ తీరుగా బహిరంగంగా ఎండగడుతున్నారు. తాజాగా ఎక్స్ వేదికగా సమాచార హక్కు చట్టం కమిషన్‌లో కమిషనర్ల నియాకంలో ప్రభుత్వ వైఖరిని విమర్శిస్తూ విమర్శల బాణం ఎక్కుపెట్టారు. సమాచార హక్కు చట్టం కమిషన్‌లో బీసీలు, ఎస్టీలకు చోటు– ఇవ్వరా అని ప్రశ్నిస్తూ ట్వీట్ చేశారు.

# రాజకీయ నాయకులు వాడే భాష బాధాకరం

**హుందాగా మాట్లాడడం నేర్చుకోవాలి**

**అభివృద్ధిని దెబ్బతీస్తున్న ఉచిత పథకాలు**

**మండలిచైర్మన్ గుత్తి సుఖేందర్ రెడ్డి**



నల్లగొండ, జూలై 21: రాజకీయ నాయకులు మాట్లాడే భాష వింటున్న ప్రజలు చీదరించు కుంటున్నారని శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. రాజకీయాల్లో భాషా వ్యవహారం పూర్తిగా దిగజారిందని అసహనం వ్యక్తం చేశారు. ప్రతి నాయకుడు ఆత్మపరిశీలన చేసుకోవాలన్నారు. పార్టీలకు అతీతంగా నాయకులు మాట్లాడే భాష మార్చుకోవాలని సూచించారు. తద్వారా తమ గౌరవాన్ని నిలుపుకోవాలని చెప్పారు. నల్లగొండలోని తన క్యాంప్ కార్యాలయంలో గుత్తా మీడియాతో మాట్లాడారు. నాయకులు ఇప్పటికైనా తమ భాషను మార్చుకోవాలన్నారు. ఇటీవలి కాలంలో రాజకీయ నాయకులు మాట్లాడే భాషపై గుత్తా సుఖేందర్ రెడ్డి అసహనం వ్యక్తం చేశారు. రాజకీయాల్లో భాషా వ్యవహారం పూర్తిగా దిగజారిందని, ప్రతి నాయకుడు ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. పార్టీలకు అతీతంగా రాజకీయ నాయకులు మాట్లాడే భాష మార్చుకోవాలని, మాటల ద్వారా గౌరవాన్ని నిలుపు కోవాలని సూచించారు. నాయకులు మాట్లాడే భాష వింటున్న ప్రజలు చీదరించుకుంటున్నారని, అందువల్ల నాయకులు భాష మార్చుకోవాలని గుత్తా సుఖేందర్ రెడ్డి పేర్కొన్నారు. మీడియా సమావేశంలో రాజకీయ నాయకుల భాషపై మాత్రమే కాదు ఉచిత పథకాలు, అవినీతి, బనకచర్ల ప్రాజెక్టు, సాగర్ ఎడమ కాలువ లాంటి తదితర విషయాలపై స్పందించారు. ఉచిత పథకాలు రాష్ట్ర, దేశ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీస్తున్నాయి. ఉచితాలను నియంత్రించాల్సిన అవసరం ఉంది. లేకపోతే దేశ ఆర్థిక వ్యవస్థ నలిగిపోతుంది. అధికారుల అవినీతి పెరిగిపోయింది. ముఖ్యంగా ఇరిగేషన్ శాఖలో పెరిగిన అవినీతిని నియంత్రించాలని గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. దేశవ్యాప్తంగా అవినీతి రోజురోజుకు పెరిగిపోతోంది. ఎన్నికల ఖర్చుల నియంత్రణ లేకపోవడమే ఈ అవినీతి పెరుగుదలకు ప్రధాన కారణం. ఈ విషయంలో సుప్రీంకోర్టు, ఎన్నికల కమిషన్ జోక్యం చేసుకోవాలి. బనకచర్ల ప్రాజెక్టు వల్ల తెలంగాణ రాష్ట్రానికి నష్టం జరుగుతుంది. ఈ విషయంపై ప్రభుత్వం దృష్టి పెట్టాలి. నేతల మధ్య పరస్పర దాడులు సరికాదు. సభ బయట సభ్యుల మధ్య జరిగే దాడులపై చట్టం తన పని తాను చేసుకుపోతుంది. సాగర్ ఎడమ కాలువ ద్వారా తాగు నీటిని ముందుగానే విడుదల చేసిన రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయాన్ని స్వాగతిస్తున్నానని గుత్తా సుఖేందర్ రెడ్డి తెలిపారు.

# గురుకులాల్లో ఫుడ్ పాయిజనింగ్‌లు

- వందమంది పిల్లలు ప్రాణాలు పోయినా లెక్కలేదు
- సీఎం రేవంత్ తీరుపై మండిపడ్డ హరీష్ రావు





**హైదరాబాద్, జూలై 21:** ఢిల్లీకి చక్కర్లు కొట్టడం తప్ప, రాష్ట్రంలో పరిపాలనను చక్కదిద్దడం చేతగాదా అని సిఎం రేవంత్ రెడ్డిపై బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు మండిపడ్డారు. గురుకులాల్లో ఫుడ్ పాయిజన్ ఘటనలపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు మండిపడ్డారు. 20నెలల కాంగ్రెస్ పాలనలో పాము కాట్లు, ఆత్మహత్యలు, ఫుడ్ పాయిజనింగ్‌లతో 100కు పైగా గురుకుల విద్యార్థులు ప్రాణాలు కోల్పోతే ఎందుకు సీరియస్‌గా తీసుకోవడం లేదని ప్రశ్నించారు. కేసీఆర్ గురుకులాల ఖ్యాతిని ఎవరెస్ట్ శిఖరం ఎత్తున నిలబెడితే.. రేవంత్ రెడ్డి అధఃపాతాళానికి దిగజార్చాడని విమర్శించారు. ఇంకెంత మంది ప్రాణాలు కోల్పోతే మీ రాతి గుండె కరుగుతుందని ప్రశ్నించారు. ఇప్పటికైనా స్పందించి ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని బిఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేశారు. సంగారెడ్డి జిల్లా, నారాయణ్ ఖేడ్, నాగల్ గిద్ద మోడల్ పాఠశాలలో ఫుడ్ పాయిజన్.. నాగర్ కర్నూల్ జిల్లా పెద్ద కొత్తపల్లి గురుకుల పాఠశాలలో ఫుడ్ పాయిజన్.. జగిత్యాల రూరల్ మండలం లక్ష్మీపూర్ గ్రామం గురుకుల పాఠశాలలో ఫుడ్ పాయిజన్.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, భద్రాచలం గురుకుల కళాశాలలో ఫుడ్ పాయిజన్.. ఇలా 48 గంటల్లో జరిగిన ఈ ఫుడ్ పాయిజన్ ఘటనలు కాంగ్రెస్ అసమర్థ పాలనకు నిదర్శనాలు అని విమర్శించారు. ప్రతిపక్షాలపై నోరు పారేసుకునే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రోజురోజుకీ దిగజారుతున్న గురుకులాల దీనస్థితి కనిపించడం లేదా అని హరీశ్ రావు ప్రశ్నించారు. వరుసగా ఫుడ్ పాయిజన్లు జరిగి పదుల సంఖ్యలో విద్యార్థులు ఆసుపత్రి పాలవుతుంటే మనస్సు కరగడం లేదా అని నిలదీశారు. కేసీఆర్ గుర్తులు చెరిపేయాలనే లక్ష్యంతో రేవంత్ రెడ్డి గురుకులాల వ్యవస్థను చిన్నాభిన్నం చేస్తుండటం చారిత్రక నేరమని విమర్శించారు. సంకుచిత మనస్తత్వంతో దళిత, గిరిజన, బడుగు, మైనార్టీ వర్గాల పిల్లలు చదువుకునే గురుకులాల ఖ్యాతికి గ్రహణం పట్టిస్తుండటం దుర్మార్గమని అన్నారు. స్వయంగా తానే మానిటరింగ్ చేస్తానని బీరాలు పలికిన రేవంత్ రెడ్డి, మీ మానిటరింగ్ ఏమైంది? విద్యాశాఖ మంత్రిగా, ముఖ్యమంత్రిగా ఉండి మీరు చేస్తున్నదేమిటని ప్రశ్నించారు.

# హెచ్‌సీఏ అక్రమాల్లో కేటీఆర్, కవిత

## తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి గురువారెడ్డి



**హైదరాబాద్, జూలై 21:** హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) అక్రమాల్లో మాజీ మంత్రి కేటీఆర్, ఎమ్మెల్సీ కవిత ప్రమేయముందని తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి గురువారెడ్డి ఆరోపించారు. పదేళ్లుగా రాష్ట్రంలోని క్రికెట్ వ్యవస్థను గుప్పిట్లో పెట్టుకున్నారని.. చాలా మందికి క్రికెటర్లకు గుర్తింపు లేకుండా చేశారని విమర్శించారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కేటీఆర్, కవితతో పాటు హెచ్‌సీఏ ఎన్నికల అధికారిగా వ్యవహరించిన సంపత్‌కుమార్‌ను తక్షణమే విచారించాలి. వారి తప్పుడు నిర్ణయాల వల్ల గ్రామీణ క్రికెటర్లకు అన్యాయం జరిగింది. సమ్మర్ క్యాంపులను ఉచితంగా నిర్వహించాలి. కానీ డబ్బులు తీసుకున్నారు. దానికి మా వద్ద ఆధారాలున్నాయి. ఆ డబ్బంతా ఎక్కడికి పోయింది. అవకాశాల కోసం తెలంగాణ క్రికెటర్లు ఎదురు చూస్తున్నారు. హెచ్‌సీఏలో జరిగిన అక్రమాల వివరాలను సీఐడీ, ఈడీకి అందజేస్తాం. హెచ్‌సీఏ కార్యవర్గాన్ని రద్దు చేయాలి. హెచ్‌సీఏ ఎన్నికపై రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకోవాలి. క్రికెట్‌తో సంబంధం లేని జగన్మోహన్‌రావు ఎలా అధ్యక్షుడు అయ్యారు?ఆయన వెనుక కేటీఆర్, కవిత ఉన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు ఎలా ఓట్లు వేస్తారు?ఐపీఎస్ అధికారి సజ్జనార్ కూడా ఎన్నికల్లో పాల్గొన్నారు. 155 క్రికెట్ అసోసియేషన్లు యాక్టివ్‌లో లేవు. అలాంటి వాటికి ఎన్నికలు ఎలా నిర్వహించారు?వెంటనే ఎన్నికలు రద్దు చేసి క్లబ్బులను ప్రక్షాళన చేయాలని గురువారెడ్డి డిమాండ్ చేశారు.

# ఉద్దేశ్యపూర్వకంగానే నాపై దాడి

## కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేశ్ ఆరోపణ



**హైదరాబాద్, జూలై 21:** ఆదివారం రాత్రి తనపై జరిగిన దాడి యత్నంపై సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేశ్ స్పందించారు. సోమవారం ఉదయం సికింద్రాబాద్ ఎమ్మెల్యే మాట్లాడారు. తనపై ఉద్దేశ్యపూర్వకంగానే దాడి ప్రయత్నం జరిగిందని, తనకు కొందరిపై అనుమానం ఉందని తెలిపారు. తన నియోజకవర్గంలో తన పార్టీకి చెందిన ఓ నేత టార్గెట్ చేశారని స్పష్టం చేశారు. సదరు నేత రౌడీయిజం చేస్తాడని, గతంలో అతనిపై హత్య కేసులు ఉన్నాయని పేర్కొన్నారు. తనపై దాడికి ప్రయత్నం చేసిన వారంతా బయట నియోజకవర్గానికి చెందిన వారే అని, అందులో కొందరిని తాను గుర్తుపడుతా అని ఎమ్మెల్యే శ్రీ గణేశ్ చెప్పారు. మళ్లీ పోలీసులను కలిసి అన్ని వివరాలు రెండు రోజులో చెప్తా. పోలీసులు కేసు పారదర్శకంగా దర్యాప్తు చేయకపోతే నేనే వారి పేర్లు బయటపెడతా' అని ఎమ్మెల్యే శ్రీ గణేశ్ తెలిపారు. మా గన్‌మెన్‌ల గన్స్ లాక్కున్నారా లేదా అని నేను చూడలేదు. నేను పోలీసులకు ఫిర్యాదు చేశాను. సీసీ కెమెరాల ద్వారా కేసు దర్యాప్తు చేస్తున్నారు. తాను రోడ్డుపై కారులో వెళ్తున్నాను. మా కార్ సైరన్ కొట్టిన మాట వాస్తవమే. సైరన్ కొడితే డ్రైవర్ దగ్గరికి రావాలి, డ్రైవర్‌పై అటాక్ జరగాలి. కానీ నన్ను ఎందుకు టార్గెట్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి, మా ప్రభుత్వంపై పూర్తి నమ్మకం ఉంది. మా ప్రభుత్వం ఇలాంటి రౌడీయిజాన్ని చూస్తూ ఊరుకోదని ఎమ్మెల్యే శ్రీ గణేశ్ హెచ్చరించారు. మాణికేశ్వర్ నగర్‌లో ఫలహారం బండి ఊరేగింపు కార్యక్రమానికి వెళ్తున్న ఎమ్మెల్యేపై ఆదివారం రాత్రి దుండగులు దాడికి యత్నించారు.

# కల్లు దుకాణాలు బంద్ చేస్తే ఊరుకోం

## బంద్ పెడితే అవినీతి ఎమ్మెల్యేల పేర్లు బయటపెడతాం

## మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్



**హైదరాబాద్, జూలై 21:** కులవృత్తుల బాగోగులపై ప్రభుత్వం దృష్టి సారించడంలేదని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఆరోపించారు. కులవృత్తులను పూర్తిగా భూస్థాపితం చేయాలని చూస్తున్నారని విమర్శించారు. సోమవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో మీడియాతో ఆయన మాట్లాడారు. లిక్కర్ మాఫియాకు తలొగ్గి కల్తీ పేరిట పూర్తిగా గీత వృత్తిని రూపు మాపేయాలన్న ఆలోచన చేస్తున్నారని ఆరోపించారు. కల్లు దుకాణాలు బంద్ చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. గౌడ సమస్యల విషయంలో ప్రభుత్వాన్ని నిలదీసేందుకు త్వరలోనే కార్యాచరణ ప్రకటిస్తామని తెలిపారు. నిజామాబాద్ జిల్లాలో గౌడ కులస్తులపై నిషేధం విధించారు. 60 మంది గౌడ కుల స్త్రీలు గుడికి వెళ్తే గుళ్లోకి రావద్దని వెనక్కి పంపారు. లక్షలు, లక్షలు మామూళ్లు తీసుకుని కల్లు దుకాణాలు బంద్ చేస్తామంటే చూస్తూ ఊరుకోం. కల్లు దుకాణాలు బంద్ పెడితే బల్కంపేట ఎల్లమ్మ తల్లి ఆలయం వద్ద మామూళ్లు తీసుకుంటున్న ఎమ్మెల్యేల పేర్లు బయటపెడతాం అని శ్రీనివాస్ గౌడ్ హెచ్చరించారు. శ్రీకాంత్‌పై జరిగిన దాడికి సీఎం రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలని పేర్కొన్నారు. కల్లు అనేది ప్రకృతి పానీయమని, అలాంటి కల్లుని నిషేధించాలని ప్రభుత్వం చూస్తోందని కల్లుగీత కార్పొరేషన్ మాజీ చైర్మన్ పల్లె రవికుమార్ గౌడ్ అన్నారు. కల్తీ కల్లును కచ్చితంగా అరికట్టాలి. కానీ ఆ పేరుతో కల్లును నిషేదిస్తే ఖబడ్దార్ రేవంత్ రెడ్డి అని ఆయన హెచ్చరిం చారు. కల్లు మండువాలు, కల్లు గీత కార్మికుల జోలికి వస్తే రాజకీయంగా సంగతి తెలుస్తామన్నారు. నీరా కేఫ్‌ను హైదరాబాద్ నగరంలో పెడితే కాంగ్రెస్ వచ్చాక ఆగం చేసిందన్నారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ నేతలు గట్టు రాంచందర్ రావు, నాగేందర్ గౌడ్ పాల్గొన్నారు.

# అత్యాధునికంగా ఖమ్మం మార్కెట్ అభివృద్ధి : మంత్రి తుమ్మల

**ఖమ్మం, జూలై 21:** రాష్ట్రంలో ఖమ్మం మార్కెట్‌ను మోడల్ మార్కెటింగ్ గా తీర్చిదిద్దనున్నట్లు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. నాణ్యతలో రాజీ పడ కుండా పనులు చేయాలని అధికారులకు ఆదేశించారు. ఖమ్మం వ్యవసాయ మార్కెట్ ఆధునికీకరణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ..రూ.150 కోట్లతో ఖమ్మం వ్యవసాయ మార్కెట్ ఆధునికీకరణ పనులు చేపట్టారు. మార్కెట్ చుట్టూ 6 గేట్లు ఏర్పాటు- చేయాలని తుమ్మల అధికారులకు సూచించారు. ఖమ్మం వ్యవసాయ మార్కెట్లో అన్ని వసతులూ ఏర్పాటు- చేస్తున్నామని, సంక్రాంతి నాటికి మార్కెట్ పనులు పూర్తి చేస్తామని తెలియజేశారు. మార్కెట్ విస్తరణలో స్థలాలు కోల్పోయిన వారికి స్థలాలు ఇస్తామని, మార్కెట్ చుట్టూ ఆహ్లాదకరమైన పరిస్థితి ఉండేలా చూస్తామని తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.

# సూర్యాపేట బంగారం షాపులో భారీ చోరీ




**సూర్యాపేట, జూలై 21 :** సూర్యాపేటలోని సాయి సంతోషి నగల దుకాణంలో భారీ చోరీ చోటుచేసుకుంది. భారీగా నగలు,నగదు దోచుకున్నారు. 18 కిలోల బంగారం, రూ.22 లక్షల నగదు చోరీ జరిగిందని యజమాని పోలీసులకు ఫిర్యాదు చేశారు. దుకాణం వెనుక నుంచి గ్యాస్ కట్టర్‌తో షట్టర్ తొలగించి దొంగలు లోనికి ప్రవేశించినట్లు- చెప్పారు. ఘటనాస్థలికి చేరుకుని పోలీసులు వివరాలు సేకరిస్తున్నారు. చోరీ జరిగిన దుకాణాన్ని ఎస్పీ నరసింహ పరిశీలించారు. మొత్తం 5 బృందాలను ఏర్పాటు- చేసి దొంగల కోసం గాలిస్తున్నట్లు- తెలిపారు. షాప్ యజమాని కిశోర్ ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేపట్టినట్లు- వెల్లడించారు. చోరీ జరిగిన బంగారం వివరాలు సేకరిస్తున్నట్లు- చెప్పారు. దొంగలు రెక్కీ నిర్వహించి ఈ చోరీకి పాల్పడినట్లు- తెలుస్తోందని ఎస్పీ పేర్కొన్నారు.

# పార్లమెంట్‌లో వ్యూహంపై మోడీ చర్చలు

## మంత్రులతో ప్రధాని సమీక్ష

**న్యూఢిల్లీ,జూలై21:** పార్లమెంటు- సమావేశాల్లో తొలిరోజు గందరగోళ పరిస్థితి నెలకొంది. పహల్గాం దాడి, ఆపరేషన్ సింధూర్, అహ్మదాబాద్ విమాన ప్రమాదాలపై మోడీ స్పందించాలని ప్రతిపక్ష సభ్యులు పట్టుబట్టడంతో గందరగోళం నెలకొంది. ఈ సమయంలోనే ప్రధాని నరేంద్ర మోడీ అధ్యక్షతన పార్లమెంట్ హౌస్‌లో ఉన్నతస్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జెపి నడ్డా, ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్, న్యాయ మంత్రి అర్జున్ మేఘ్వాల్, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు, వ్యవసాయ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌తోపాటు- పలువురు మంత్రులు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సమావేశంలో సభ అజెండాలు, ప్రతిపక్షాలను ఎదుర్కొనేందుకు అనుసరించాల్సిన వ్యూహాలపైన ఈ సమావేశంలో చర్చించినట్లు తెలుస్తోంది. పలు కీలకమైన బిల్లును ఆమోదింపజేసుకునేందుకు అనుసరించాల్సిన వ్యూహాలపైన చర్చించినట్లు తెలుస్తున్నది. అయితే ఈ సమావేశ అజెండాపై ప్రభుత్వం నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు.




# రియల్ విభేదాలే అనిల్ హత్యకు కారణం

## సొంత స్నేహితులే మట్టుబెట్టినట్లు నిర్ధారణ



**మెదక్, జూలై 21 :** మెదక్ జిల్లా కాంగ్రెస్ నేత అనిల్ హత్య కేసును పోలీసులు ఛేదించారు. ఆస్తి,పాతకక్షల వల్లే అనిల్ ను హత్య చేసినట్లు పోలీసులు తేల్చారు. ఈ హత్య కేసులో ప్రధాన నిందితుడు కాంగ్రెస్ నేత రవీందర్ రెడ్డిగా గుర్తించారు. హత్యకు గురైన అనిల్ గతంలో రవీందర్ రెడ్డి అనుచరుడిగా ఉండేవాడు. ఇద్దరూ ఒకే గ్రామానికి చెందిన వారు. ఈ కేసులో ఏ 1 కాంగ్రెస్ నేత రవీందర్ రెడ్డి. ఏ2 నాగరాజు, ఏ 3 నాగభూషణంగా పోలీసులు చేర్చారు. మెదక్ ఎస్పీ శ్రీనివాస రావు చెప్పిన వివరాల ప్రకారం.. జులై 14న రాత్రి కాంగ్రెస్ నేత అనిల్ ను మెదక్, సంగారెడ్డి రూట్లో కొల్చారం మండల పరిధిలోని వరిగుంతం విద్యుత్ సబ్ స్టేషన్ సమీపంలో కాల్పులు జరిపి హత్య చేశారు. ఈ కేసులో ఏ 1 కాంగ్రెస్ నేత రవీందర్ రెడ్డి. ఏ2 నాగరాజు, ఏ 3 నాగభూషణం చేర్చారు పోలీసులు. ఈ ముగ్గురికి అనిల్ అంటే ద్వేషం ఉంది. అనిల్ హైదరాబాద్ సహా పలుచోట్ల ల్యాండ్ సెటిల్ మెంట్లు చేశాడు. కాంగ్రెస్ నేత రవీందర్ రెడ్డి అతని భార్య లక్ష్మి లకు అనిల్ అనుచరుడిగా ఉన్నారు. లక్ష్మి మరణం తర్వాత రవీందర్ రెడ్డికి, అనిల్ కు విభేదాలు వచ్చాయి. పెట్రోల్ బంకు విషయంలో ఇద్దరికి గొడవలు జరుగుతున్నాయి. రవీందర్ రెడ్డి కి సంబంధించిన 12 ఎకరాల భూమి విషయంలో ఇద్దరి మధ్య వివాదం ఉంది. గ్రామంలోనూ తనపై అనిల్ దుష్ప్రచారం చేస్తున్నారని రవీందర్ రెడ్డి కోపం పెంచుకున్నాడు. మరో ఇద్దరు నాగభూషణం, నాగరాజులకు కూడా అనిల్ తో గొడవలు ఉన్నాయి. అనిల్ తో పాటు- శేఖర్, నాగభూషణం అనే వ్యక్తి జులై14న గాంధీ భవన్ కి వెళ్లారు. హైదరాబాద్ లో ఓ సెటిల్ మెంట్ కోసం ముగ్గురు కలిసి వెళ్లారు. హత్య జరిగే వరకు నిందితులు అనిల్ తోనే ఉన్నారు. ఓ ఆల్టో కారు, మరో కారులో అప్పటికే అనిల్ ని హత్య చేయాలని ప్లాన్ చేసుకున్నారు. వరిగుంతం వద్ద షాబుద్దిన్ అనే వ్యక్తి అనిల్ పై కాల్పులు జరిపి హత్య చేశారు. అనిల్ హత్యకు ప్రధాన కారణం పాత కక్షలు, విబేధాలు. ఒకప్పుడు అనిల్ స్నేహితులే శత్రువులయ్యారు. ఈ కేసులో ఐదుగురు నిందితులని అరెస్ట్ చేశాం. ఇద్దరు పరారీలో ఉన్నారు. వారిని త్వరలో పట్టుకుంటాం అని ఎస్పీ శ్రీనివాసరావు వెల్లడించారు.

# ఆపరేషన్ సిందూర్‌పై 16 గంటల చర్చ

## లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా ప్రకటన



**న్యూఢిల్లీ,జూలై21:** పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు సోమవారం ప్రారంభమయ్యాయి. మొదటి రోజే హాట్ హాట్‌గా సమావేశాలు మొదలయ్యాయి. ఆపరేషన్ సిందూర్, బీహార్ ఎన్నికల ప్రక్రియ, పలు అంశాలపై విపక్ష పార్టీలు ఆందోళన చేపట్టాయి. దీంతో పలుమార్లు ఉభయ సభలు వాయిదా పడ్డాయి. తొలి రోజంతా వాయిదాల పర్వమే కొనసాగింది. పహల్గామ్ ఉగ్ర దాడి, ఆపరేషన్ సిందూర్‌పై చర్చించాలని పార్లమెంట్ ఉభయ సభల్లో కాంగ్రెస్ వాయిదా తీర్మానం ఇచ్చింది. ఆపరేషన్ సిందూర్‌పై చర్చ జరగాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేయడంతో పాటు- పాకిస్థాన్‌తో కాల్పుల విరమణకు మధ్యవర్తిత్వం వహించినట్లు- అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పదే పదే చెప్పడంపై సమాధానం ఇవ్వాలని డిమాండ్ చేశాయి. అయితే చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపింది. అయినా కూడా ఆందోళనలు జరగడంతో సభ వాయిదాలు పడింది. తాజాగా ఆపరేషన్ సిందూర్‌పై చర్చకు స్పీకర్ ఓం బిర్లా సమయం కేటాయించారు. 16 గంటల పాటు- చర్చకు అనుమతిచ్చారు. లోక్‌సభలో 16 గంటలు, రాజ్యసభలో తొమ్మిది గంటలు చర్చించనున్నారు. అలాగే కొత్త పన్ను బిల్లుకు 12 గంటల సమయం కేటాయించారు. రాజ్యసభలో ప్రతిపక్ష నేత మల్లిఖార్జున ఖర్గే మాట్లాడుతూ.. పహల్గామ్‌లో దాడి చేసిన ఉగ్రవాదుల్ని ఎందుకు అరెస్ట్ చేయలేదని నిలదీశారు. కాల్పుల విరమణకు మధ్వర్తిత్వం వహించింది తానేనని పదే పదే ట్రంప్ ఎందుకు చెబుతున్నారని ప్రశ్నించారు. ఇం-టె-లిజెన్స్ వైఫల్యం జరిగిందని లెఫ్టినెంట్ గవర్నర్ ప్రకటన చేశారని గుర్తుచేశారు. ఇక ప్రతిపక్షాల సహకారం కోరుతూ ఆపరేషన్ సిందూర్ గురించి చర్చించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు అన్నారు. ఏ అంశం నుంచి కూడా ప్రభుత్వం దూరంగా ఉండదని చెప్పారు.



# విపక్షంగా కాంగ్రెస్ విఫలం!

సంపాదకీయం

పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు సోమవారం నుంచి ప్రారంభం అయ్యాయి. యధావిధిగానే వాయిదాలతో సమావేశాలు స్వాగతం పలికాయి. ప్రతి సమావేశంలోనూ ఇలాగే జరుగుతోంది. పార్లమెంట్ ప్రజల కోసం ఉద్దేశించిందిన్న ఇంగితం అధికార, విపక్షాలకు ఉండడం లేదు. మొక్కుబడిగా సమావేశాలకు హాజరు కావడం, బత్తా పుచ్చుకోవడం, ప్రజల నెత్తిన పన్నులు రుద్దడం అన్న తంతు కొన్నేళ్లుగా సాగుతోంది.

నిజంగానే మనం ప్రజలకు న్యాయం చేస్తున్నామా అన్న ఆలోచన ఏ నాయకుడూ చేయడంలేదు. తొలిరోజే వాయిదా తీర్మానాలు ఇవ్వడం, గొడవ చేయడం వంటి చర్యలు ఈ సమావేశాల్లోనూ కనిపించాయి. దీంతో వాయిదాతో స్పీకర్ ఓం బిర్లా సమావేశాలకు శ్రీకారం చుట్టారు. గొడవ చేస్తేనే ప్రతిపక్షం అన్న రూఢి నాటుకుపోయింది. ఓ రకంగా చెప్పాలంటే ప్రధాన ప్రతిపక్షంగా కాంగ్రెస్ ఎప్పుడూ విఫలం అవుతూనే ఉంది. పార్లమెంటులో సమస్యలపై చర్చించేందుకు కొన్ని పద్దతులు, రూల్స్ ఉన్నాయి. ఏ సమస్యనైనా చర్చించి, జవాబు రాబట్టడం ద్వారా ప్రభుత్వాన్ని నిలదీయవచ్చు. కానీ కాంగ్రెస్ అలా చేయడం లేదు. ఇండియా కూటమిగా జట్టు కట్టినా పార్లమెంట్ అంటే అధికార బిజెపికి భయం లేకుండా పోతోంది. ఎందు కంటే బలహీనమైన ప్రతిపక్షం, పేలవమైన తీరు కారణంఅని చెప్పవచ్చు. పార్లమెంట్ సమావేశాలు ఆగస్ట్ 21 వరకు అంటే దాదాపు నెలరోజుల పాటు కొనసాగనున్నాయి. ఆగస్టు12 నుంచి 18 వరకు సమావేశాలకు సెలవులు ఉంటాయి. ఈ సమావేశాల్లో మొత్తం 7 పెండింగ్ బిల్లులతో పాటు మరో 8 బిల్లులను కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టనుంది. ఇక, దేశ భద్రతకు సంబంధించిన పలు కీలక విషయాలను పార్లమెంటులో చర్చించాలని ప్రతిపక్షాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాయి. పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్ వంటి వాటిపై చర్చించాలని ఇండియా కూటమి పట్టుపట్టాలని కోరుకుంటోంది. తానే యుద్ధం ఆపించానని ట్రంప్ పదేపదే చెప్పడం, దేశ ఆంతరంగిక విషయాలలో ప్రమేయం అయిందని కాంగ్రెస్ విమర్శిస్తోంది. ట్రంప్ వ్యాఖ్యలపై మోడీ పార్లమెంట్‌లో ప్రకటన చేయాలని, ఇంతకు అమెరికా పట్ల ఎటువంటి వైఖరి ఉందనేది తెలియచేయాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేయనున్నాయి. ఈ నేపథ్యంలో పార్లమెంట్ సమావేశాలు వాడీ వేడీగా జరగ నున్నాయి. అయితే, ఆపరేషన్ సింధూర్‌పై చర్చించేందుకు సిద్ధమేనని ఇప్పటికే కేంద్రం స్పష్టం చేసింది. నిజానికి ఈ సమస్యలను ఏదో ఒకరూపంలో చర్చించి, సమాధానాలు రాబట్టవచ్చు. ప్రశ్నోత్తరాల సమయంలో వాటిని కొనసాగించడం ద్వారాను సమస్యలకు పరిష్కారం కనుగొనవచ్చు. కానీ ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ అలా చేయడం లేదు. కేవలం రచ్చచేయడం ద్వారా వార్తల్లోకి ఎక్కాలని చూస్తోంది. ప్రజలు ఆశిస్తున్నది ఏమిటో గుర్తించి అందుకు అనుగుణంగా ఎజెండాను రూపొందించుకోవడంలో కాంగ్రెస్ ప్రతిసారీ విఫలం అవుతోంది. పార్లెంట్ లోపలా,బయటా విధానాల రూపకల్పనలో కాంగ్రెస్ నాయకత్వం విఫలమవుతోంది. 75 ఏళ్లకు చేరువలో ఉన్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో పోటీపడటంలో 50 ఏళ్లు పైబడిన రాహుల్‌గాంధీ వెనుకబడుతున్నారు. దీనికి కారణం స్పష్టమైన విధానాలు. నాయకత్వ లోపాలే కారణంగా చెప్పాలి. పార్లమెంట్ సమావేశాలు అనగానే ప్రజలు ఏమి కోరుకుంటున్నారన్న ఆలోచనలు చేయాలి. పార్లమెంటులో ఎలా చర్చిస్తే ప్రభుత్వాన్ని నిలదీయవచ్చన్న వ్యూహం ఉండాలి. ఇలాంటి వ్యూహాలు లేకపోవడం వల్లనే కాంగ్రెస్ కాలక్రమంలో మెజారిటీ ప్రజలకు దూరమవుతోంది. అలాగే య-ువతరానికి పూర్తిగా దూరమయ్యారు. సమస్యలు ఎదురైనప్పుడు సత్తా చాటాలి. అందుకు పార్లమెంట్ మంచి వేదిక. ముందుతరం కాంగ్రెస్ నాయకత్వం అనుసరించిన విధానాలు ఏమిటి? ఇప్పుడు ఆ పార్టీ యువ నాయకత్వం అనుసరిస్తున్న విధానాలు ఏమిటి? అని ప్రశ్నించుకుంటే జవాబు లభించగలదు. ప్రధానంగా ఓ 20 రోజుల పాటు జరిగే పార్లమెంటులో ఏయే అంశాలు చర్చించాలి, ఎలా చర్చించాలి అనే ప్రణాళిక ఉండాలి. కానీ అలా జరగడంలేదు. రాహుల్‌కు నాయకత్వ లక్షణాలు ఎలాగూ లేవు. కనీసం ఇతర సీనియర్ నేతలతో చర్చించి, పార్లమెంట్ వ్యూహం అనుసరించాలి. అదీ చేయడం లేదు. ఈ కారణంగా మెజారిటీ ప్రజలు క్రమంగా ఆ పార్టీకి దూరమవుతూ వచ్చారు. నెహ్రూ,ఇందిరాగాంధీ అనుసరించిన విధానాలను కూడా రాహుల్‌గాంధీ అధ్యయనం చేయకపోవడం ఆశ్చర్యంగా ఉంది. సామాజిక, రాజకీయ, ఆర్థిక పరిస్థితులను, పోకడలను ఆకళింపు చేసుకొని అందుకు అనుగుణంగా పార్టీకి దిశానిర్దేశం చేయడంలో రాహుల్‌గాంధీ విఫలం అవుతున్నారు. మరోవైపు ప్రధాని నరేంద్ర మోదీ ప్రజల మనోభావాలకు అనుగుణం గా వ్యూహ రచన చేస్తూ పార్లమెంటులో తన వాగ్ధాటిని వినిపిస్తున్నారు. సమస్య ఏదైనా సమాధానం చెప్పడానికి ప్రభుత్వం సిద్దంగా ఉ ందని స్పీకర్ ఓంబిర్లా ప్రకటించారు. అలాంటప్పుడు సమస్యను ఎలా, ఎప్పుడు చర్చించాలన్న వివేచన చేసుకోవాలి. అదేపనిగా వాయిదా తీర్మానాలు ఇవ్వడం, వాటిని స్పీకర్ తిరస్కరించడం షరామామూలుగా జరిగే ప్రక్రియ. అలాకాకుండా సమస్యలను గుర్తించి, వాటిపై అధ్యయనం చేసి, నోటీసులు ఇచ్చి చర్చకు పట్టుబట్టాలి. అలా చేయడంలో కాంగ్రెస్, దానిని అనుసరిస్తున్న ఇతర పార్టీలుకూడా విఫలం అవుతున్నాయి. తక్షణ చర్చ అన్నది దేశంలో కొంపలు అంటుకుంటే తప్ప జరగదు. ఈ మాత్రం కూడా తెలియని వారు మన నేతులగా ఉండడం దేశం చేసుకున్న దౌర్భాగ్యం. పార్లమెంట్ సమయాన్ని వృధా చేయకుండా సమస్యలను చర్చించేలా చేస్తు తప్ప ప్రజలు నమ్మరు. ప్రధాని మోదీ అనుసరిస్తున్న విధానాలు ఏమిటి? ఎన్నికల్లో ఆయన విజయాలు అందుకోవడానికి కారణం ఏమిటి? అని అధ్యయనం చేయకుండా కాలం చెల్లిన నినాదాలను అందిపుచ్చుకోవడం అవివేకం అవుతుంది. అందుకే భారతీయ జనతా పార్టీ మెజారిటీ ప్రజలకు చేరువ అవుతుండగా, కాంగ్రెస్ పార్టీ దూరమవుతోంది. ఈ వాస్తవాన్ని గుర్తించకుండా, యువతరం మనోభావాలతో పొంతన లేకుండా రాహుల్‌గాంధీ ఆలోచనలు ఉండటం కాంగ్రెస్ పార్టీకి శాపంగా పరిణమిస్తోంది. అలాగే పార్లమెంట్ సమావేశాల్లో అర్థవంతమైన చర్చలకు ఆస్కారం లేకుండా పోతోంది. ప్రజల సమస్యలపై చర్చకు అవకాశం లేకుండా పోతోంది. దీనికి ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్‌దే బాధ్యత అని చెప్పక తప్పదు.

# విజయోత్సవ వేళ పార్లమెంట్ సమావేశాలు


- ఉగ్రవాదం, నక్సలిజం నుంచి విముక్తి
- ఆపరేషన్ సిందూర్‌తో పాక్ ఉగ్రమూకల ధ్వంసమైన సైనిక శక్తిని ప్రపంచం గుర్తించింది
- అంతరిక్షంలో త్రివరణ పతాకం ఎగరేసిన శుభాంశు శుక్లా
- పార్లమెంట్ ముందు మీడియాతో ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ, జూలై 21:** స్వాతంత్య్రం వచ్చినప్పటి నుంచి భారతదేశం ఉగ్రవాదం, నక్సలిజం వంటి సమస్యలను ఎదుర్కొంటోందని ప్రధాని మోడీ అన్నారు. నేడు నక్సలిజం, మావోయిజం ప్రభావం వేగంగా తగ్గుతోందని చెప్పారు. దేశ భద్రతా దళాలు ఉత్సాహంతో విజయం వైపు పయనిస్తున్నాయని, వందలాది జిల్లాలు నక్సలిజం ప్రభావం నుంచి విముక్తి పొందాయని ఆయన తెలిపారు. గతంలో రెడ్ కారిడార్‌గా పిలిచే ప్రాంతాలు ఇప్పుడు గ్రీన్ జోన్‌లుగా మారుతున్నాయని, ఇది దేశ ఉజ్వల భవిష్యత్తుకు నిదర్శనమని ఆయన అన్నారు. బాంబులు, తుపాకుల ముందు భారత రాజ్యాంగం విజయం సాధిస్తోందని ఆయన ఉద్ఘాటించారు. దేశ భద్రత, సైనిక శక్తి, ఆర్థిక వ్యవస్థ, సైన్స్ అండ్ టెక్నాలజీ, వ్యవసాయ రంగంలో జరుగుతున్న అభివృద్ధిని గురించి ఆయన మాట్లాడారు. పార్లమెట్ సమావేశాలను పురస్కరించుకుని ఆయన పార్లమెంట్ ముందు మీడియాతో మాట్లాడారు. వర్షాకాలం సమావేశాలకు మీ అందరికీ స్వాగతం అని ప్రధాన మంత్రి మోదీ అన్నారు. ఈ సమావేశం దేశానికి గర్వకారణమైన విజయోత్సవంగా ఆయన అభివర్ణించారు. మోదీ తన ప్రసంగంలో దేశం ఎదుర్కొంటున్న హింసాత్మక ఘటనల గురించి మాట్లాడారు. ప్రధాని మోదీ భారత సైనిక శక్తి గురించి మాట్లాడుతూ, దేశం సైనిక రంగంలో గొప్ప పురోగతి సాధిస్తోందని తెలిపారు. సైనిక రంగంలో పరిశోధన, తయారీ, మేక్ ఇన్ ఇండియా ఆయుధాల ఉత్పత్తి బలపడుతోందన్నారు. ఇది యువతకు కొత్త ఉపాధి అవకాశాలను సృష్టిస్తోందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ఆపరేషన్ సిందూర్‌లో భారత సైన్యం 100 శాతం లక్ష్యాలను సాధించిందని, కేవలం 22 నిమిషాల్లోనే శత్రువుల ఇళ్లలోకి వెళ్లి వారి స్థావరాలను నాశనం చేసిందని పేర్కొన్నారు. ఈ విజయం దేశానికి గర్వకారణమని మోదీ అన్నారు. సైన్స్, టెక్నాలజీ రంగంలో భారతదేశం సాధిస్తున్న విజయాల గురించి మోదీ మాట్లాడారు. ఈ రంగంలో దేశం కొత్త ఉత్సాహంతో ముందుకు సాగుతోందని, అంతరిక్ష రంగంలో భారత్ కొత్త శిఖరాలను అధిరోహిస్తోందని ఆయన తెలిపారు. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో భారత త్రివర్ణ పతాకం ఎగిరిన సందర్భాన్ని ఆయన ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఈ క్షణం దేశ ప్రజలందరికీ గర్వకారణమని, పార్లమెంట్ లోక్‌సభ, రాజ్యసభ రెండూ ఒకే సమయంలో ఈ విజయాన్ని కొనియాడాయని మోదీ అన్నారు. ఈ విజయాలు భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలకు ప్రేరణగా నిలుస్తాయని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. దేశంలో వాతావరణం చాలా బాగా అభివృద్ధి చెందుతోందన్నారు. వ్యవసాయ రంగంలో అభివృద్ధిని కూడా ప్రస్తావించారు. ఈ ఏడాది వర్షాకాలం వ్యవసాయానికి అనుకూలంగా ఉందని, నీటి నిల్వలు గత దశాబ్దంతో పోలిస్తే దాదాపు మూడు రెట్లు-పెరిగాయని తెలిపారు. ఇది రైతుల ఆర్థిక వ్యవస్థ, గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ఎంతో ప్రయోజనకరంగా ఉ ంటు-ందని ఆయన చెప్పారు. ఈ అభివృద్ధి దేశ ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేస్తుందని మోదీ విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ వర్షాకాల సమావేశాన్ని ప్రధాని మోదీ జాతీయ గర్వంతో నిండిన విజయోత్సవ సమావేశంగా అభివర్ణించారు. ఈ వర్షాకాల సమావేశాలు ఫలప్రదం కావాలని ఆకాక్షించారు. ఈ సందర్భంగా భారత వ్యోమగామి శుభాంశు శుక్లా రోదసి యాత్ర, 'ఆపరేషన్ సిందూర్ ' గురించి ప్రధాని ప్రస్తావించారు. ఆపరేషన్ సిందూర్‌లో మన దేశ సైనికుల సత్తా చూశాం. అందులో వందశాతం లక్ష్యాలను సాధించాం. కచ్చితమైన లక్ష్యంతో కేవలం 22 నిమిషాల్లోనే ఉ గ్రవాద శిబిరాలను ధ్వంసం చేశాం. ఈ ఆపరేషన్‌తో మేడిన్ ఇండియా సైనిక సామర్థ్యం, గొప్పతనం ఏంటో ప్రపంచం చూసింది. ఈ మధ్య కాలంలో నేను ఎవరిని కలిసినా మేడిన్ ఇండియా ఆయుధాల గురించే మాట్లాడు తున్నారు. మన ఆయుధాలపై ప్రపంచవ్యాప్తంగా ఆసక్తి పెరుగుతోంది దేశ ప్రగతి కోసం అందరూ కలిసి నడవాల్సిన సమయమిది. ఉగ్రవాదం, నక్సలిజాన్ని తుదముట్టించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. మావోయిస్టు ప్రభావిత జిల్లాల్లో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని మోదీ వెల్లడించారు. ఆపరేషన్ సిందూర్‌పై మన ఎంపీలు ప్రపంచవ్యాప్తంగా పలు దేశాల్లో పర్యటించి వివరించారని ప్రధాని గుర్తు చేశారు. పాక్ దుష్ట చర్యలను అంతర్జాతీయ సమాజం ముందు ఎండగట్టారని అన్నారు. తుపాకులు, బాంబుల ముందు మన రాజ్యాంగం బలంగా నిలబడిందని తెలిపారు. ఈ పార్లమెంట్ సమావేశాల్లో ఆపరేషన్ సిందూర్ విజయాన్ని వేడుక చేసుకోవాలన్నారు. దేశ ప్రయోజనాలకు సంబంధించిన విషయాల్లో ఐక్యత చాలా అవసరమని.. ఎంపీలు, రాజకీయ పార్టీలకు పిలుపునిచ్చారు. ఈ పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు దేశానికి చాలా గర్వకారణంగా నిలవబోతున్నాయి. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో మన మువ్వన్నెల జెండా ఎగరడం దేశ ప్రజలందరికీ గర్వకారణం. అంతరిక్ష యాత్రలో ఇదో ప్రేరణ. ఎంతోమందికి స్ఫూర్తిగా నిలుస్తుందని మోదీ ప్రశంసించారు. దేశవ్యాప్తంగా వర్షాలు బాగా కురుస్తున్నాయని, ఇది రైతులకు లాభదాయకమని ప్రధాని ఆనందం వ్యక్తం చేశారు. రైతుల జీవితాలు, ఆర్థిక వ్యవస్థ వర్షాలపై ఆధార పడ్డాయని తెలిపారు. ఈసారి పడిన వర్షాలు వ్యవసాయానికి ఊతమిస్తాయి. రైతుల జీవితాలు, ఆర్థిక వ్యవస్థ వర్షాలపై ఆధారపడి ఉన్నాయి. ఈ వర్షాకాల సమావేశాలు ఫలప్రదం కావాలని కోరుకుంటున్నానని అన్నారు. అంతరిక్షంలో కొత్త చరిత్ర సృష్టించామని.. ఐఎస్ఎస్ లో మువ్వన్నెల జెండా ఎగరడం దేశ ప్రజలకు గర్వకారణం అని అన్నారు. భారత సైనిక పాటవాలను ప్రపంచ దేశాలు ప్రత్యక్షంగా చూసాయి. పహల్గాం ఊచకోతను చూసి ప్రపంచ దేశాలు నివ్వెరపోయాయని, పాక్ నిజస్వరూపాన్ని ఎంపీల బృందం ప్రపంచ దేశాలకు వివరించిందన్నారు. పార్టీలకు అతీతంగా పలు పార్టీలు, పలు రాష్ట్రాల ప్రతినిధులు దేశహితం కోసం పని చేశారు.. వివిధ దేశాల్లో పర్యటించి పాక్ ఉగ్రవాదంపై ఎంపీలు ప్రచారం చేసారని, ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో భారత్ ది మూడో స్థానమని అన్నారు. 25 కోట్ల మందిని దారిద్య రేఖ నుంచి బయటకు తీసుకొచ్చామని మోడీ వ్యాఖ్యానించారు.

# ఆపరేషన్ సిందూర్‌పై చర్చించాలి

**ట్రంప్ వ్యాఖ్యలపై వివరణ ఇవ్వాలి ● రాజ్యసభలో విపక్షనేత ఖర్గే డిమాండ్**



**న్యూఢిల్లీ, జూలై 21:** వర్షాకాల పార్లమెంట్ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఉభయ సభల కార్యకలాపాలు ప్రారంభమయ్యాయి. ఈ క్రమంలో రాజ్యసభలో ప్రతిపక్ష నేత మల్లికార్జున్ ఖర్గే ఇటీవలి భారత్-పాకిస్తాన్ సంఘర్షణ సమయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన శాంతి ఒప్పందం వాదనలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఏప్రిల్ 22న జరిగిన పెహల్గామ్ దాడి గురించి మాట్లాడుతూ, ఖర్గే ఆందోళన వ్యక్తం చేశారు. ఈ దాడి జరిగి నెలలు గడిచినా, ఆ ఉగ్రవాదులను ఇప్పటి వరకు పట్టుకోలేదు, వారి గురించి సమాచారం కూడా లేదన్నారు. మా పార్టీ మాత్రమే కాదు, అన్ని పార్టీలు దేశాన్ని బలోపేతం చేయడానికి, సైన్యానికి ధైర్యం నింపడానికి మద్దతు ఇస్తున్నట్లు- తెలిపారు. కానీ, ఇప్పుడు అసలు పెహల్గామ్ దాడి జరిగిన దాని గురించి స్పష్టమైన సమాచారం కావాలని ఖర్గే డిమాండ్ చేశారు. ఇం-టె-లిజెన్స్ విషయంలో లోపం జరిగిందని లెఫ్టినెంట్ గవర్నర్ చెప్పారు. ఆ క్రమంలో ఆపరేషన్ సిందూర్ గురించి ప్రభుత్వం ప్రపంచానికి, భారత ప్రజలకు చెప్పింది. కానీ, ఆ తర్వాత ఏమైంది, ఏం జరిగిందో సమాచారం ఇవ్వాలని ఖర్గే కోరారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్, భారత్-పాకిస్తాన్ మధ్య శాంతి ఒప్పందం కుదిరిందని 24 సార్లు పేర్కొన్నారని ఖర్గే గుర్తు చేశారు. ట్రంప్ ఈ విషయాన్ని ఎందుకు చెబుతున్నారు? శాంతి ఒప్పందం జరిగిందా? ఒకవేళ జరిగితే, దాని వివరాలు ఏంటి? ప్రభుత్వం ఈ విషయంలో స్పష్టత ఇవ్వాలన్నారు. దేశ ప్రజలకు, పార్లమెంటుకు సమాచారం అందించడం ప్రభుత్వం బాధ్యత అని ఈ సందర్భంగా ఖర్గే గుర్తు చేశారు. ఈ దాడి వెనుక ఉన్న ఉగ్రవాదులను పట్టుకోవడంలో జాప్యం జరగడం, ఇం-టె-లిజెన్స్ వైఫల్యం గురించి ఖర్గే ఆందోళన వ్యక్తం చేశారు. మన సైన్యం ధైర్యంగా పోరాడుతోంది. కానీ, ఇటు-వంటి సంఘటనలు మన భద్రతా వ్యవస్థలోని లోపాలను బయటపెడుతున్నాయి. ప్రభుత్వం ఈ విషయంలో చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.విపక్ష నేత మల్లికార్జున్ ఖర్గే చేసిన వ్యాఖ్యలకు ప్రతిస్పందనగా ప్రభుత్వం మాట్లాడేందుకు సిద్ధంగా ఉందని, అన్ని వివరాలనూ దేశ ప్రజలకు తెలియజేస్తామని బీజేపీ నేత, రాజ్యసభలో లీడర్ ఆఫ్ ది హౌస్ జేపీ నడ్డా స్పష్టం చేశారు. అయితే ప్రభుత్వం ఈ ప్రశ్నలకు ఎలా సమాధానం ఇస్తుంది, ఏంటనేది ప్రస్తుతం రాజకీయ వర్గాల్లో ఆసక్తికరంగా మారింది.

# లోక్‌సభలో గొంతు నొక్కారు

**మాట్లాడే అవకాశం ఇవ్వడం లేదు ● విపక్షనేత రాహుల్ గాంధీ ఆరోపణ**



**న్యూఢిల్లీ, జూలై 21:** లోక్‌సభలో ప్రతిపక్ష నేతగా ఉన్న తనకు లోక్‌సభ సమావేశాల్లో మాట్లాడే అవకాశం ఇవ్వడం లేదని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. పార్లమెంట్ సమావేశాల్లో అధికార పక్షం సభ్యులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. కేంద్ర రక్షణ మంత్రి, ప్రభుత్వం లోని ఇతర మంత్రులకు మాట్లాడడానికి అవకాశం ఇచ్చి.. తనకు మాత్రం అభిప్రాయాలను తెలియజేసే అవకాశం ఇవ్వడం లేదని మండిపడ్డారు. ప్రతిపక్ష నేతగా లోక్‌సభలో మాట్లాడే హక్కు తనకు ఉన్నప్పటికీ.. వారు ఈ విధంగా చేయడం ప్రతిపక్షాల హక్కులను కాలరాయడమే అవుతుందని ఆగ్రహం వ్యక్తంచేశారు. లోక్ సభలో విపక్షాలకు కూడా మాట్లాడ టానికి అవకాశం ఉండాలి అని డిమాండ్ చేశారు. సభలో నేను రెండు విషయాలు చెప్పాలనుకున్నాను.. రక్షణ మంత్రి, ఇతరులు మాట్లాడతారు.. కానీ, విపక్ష నేతగా నాకు అవకాశం ఇవ్వలేదని మండిపడ్డారు. మరోవైపు, వయనాడ్ కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ మాట్లాడుతూ.. ఆపరేషన్ సిందూర్‌పై చర్చకు సిద్ధమా అని సవాల్ చేసారు. కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ సిందూర్ పై చర్చకు సిద్ధంగా ఉంటే, సభలో మాట్లాడటానికి మాకెందుకు అవకాశం ఇవ్వలేదు అని ప్రశ్నించింది. విపక్ష నేతగా రాహుల్‌కు అవకాశం ఇచ్చి ఉండాల్సింది అని పేర్కొన్నారు. చర్చ జరపడానికి సిద్ధంగా ఉంటే విపక్షాల గొంతు ఎందుకు నొక్కుతున్నారని ప్రియాంక గాంధీ అడిగారు.



# పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభం

**లోక్‌సభలో నినాదాలతో తొలిరోజు వాయిదా**


**రాజ్యసభలో నలుగురు కొత్త సభ్యుల ప్రమాణం**


**న్యూఢిల్లీ, జూలై 21:** పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు సోమవారం ప్రారంభమయ్యాయి. ఉదయం 11 గంటలకు లోక్‌సభ, రాజ్యసభ సమావేశమయ్యాయి. తొలుత పహల్గాం ఉగ్రదాడి, ఎయిరిండియా విమాన ప్రమాద మృతులకు ఉభయ సభలు నివాళులర్పించాయి. రాజ్యసభలో కొత్తగా ఎంపికైన నలుగురు ఎంపీలు ప్రమాణస్వీకారం చేశారు. అటు- లోక్‌సభలో విపక్షాలు నిరసనకు దిగాయి. ఆపరేషన్ సిందూర్'తో పాటు పలు అంశాలపై చర్చకు పట్టుబడుతూ లోక్‌సభలో విపక్షాలు ఆందోళన చేపట్టాయి. తామిచ్చిన వాయిదా తీర్మానాలపై చర్చించాలని పట్టుబట్టాయి. అయితే ప్రశ్నోత్తరాలు కొనసాగుతున్నాయి, మీరు చర్చక్రమంలో వస్తే సమాధానం ఇవ్వడానికి ప్రభుత్వం సిద్దంగా ఉందని స్పీకర్ ప్రకటించారు. పోడియంలోకి రావడం, నిలబడి నినాదాలు చేయడం తగదని అన్నారు. వారి నినాదాల నడుమ స్పీకర్ ఓం బిర్లా ప్రశ్నోత్తరాలను చేపట్టారు. ప్రతిపక్ష ఎంపీలు నిరసన విరమించాలని సభాపతి పలుమార్లు విజ్ఞప్తి చేశారు. అయినప్పటికీ వారు వినిపించుకోకపోవడంతో సభను మధ్యాహ్నం 12 గంటల వరకు వాయిదా వేశారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత పార్లమెంటు సమావేశాలు జరగడం ఇదే తొలిసారి. ఆగస్టు 21 వరకు 21 రోజుల పాటు జరగనున్నాయి. ఈ సమావేశాల్లో ఆపరేషన్ సిందూర్ సహా అనేక అంశాలపై ప్రశ్నల్ని సంధించడానికి విపక్షాలు మూకుమ్మడిగా సిద్ధమయ్యాయి. తాము లేవనెత్తే అంశాలపై ప్రధాని స్పందిం చాల్సిందేనని డిమాండ్ చేస్తున్నాయి. అయితే, పార్లమెంటు- నియమాలు, సంప్రదాయాలకు అనుగుణంగా 'ఆపరేషన్ సిందూర్' సహా అన్ని అంశాలు చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు ఇప్పటికే స్పష్టం చేశారు.

# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబయి, జూలై 21:** నష్టాలను వీడి దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు లాభాల్లో ముగిశాయి. విశ్లేషకుల అంచనాలను మించి త్రైమాసిక ఫలితాలు ప్రకటించిన హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్ షేర్లు రాణించడం సూచీలకు కలిసొచ్చింది. దీంతో రెండ్రోజుల వరుస నష్టాల తర్వాత సూచీలు బయటపడ్డాయి. మరోవైపు రికార్డు త్రైమాసిక ఫలితాలను ప్రకటించినప్పటికీ రిలయన్స్ ఇండస్ట్రీస్ షేర్లు 3 శాతానికి పైగా నష్టపోయాయి. సెన్సెక్స్ ఉ దయం 81,918.53 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 81,757.73) స్వల్ప లాభాల్లో ప్రారంభమై వెంటనే నష్టాల్లోకి జారుకుంది. కాసేపటి తర్వాత మళ్లీ లాభాల్లోకి వచ్చిన సూచీ.. రోజంతా లాభాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 82,274.03 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 442.61 పాయింట్ల లాభంతో 82,200.34 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 122.30 పాయింట్ల లాభంతో 25,090.70 వద్ద ముగిసింది.

నేటి సాక్షి
TGTEL/25/A0100 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాల వార్తలుగా..
మంగళవారం 22 జూలై 2025 హైదరాబాద్



भारतीय गैर न्यायिक
एक सौ रुपये Rs. 100 ONE HUNDRED RUPEES
भारत INDIA
INDIA NON JUDICIAL
TELANGANA
[redacted]
SECRETARY METPALLI CLUB
TREASURE METPALLI CLUB




# ‘క్లబ్’లో కలకలం!

## తొలితరం సభ్యుల వారసుల ‘తిరుగుబాటు’

## 2009 నాటి ఒప్పందం అమలు ఏది.?

- ‘వెంకట్రావుపేట’ హైవే పక్కన కొన్న ఆస్తి సంగతేంటి.?
- ఇప్పుడు అమ్మితే వచ్చిన సొమ్ము ఎక్కడ.!?
- ‘క్లబ్’ ఆస్తి యధావిధిగా ఉంచాలంటూ ఆందోళన షురూ
- జువ్వాడిని.. పోలీసులను కలుస్తున్న ‘క్లబ్ మెంబెర్స్-వారసులు
- మెట్‌పల్లిలో కలకలం రేపుతోన్న ‘సిండికేట్’ యవ్వారం

### రూ.5-6 కోట్ల విలువ చేసే ‘క్లబ్-ఆస్థి’..రూ.కోటికే విక్రయం

### నెల కిందటే ‘లావాదేవీ’లన్నీ పూర్తి?

### ఇద్దరు ప్రముఖులకు ‘గుట్టు చప్పుడు’ కాకుండా అమ్మకం



**నేటి సాక్షి, కోరుట్ల (రాధారపు నర్సయ్య):**

‘మెట్‌పల్లి క్లబ్’ ఆస్తి రహస్య విక్రయం ఉదంతం స్థానికంగా కలకలం సృష్టించింది.! ‘నమ్మి నానబోస్తే.. పుచ్చిబుర్రలు’ చేశాయటన్న సామెతను రుజువు చేశారంటున్నారు మెట్‌పల్లి పట్టణ ప్రజలు. ప్రస్తుత మార్కెట్ విలువ ప్రకారం రూ.5-6 కోట్లు విలువచేసే 1864 గజాల ‘మెట్ పల్లి-క్లబ్’ ఆస్తిని..తమ అనుకున్నవారికి కేవలం రూ.1,01,09,000 లకు అమ్మేసిన వైనంపై స్థానికంగా పెద్ద దుమారమే రేగుతోంది. అది బతికి లేని ‘తొలి తరం సభ్యుల వారసుల’కు మాటమాత్రమైనా చెప్పకుండా ఎలా విక్రయిస్తారు.? ఆ సొమ్మంతా ఏం చేశారు.? 2009 నాటి సమావేశంలో ‘వెంకట్రావుపేట’లో కొనుగోలు చేసిన ఎకరం స్థలం ఏమైందీ.? ఆనాడు తీసుకున్న నిర్ణయం ప్రతీ సభ్యుడికి రూ.25 వేలు ఇవ్వాలని.. ఒకరికి సభ్యత్వం కూడా ఇవ్వాలని చేసిన తీర్మానం జాడేదంటూ వ్యవస్థాపక సభ్యుల వారసులు..తొలగింపబడ్డ సభ్యుల వారసులు సోమవారం ఆందోళనబాట పట్టారు.కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంఛార్జి జువ్వాడి నర్సింగ్ రావును.. ఎస్ఐ..సిఐ లను కూడా కలిసి తమకు తగు న్యాయం చేయాలని కోరినట్టు విశ్వసనీయంగా తెలిసింది.’మెట్ పల్లి-క్లబ్’కు సంబంధించిన ఏ ఆస్తులనూ అమ్మొద్దనీ.. ఒకవేళ గుట్టుచప్పుడు కాకుండా అమ్మేసుకుంటే ఆ సొమ్మును తిరిగిచ్చేసి ‘క్లబ్’ను యధావిధిగా ఉంచాలని తాము ఉద్యమించబోతున్నట్టు ‘వ్యవస్థాపక సభ్యుల వారసులు’ ప్రకటించారు.దీంతో ‘క్లబ్’ యవ్వారంపై తీవ్ర స్థాయిలో చర్చ జరుగుతోంది.!

## ‘క్లబ్’ ఉద్దేశమేంటంటే.?

‘మెట్‌పల్లి-క్లబ్’ తెలంగాణలోని మెట్‌పల్లి పట్టణంలోని రాంనగర్‌లో ఉన్న ఒక కమ్యూనిటీ హబ్. ఇది సామాజిక కార్యక్రమాలు, వినోద కార్యకలాపాలు, సమాజ సేవలను నిర్వహించడానికి ప్రసిద్ధి చెందింది. ఇది చారిత్రక ప్రాముఖ్యత కలిగిన పట్టణం మెట్‌పల్లి నడిబొడ్డున ఉంది. క్లబ్ సామాజిక కార్యక్రమాలు, వినోద సౌకర్యాలు (క్రీడా మైదానాలు, ఆట స్థలాలు, ఇండోర్ ఆటలు), సమాజ సేవలు (విద్యా కార్యక్రమాలు, ఆరోగ్య కార్యక్రమాలు మరియు పర్యావరణ పరిరక్షణ ప్రయత్నాలు) వంటి సౌకర్యాలను అందిస్తుందని పాత తరం సభ్యులు పేర్కొంటున్నారు. నిజానికి అక్కడ కాలక్షేపం కోసం ‘పేక’ ఆడడానికి ఓ అడ్డాను ఏర్పాటు చేసుకున్నారు. ఆ తర్వాత క్రమంలో సభ్యులు చాలామంది ‘పేకాట’కు వ్యసనపరులై ఇంటి ఆర్థిక పరిస్థితిని సర్వనాశనం చేసుకున్నారు. 200 మంది ‘శాశ్వత సభ్యులు’గా మొదలైన ఈ క్లబ్‌పై చెడ్డపేరు రావడం మొదలైంది. దీంతో అలెర్ట్ ఐన పెద్దలు రాజకీయ జోక్యానికి.. క్రీడల నిర్వహణకు తలుపులు తెరవడంతో ‘సామాజిక సేవ’ కోసం ఏర్పాటు అయిందన్నట్టు జనాలను నమ్మించే యత్నాలు మొదలెట్టారు. ఇందుకు గాను ఏ పార్టీ ఎమ్మెల్యే ఉంటే.. ఆ ఎమ్మెల్యేను ‘గౌరవాధ్యక్షులు’గా ఎన్నుకుని గౌరవించడం మొదలెట్టారు. ఇందులో భాగంగానే ఎమ్మెల్యేలు.. ఎంపీల ద్వారా నిధులు మంజూరు చేయించుకుని పలు అభివృద్ధి పనులను.. రాష్ట్రస్థాయి ‘అథ్లెటిక్స్’ పోటీలను నిర్వహించారు. అలా వచ్చిన నిధులతో ‘క్లబ్’కు ఆస్తులుగా మలిచారు.

## ‘క్లబ్’ అవసరాల కోసం అమ్మకం

మెట్‌పల్లి పట్టణం రాంనగర్‌లో గల ‘మెట్‌పల్లి-క్లబ్’ (రిజిస్టర్ నెంబర్ 838/1997)కు సంబంధించిన ఇంటి నెంబర్ 1-9-355 లోగల 1864 గజాల స్థిరాస్తిని ‘క్లబ్’ అవసరాల కోసం అమ్మకం చేస్తున్నట్టు.. దాన్ని రూ.1,01,09,000.ల మొత్తానికి గాను విక్రయించడానికి సొసైటీ అధ్యక్షులుగా చెట్లపల్లి నరెందర్ గౌడ్ ‘సేల్ డీడ్’లో పేర్కొన్నారు. ఇందుకు సంబంధించిన నగదును తమ ‘మెట్‌పల్లి-క్లబ్’ సొసైటీకి నగదు ముట్టిందని.. 13-05-2025 రోజున.. స్థిరాస్తిని కొనుగోలు చేసిన ‘అంబటి శ్రీనివాస్’.. ‘బెజ్జారపు మురళి’కి విక్రయించినట్టు ఆ ‘డాక్యుమెంట్లో’ పొందుపరిచారు. ఇందుకుగాను సొసైటీకి చెందిన 72 మంది సంతకాలతో కూడిన సమ్మతి కూడా ఉందంటూ ఆ డాక్యుమెంట్‌లో సంతకాల సాక్ష్యాలను పొందుపరిచారు. గౌరవాధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు సంతకంతో సహా.!

## గుప్పుమన్న ‘నేటి సాక్షి’ కథనం

‘మెట్‌పల్లి-క్లబ్’పై సిండికేట్ కన్ను..’ పేరిట ప్రచురితమైన కథనం మెట్‌పల్లిలో కలకలమే సృష్టించింది. గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో ‘క్లబ్’ ఆస్తులు గుట్టుచప్పుడు కాకుండా అమ్మేసుకుంటున్నారన్న సమాచారం గుప్పుమంది. రకరకాల కథనాలు వినిపించినప్పటికీ ‘రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ ‘ఫైల్’ కాపీలు బయటకు రావడంతో ఎవరు అమ్మారు.? ఎవరు కొన్నారు.? ఎంతకు కొన్నారు.? ఎప్పుడు లావాదేవీలు జరిగాయన్న సమాచారం తెలుసుకుని జనాలు విస్తుపోతున్నారు. కాగా.. ఇదిలా ఉంటే.. వెంకట్రావుపేట హైవే పక్కన కొనుగోలు చేసిన ఎకరం స్థలం సంగతేంటన్నది చర్చకు వస్తున్నది. దీనిపై కూడా భిన్న కథనాలు వినిపిస్తున్నాయి. ఈ స్థలం ప్రముఖ సుప్రీం కోర్టు న్యాయవాది



‘కొమిరెడ్డి రాంచంద్రం’కు చెందినదని.. ఆ స్థలం ‘క్లబ్’దే నంటూ కొందరంటే.. లేదు లేదు.. ఇంకా పూర్తిస్థాయిలో ‘పేమెంట్’ జరుగలేదని.. అందుకే రిజిస్ట్రేషన్ చేయలేదని.. ఇటీవల మాజీ ఎమ్మెల్యేలైన కొమిరెడ్డి రాములు.. కొమిరెడ్డి జ్యోతక్క అంత్యక్రియలు కూడా అందులోనే జరిగాయన్న ప్రచారం కూడా జరుగుతోంది. ఇది ‘కొమిరెడ్డి భూదేవి’ పేరిట ఓ బోర్డును కూడా పాతి ఉంచినట్టు ప్రచారం జరుగుతోంది. నిజంగానే ఆ స్థలానికి ఇంకా పేమెంట్ కట్టలేదా? లేక..అది కూడా గుట్టుచప్పుడు కాకుండా అమ్మేశారా? అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.!

## ‘క్లబ్’ వద్ద వారసుల ఆందోళన బాట

‘మెట్‌పల్లి-క్లబ్’ వ్యవస్థాపక సభ్యుల వారసులు సోమవారం క్లబ్ దగ్గరకు చేరుకుని ఆందోళన చేశారు. 200 మంది శాశ్వత సభ్యులుగా ఏర్పాటైన ఈ క్లబ్ లో అంతా కొందరి ఇష్టారాజ్యంగా నడుస్తోందని ఆరోపించారు. పలు కారణాలతో 60-70 మంది దాకా చనిపోయిన సభ్యుల పేర్లను సొసైటీ బాధ్యులు ఉద్దేశ్యపూర్వకంగానే తొలగించారని ఆరోపించారు. వారి స్థానంలో వారి వారసులకు ఎందుకు సభ్యత్వం ఇవ్వలేదని ప్రశ్నించారు. 2009లో సమావేశమైనప్పుడు ప్రతీ సభ్యుడికి రూ.25 వేలు ఇవ్వాలని.. ఒకరికి సభ్యత్వం కూడా ఇవ్వాలని చేసిన తీర్మానం జాడేదంటూ ప్రశ్నించారు. ఆనాటి నుంచి ఒక్క సారి కూడా మంత్లీ సమావేశం లేదని.. కొత్త సభ్యత్వాలూ లేదని.. లెక్కలూ లేవని.. పాతవారి వారసులకు చోటు లేదని.. తొలగించబడ్డ వారి సంగతేంటని వారు ఘాటుగా వ్యాఖ్యానించారు. వారసత్వాన్ని రద్దు చేసే హక్కు ఎవరికీ లేదని.. అదేవిధంగా ఆస్తులను అమ్ముకొనే రైట్స్ అస్సలు లేవని వారు స్పష్టం చేశారు. మెట్‌పల్లి క్లబ్‌ను.. ఆస్తులను యధావిధిగా ఉంచాలని.. ఉంచే వరకు తాము ఉద్యమించబోతున్నట్టు ‘వ్యవస్థాపక సభ్యుల వారసులు’ ప్రకటించారు.

## జువ్వాడి, పోలీసుల ఆశ్రయం?

‘మెట్‌పల్లి-క్లబ్’లో జరుగుతోన్న పరిణాలపై కాంగ్రెస్ కోరుట్ల నియోజకవర్గ ఇంఛార్జి జువ్వాడి నర్సింగ్ రావును కొందరు కలిసి వివరించినట్టు తెలిసింది. అట్లనే మెట్‌పల్లి సిఐ అనిల్ కుమార్.. ఎస్ఐ కిరణ్ కుమార్‌ను కలిసి రహస్యంగా క్లబ్ ఆస్తులను విక్రయిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరినట్టు తెలుస్తోంది. కాగా.. మెట్ పల్లి-క్లబ్‌పై వస్తున్న ఆరోపణలకు సంబంధించి సమగ్ర సమాచారం ‘సొసైటీ’ బాధ్యులు చెబితే గానీ.. లోలోపల ఏం జరుగుతోంది.? ఇన్నేండ్ల సొమ్ము సంగతేందీ.? మొన్న అమ్మేసిన ఆస్తికి సంబంధించిన సొమ్మును ఏం చేశారు.? ఎవరెవరు.. ఎంతెంత పంచుకున్నారన్నదానిపై ఏం చెబుతారని సర్వత్రా ఆసక్తి నెలకొంది.!!





నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాల వార్తలుగా..
సోమవారం
22 జూలై 2025



# అఖండ పౌండేషన్ సహకారంతో పేరలి మోడల్ ఫౌండేషన్ పాఠశాలకు బల్లలు, బుక్స్ అందజేత




**నేటి సాక్షి ప్రతినిధి,బాపట్ల జిల్లా(కర్లపాలెం) జూలై 21:** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న 41 మోడల్ ఫౌండేషన్ స్కూల్స్ లో బాపట్ల జిల్లా లో ప్రభుత్వం ఏర్పాటు చేసినటువంటి మోడల్ ఫౌండేషన్ స్కూల్ కర్లపాలెం మండలం పేరలి గ్రామం లో ఉంది అని మా దృష్టికి కోకి రాజశేఖర్ రెడ్డి అందులో పనిచేసే ట్రైనింగ్ అసోసియేట్ తీసుకొచ్చారు. అందులోని సమాచారం అక్కడ కొన్ని మౌలిక వసతుల అవసరం ఉందనే సమాచారం వచ్చింది, ఇది మన మండలాలలో మరియు మన జిల్లాలో అన్ని పాఠశాలకు ఆదర్శంగా నిలవాలని కోరుకుంటున్నాం అది చదువులో అయిన , వసతులలో అయినా అందుకోసం మేము మా వంతు సాయం అందిస్తున్నాం, మీరు మీ వంతు సేవలు అందించి, నేటి బాలల్ని రేపటి పౌరుల్లా తీర్చి ఇద్దాలి మంచి సమాజాన్ని ఏర్పాటు చేయాలి. విద్యార్థులకు మంచి వాతావరణం మరియు వసతులు ఉంటే వారి చదువులు ఇంకా చక్కగా అభ్యసిస్తారు. మనం మంచి సమాజాన్ని ఏర్పాటు చేయాలి అంటే ఈ సమాజంలో ఉన్నవారంతా ఎవరి పాత్ర వారు చక్కగా పోషిస్తే సరిపోతుంది.పిల్లలు విద్యలో తల్లిదండ్రుల పాత్ర మరియు ఉపాధ్యాయుల పాత్ర కమ్యూనిటీ అభ్యుల పాత్ర చక్కగా పోషిస్తే మంచి సమాజాన్ని ఏర్పాటు చేయవచ్చు.అదే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు, మరియు విద్య శాఖ మంత్రి ,డిప్యూటీ సీఎం కలలు కన్నా సమాజాన్ని అందించడంలో అఖండ ఫౌండేషన్ ఫౌండర్ మరియు బాపట్ల నియోజక వర్గ జనసేన పార్టీ ముఖ్య నేత అయినటువంటి విన్నకోట సురేష్ గారు పిల్లలకు అవసరం అయినటువంటి టేబుల్స్ , ప్లేట్స్, నోట్ పుస్తకాలు మరియు పర్యావరణం కాపాడు కోవటానికి మొక్కలు అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యదర్శి గుంటుపల్లి తులసి కుమారి కర్లపాలెం మండల అధ్యక్షులు మరియు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గొట్టిపాటి శ్రీకృష్ణ, మరియు బాపట్ల నియోజకవర్గ జనసైనికులు పసుపులేటి మహేష్, విష్ణుమొలకల చంద్రమోహన్, పడమటి ధర్మారావు గౌడ్, అంకిరెడ్డి అనూష్, కోకి రాజశేఖర్ రెడ్డి, సంగీత ఏసోబు, సాయిన రాంబాబు, ఈమని మణిదీప్, గరిగంటి శ్రీనివాసరావు, కంచరపల్లి నరేంద్ర, దండుప్రోలు కిషోర్, వీరాం జనేయులు, విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# లిక్కర్ స్కాం దోషులెంతటి వారైనా చర్యలు తప్పవు


- నాసిరకం మద్యంతో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడిన జగన్
- తప్పు చేసిన వారి విషయంలో చట్టం తన పని తాను చేస్తుంది
- వ్యవసాయ మోటార్లకు స్మార్ట్ మీటర్లు బిగించే ప్రసక్తే లేదు
- ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్



**నేటి సాక్షి ప్రతినిధి,(బాపట్ల జిల్లా)(అద్దంకి)జూలై 21 :** నాసిరకం మద్యం అమ్మకాల ద్వారా ప్రజల ప్రాణాలతో చెలగాటమాడిన జగన్ అండ్ కో విషయంలో చట్టం తన పని తాను చేస్తుందని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. ప్రకాశం జిల్లా ఒంగోలులో సోమవారం జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు – ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పాల్గొన్నారు. పట్టణంలోని 36వ డివిజన్ లో ఇంటింటికీ వెళ్లిన మంత్రి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్నసంక్షేమ పథకాల అమలు తీరును లబ్ధిదారులకు వివరించారు. స్థానిక వెంకటేశ్వర కాలనీలో రూ.4.80 కోట్లతో నిర్మించిన 3311 కేవీ సబ్ స్టేషన్ ను మంత్రి ప్రారంభించారు. హౌసింగ్ బోర్డ్ కాలనీలో రూ.3.80 కోట్లతో నిర్మించనున్న 3311 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ కు, రూ.10.50 కోట్లతో చేపట్టబోయే ఆర్డీఎస్ఎస్ పనులకు మంత్రి గొట్టిపాటి శంకుస్థాపన చేశారు. అనంతరం మంత్రి గొట్టిపాటి రవి కుమార్ మాట్లాడుతూ... వైసీపీ ప్రభుత్వ హయాంలో నాసిరకం మద్యంతో ప్రజలను మోసం చేసి, వారి ప్రాణాలు గాల్లో కలిసేలా చేశారని విమర్శించారు. డిజిటల్ చెల్లింపులు లేకుండా పెద్ద మొత్తంలో ప్రజా ధనాన్నిలూటీ చేశారని మండి పడ్డారు. లిక్కర్ స్కాం దోషులు ఎంతటి వారైనా చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలకు నష్టం కలిగించిన బాధ్యులందరికీ తప్పకుండా శిక్ష పడుతుందని స్పష్టం చేశారు. లిక్కర్ స్కాం కేసులో సూత్రధారులు, పాత్రధారులు ఎవరూ కూడా తప్పించుకోలేరని మంత్రి గొట్టిపాటి వివరించారు.వ్యాపార, పారిశ్రామిక సంస్థల అవసరాల కోసమే స్మార్ట్ మీటర్లను బిగిస్తున్నట్లు మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. వ్యవసాయ మోటార్లకు స్మార్ట్ మీటర్లను బిగించేది లేదని తేల్చి చెప్పారు. స్మార్ట్ మీటర్ బిగింపుతో అధిక బిల్లులు వస్తున్నాయనే ప్రచారాన్ని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ కొట్టిపారేశారు. కొందరు కావాలని దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. స్మార్ట్ మీటర్ల వినియోగంలో చిన్న చిన్న ఇబ్బందులు ఎదురైతే.. ప్రభుత్వం బాధ్యత తీసుకుని పరిష్కరిస్తుందని హామీ ఇచ్చారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో 9 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజలపై భారం మోపారని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ విమర్శించారు. అస్తవ్యస్తమైన విద్యుత్ శాఖను కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత గాడిలో పెడుతున్నామన్నారు. లో ఓల్టేజ్ సమస్యలను పరిష్కరించేందుకు రూ.6 వేల కోట్లతో పనులు చేపట్టినట్లు వివరించారు. వైసీపీ నేతలు విద్యా వ్యవస్థలోనూ రాజకీయాలకు పాల్పడి భ్రష్టు పట్టించారని మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆరోపించారు. విద్యార్థులకు ఇచ్చే బ్యాగులు, పుస్తకాలపై జగన్మోహన్ రెడ్డి బొమ్మలు వేస్తూ నాణ్యతలేని వస్తువులను పంపిణీ చేశారని మండిపడ్డారు. మంత్రి లోకేష్ విద్యా వ్యవస్థను ప్రక్షాళన చేస్తున్నారని తెలిపారు. అనేక సంస్కరణలు ప్రవేశ పెట్టి ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు కృషి చేస్తున్నారన్నారు. దేశంలో ఎక్కడాలేని విధంగా ఒకే రోజు తల్లికి వందనం పథకంలో భాగంగా రూ.10,000 కోట్లను తల్లుల ఖాతాల్లో జమ చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదే అన్నారు. నాణ్యమైన యూనిఫామ్ లు, పుస్తకాలు, బ్యాగులు విద్యార్థులందరికీ సరఫరా చేసినట్లు మంత్రి గొట్టిపాటి వెల్లడించారు. రాజకీయలకు, నాయకులకు సంబంధం లేకుండా విద్యార్థులకు విద్యను మాత్రమే అందించే లక్ష్యంతో వారికి సామాగ్రి అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్, సంతనూతలపాడు ఎమ్మెల్యే బీ.ఎన్ విజయ్ కుమార్, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీ భగవాన్ సత్యానంద ఆశ్రమంకి ఎంపీ నిధులు

**నేటి సాక్షి, కోరుట్ల టౌన్ (గణేష్ గొల్లపల్లి) :** నిజామాబాద్ పార్లమెంటు సభ్యులు ధర్మపురి అరవింద్ ఎంపీ నిధుల నుండి ఐలాపూర్ గ్రామంలో గల శ్రీ భగవాన్ సత్యానంద ఆశ్రమం నాలుగు లక్షల రూపాయలు ప్రొసీటింగ్ కాపీని సోమవారం రాచకొండ యాదగిరి బాబు జిల్లా అధ్యక్షులు చేతులు మీదుగా ప్రొసిడింగ్ కాపీ ఆశ్రమ భక్తులకు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్లమెంటు కో కన్వీనర్ గుంటుక సదాశివ్ జిల్లా అధికార ప్రతినిధి వడ్డేపల్లి శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు అంబల్ల సుదర్శన్, మండల అధ్యక్షులు పంచరీ విజయ్, సర్పంచ్ గుగ్గిళ్ళ తుకారాం, %జుఇ% ఉప సర్పంచ్ లింగారెడ్డి తిరుపతి రెడ్డి, ఐలాపూర్ గ్రామ బూతు అధ్యక్షులు ఎలేటి రాజు, అల్లూరు రాజారెడ్డి, అన్నెల సురేష్, భీమనాతి మదన్, గాడి పెల్లి రాజశేఖర్, కటకం నాగరాజు, జలంధర్ జుంగోని,%శ్రీ% నారాయణ వేల్పుల నరసయ్య, అంకం రవి, ఆశ్రమం అధ్యక్షులు మల్యాల బుచ్చి లింగం లింగమూర్తి, నరేష్ వేణు, తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# రైతులకు అండగా కూటమి ప్రభుత్వం

**చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య**



**నేటి సాక్షి ప్రతినిధి,(బాపట్ల జిల్లా)(చీరాల) జూలై21 :** ఇది రైతు ప్రభుత్వం, రైతుల మేలుకోరే ప్రభుత్వం అని చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య అన్నారు. సోమవారం చీరాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్,వైస్ చైర్మన్ డైరెక్టర్లుగా ఎన్నికైన నూతన పాలకవర్గంచే ప్రమాణాస్వికరం కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య పాల్గొని ,మార్కెట్ యార్డ్ చైర్మన్ కౌతవరపు జనార్దన్ తో పాటు వైస్ చైర్మన్ డైరెక్టర్స్ ను శాలువాలతో సన్మానించారు. తదుపరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మరియు పాలకవర్గ సభ్యులు అందరికీ నా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చైర్మన్ నాయకత్వం లోని పాలకవర్గం రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన సౌకర్యాలు కల్పించాలని సూచిస్తున్నాను.రైతులు పొలంలో కష్టపడి పంటలు పండిస్తేనే మనందరం అన్నం తింటున్నాం. కోటీశ్వరుడు అయినా పేదవాడు అయినా అందరికీ అన్నం పెట్టేది రైతే అని పేర్కొన్నారు.కంప్యూటర్లు, కార్లు ఆకలి తీర్చవు, రైతు పండించిన పంటలే మన కడుపు నింపేది రైతు.అలాంటి రైతుకు సేవ చేసే అదృష్టం వ్యవసాయ మార్కెట్ కమిటీ లకు దక్కింది.కష్టపడి పంట పండించిన రైతుకు వ్యవసాయ మార్కెట్ లో ఎలాంటి కష్టం లేకుండా ధాన్యాన్ని అమ్ముకుని ఆనందంగా ఇంటికి వెళ్ళే విదంగా ఇక్కడ సౌకర్యాలు ఉండాలి. తద్వారా మీకు, ప్రభుత్వానికి మంచిపేరు వస్తుంది. రైతుల సంతోషమే మనందరికీ కావల్సింది. ఇందుకు నూతనంగా ఏర్పడిన ప్రతి ఒక్కరూ రైతులకు అందుబాటులో ఉంటూ రైతులకు కావాల్సిన పనిని తక్షణమే చేయాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో ఆప్కో చైర్మన్ సజ్జ హేమలత కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు

# పల్లె గడ్డ గ్రామస్తులకు కోర్టు ద్వారా నోటీసులు జారీ...!?

**నేటి సాక్షి,నారాయణపేట, జూలై 21:** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల పరిధిలోని పల్లెగడ్డ గ్రామస్తులకు దేవదాయ శాఖ ద్వారా హైదరాబాద్ నుండి మరికల్ మండలంలో చర్చలు జోరుగా కొనసాగుతున్నాయి. నోటీసులు నేరుగా పోస్ట్ ఆఫీస్ ద్వారా వాటిని చూసి గ్రామంలో చర్చించుకుంటున్నారు. మరికల్ మండలంలోని పల్లెటూరు గ్రామంలో దేవదాస్ శాఖకు సంబంధించిన భూములలో సర్వే నంబర్లు 270, 271 గల భూములలో కొందరి ఇంట్లో నిర్మాణం చేశారని, కొందరు ఇండ్లు నిర్మిస్తున్నారని స్థలాల నుండి ఖాళీ చేయాలంటూ కోర్టుల ద్వారా నోటీసులు జారీ చేయడం జరిగిందని గ్రామస్తులు చర్చించుకుంటున్నారు. రెండు మూడు రోజుల నుండి నారాయణపేట జిల్లా కోర్టు దేవదాయ శాఖ నుండి గ్రామస్తులు దాదాపు 11 మందికి నోటీసులు ముట్టినట్లు పల్లె గడ్డ గ్రామస్తులు గ్రామంలో చర్చించుకుంటున్నారు. అదేవిధంగా హైదరాబాదు నుండి కోర్టు ద్వారా పల్లె గడ్డ గ్రామస్తులైన 37 మందికి నోటీసులు జారీ చేసినట్లు గ్రామస్తులు చర్చించుకుంటున్నారు. పల్లె గడ్డ గ్రామంలో దేవదాయ శాఖ ఇండ్ల నిర్మాణం చేపట్టారని అటు ఇండ్ల నిర్మాణాన్ని తొలగించాలని కోర్టు ద్వారా ఆదేశాలు జారీ చేసినట్టు గ్రామస్తులు చర్చించుకుంటున్నారు ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం పల్లెగడ్డ గ్రామానికి పైలెట్ ప్రాజెక్టు కింద 66 ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయి. ఇట్టి ఇందిరమ్మ ఇండ్ల చురుగ్గా కొనసాగుతున్నాయి. పల్లె గడ్డ గ్రామంలోని దేవదాయ శాఖ భూములలో దాదాపుగా 300 దాకా ఉంటాయని తెలిసింది. ఏది ఏమైనా దేవదాయ శాఖ భూములలో నిర్మాణాలను తొలగించాలని, పనులను నిలిపివేయాలని కోర్టు ద్వారా జారీచేసినట్లు మరికల్ మండలంలో పలు గ్రామాలలో ప్రజలు చర్చించుకుంటున్నారు. కోర్టుల ద్వారా నోటీసులు జారీ చేయడంతో పల్లెగడ్డ గ్రామస్తులు అయోమయంలో పడ్డారని గ్రామస్తులు చర్చించుకుంటున్నారు.

# గుగ్గిళ్ల గ్రామంలో రెండు ఆర్టీసీ బస్సుల ప్రారంభోత్సవం

**నచ్చరాజు శారదాదేవి చేతుల మీదుగా జెండా ఊపి ప్రారంభం**



**నేటి సాక్షి, బెజ్జంకి:** హుస్నాబాద్ డిపో కు సంబదించిన రెండు బస్సులను సోమవారం గుగ్గిళ్ళ గ్రామంలో మాజీ ప్రధాని పి వి నరసింహా రావు పెద్ద కుమార్తె నచ్చరాజు శారదాదేవి, వారి కుమారుడు తెలంగాణ హై కోర్టు జస్టిస్ నచ్చరాజు శ్రావణ్ కుమార్, కోడలు కవితతో కలిసి జెండా ఊపి ప్రారంభించారు.ఈ బస్సులు హుస్నాబాద్ నుండి బయలు దేరి కొహెడ , గుగ్గిళ్ళ , బెజ్జంకి మీదుగా వేములవాడ వరకు ఇంకో బస్సు హుస్నాబాద్ నుండి కోహెడ గుగ్గిళ్ళ బెజ్జంకి క్రాస్ రోడ్ మీదుగా సిద్దిపేట నుండి హైదరాబాద్ వరకు ప్రతీ రోజు ఉదయం బయలు దేరి సాయంత్రం తిరిగి వస్తాయని పరిసర ప్రాంతాల ప్రజలు ముఖ్యంగా వయో వృద్దులు, స్త్రీలు, విద్యార్థులు ఉపయోగించుకోవాలని వారు కొరారు.ఈ కార్యక్రమంలో బి రాజు, ఆర్ టి సి రీజినల్ మేనేజర్ కరీంనగర్, వెంకన్న డిపో మేనేజర్ హుస్నాబాద్, కె కిరణ్ సీనియర్ లా ఆఫీసర్, మరియు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. రెండు బస్సులను ఒకే రోజు ప్రారంభించడం వలన ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

నేటి సాక్షి
TGTEL/25/A0100 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా...
మంగళవారం
22 జూలై 2025


# మరో ఆసక్తికర పోరుకు టీమిండియా సిద్ధం

## మాంచెస్టర్ వేదికగా నాలుగో టెస్ట్ ఇంగ్లండ్‌తో అమీతుమీ తేల్చుకోనున్న భారత్

ఇంగ్లండ్‌తో ఐదు టెస్ట్‌ల అండర్సన్-టెండూల్కర్ ట్రోఫీలో 1-2తో వెనుకంజలో నిలిచిన టీమిండియా.. మరో ఆసక్తికర పోరుకు సిద్ధమైంది. బుధవారం నుంచి మాంచెస్టర్ వేదికగా జరిగే నాలుగో టెస్ట్‌లో ఆతిథ్య ఇంగ్లండ్‌తో అమీతుమీ తేల్చుకోనుంది. 11 ఏళ్ల తర్వాత మాంచెస్టర్ వేదికగా టీమిండియా టెస్ట్ మ్యాచ్ ఆడుతుంది. ఈ సిరీస్ ఆశలు సజీవంగా ఉండాలంటే ఈ మ్యాచ్‌లో టీమిండియా విజయం సాధించడం కీలకం. ఓడినా.. డ్రా అయినా సిరీస్ గెలిచే అవకాశాలను టీమిండియా కోల్పోతుంది. ఇంగ్లండ్ గడ్డపై టెస్ట్ సిరీస్ విజయం కోసం టీమిండియా గత 18 ఏళ్లుగా నిరీక్షిస్తోంది. 2007లో చివరిసారిగా భారత్.. ఇంగ్లండ్ గడ్డపై టెస్ట్ సిరీస్ గెలిచింది. అయితే మాంచెస్టర్‌లోని ఓల్డ్ ట్రాఫోర్డ్ మైదానంలో భారత్‌కు మెరుగైన రికార్డ్స్ లేవు. ఈ మైదానంలో భారత్ ఇప్పటి వరకు ఒక్క మ్యాచ్ కూడా గెలవలేదు. మొత్తం 9 మ్యాచ్‌లు ఆడిన భారత్ ఐదు మ్యాచ్‌లు డ్రా చేసుకొని నాలుగింటిలో ఓడింది. ఈ మ్యాచ్‌లో టీమిండియా విజయం సాధిస్తే 89 ఏళ్ల నిరీక్షణకు తెరపడనుంది. 1936లో మహరాజ కెప్టెన్సీలో భారత్ మాంచెస్టర్‌లో టీమిండియా తొలి మ్యాచ్ ఆడింది. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఒక్కటి గెలవలేదు. నాలుగో టెస్ట్‌లోనూ టీమిండియా ఓటమిపాలైతే.. ఒకే వేదికగా 10 ప్లస్ మ్యాచ్‌లు ఆడి ఒక విజయం సాధించిన జట్టుగా అప్రతిష్టను మూటగట్టుకుంటుంది. ప్రస్తుతం భారత్ మాంచెస్టర్‌తో పాటు బార్బోడస్ వేదికగా తొమ్మిదేసి మ్యాచ్‌లు ఆడి ఒక్క విజయం సాధించలేదు. మరే జట్టు కూడా ఇలాంటి ఫీట్ నమోదు చేయలేదు. ఈ జాబితాలో



ప్రస్తుతం ఆస్ట్రేలియా, బంగ్లాదేశ్, శ్రీలంక భారత్‌తో సమంగా ఉన్నాయి. ఆస్ట్రేలియా.. కరాచీ వేదికగా 9 మ్యాచ్‌లు ఆడి ఐదింటిలో ఓడి 4 డ్రా చేసుకుంది. బంగ్లాదేశ్ డాకా వేదికగా 9 మ్యాచ్‌లు ఆడి ఏడింటిలో ఓడి 2 డ్రా చేసుకుంది. బార్బోడస్‌లో భారత్ 9 మ్యాచ్‌లు ఆడి ఏడింటిలో ఓడి 2 డ్రా చేసుకుంది. మాంచెస్టర్‌లో భారత్ 9 మ్యాచ్‌లు ఆడి నాలుగింటిలో ఓడటంతో పాటు ఐదింటిలో ఓటమి తప్పించుకుంది. శ్రీలంక లండన్ వేదికగా 9 మ్యాచ్‌లు ఆడి మూడింటిలో ఓడి 6 డ్రా చేసుకుంది.

## బీసీసీఐ ప్రెసిడెంట్ రేసులో ఆ ఇద్దరు?



బీసీసీఐ అధ్యక్షుడు రోజర్ బిన్నీకి జులై 19తో 70ఏళ్లు నిండాయి. దీంతో బోర్డు రాజ్యాంగం ప్రకారం గరిష్ట వయోపరిమితి దాటడంతో బిన్నీ తన పదవికి అనర్హుడువుతారు. ఈ నేపథ్యంలో సెప్టెంబర్ లో జరిగే వార్షిక సర్వసభ్య సాధారణ సమావేశం..వరకు బిన్నీ కొనసాగుతాడా లేదా ఉపాధ్యాక్షుడు రాజీవ్ శుక్లాకు తాత్కాలికంగా బాధ్యతలు అప్పగించి ఆయన తప్పకుంటాడా అనే విషయంపై ఇప్పుడు ఉత్కంఠ నెలకొంది. అంతేకాదు జాతీయ క్రీడా బిల్లు ముసాయిదా రూపంలో మరో ట్విస్ట్ బిన్నీకి అనుకూలంగా మారే ఛాన్స్ కనిపిస్తోంది. సోమవారం నుంచి జరిగే పార్లమెంట్ సమావేశాల్లో నూతన క్రీడా బిల్లును ప్రవేశపెడతారు. ఈ డ్రాఫ్ట్ ప్రకారం పాలకుల వయోపరిమితిని 70 నుంచి 75ఏళ్లకు పెంచాలని ప్రతిపాదించారు. ఒకవేళ ఈ బిల్లు ఆమోదం పొందినట్లయితే..జాతీయ క్రీడా సమాఖ్యలకు అన్నింటికీ ఈ నిబంధన వర్తిస్తుంది.బీసీసీఐ కూడా ఎన్ఎస్ఎఫ్ కావడంతో చట్టం ప్రకారం నడుచుకోవాల్సిందే. అంతర్జాతీయ క్రికెట్ మండలి నిబంధనల్లో కూడా ఎక్కడా వయోపరిమితులను విధించలేదు. ఇలా చూస్తే బోర్డు అధ్యక్షుడిగా బిన్నీ మరో 5ఏళ్లు కొనసాగే అవకాశం ఉంటుంది. ఇదే విషయంపై బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా, న్యాయనిపుణులతో బిన్నీ ఈపాటికే చర్చించినట్లు తెలుస్తోంది. మరోవైపు బోర్డులో చక్రం తిప్పగల పెద్దలు కూడా మరో 3ఏళ్లు బిన్నీనే కొనసాగించాలని భావిస్తున్నారట. కొందరు మాత్రం కొత్త బిల్లు వచ్చేంత వరకు శుక్లాకు తాత్కాలిక బాధ్యతలు అప్పగించాలనుకుంటున్నారట.

## టీమిండియాకి మరో ఫ్రంట్ లైన్ బౌలర్ అవసరం

### భారత వెటరన్ క్రికెటర్ రహానే వ్యాఖ్య



ఇంగ్లాండ్ తో జరుగుతున్న టెస్టు సిరీస్ లో భారత్ ప్రస్తుతం వెనుకంజలో ఉన్న సంగతి తెలిసిందే. ఐదు మ్యాచ్ ల ఈ సిరీస్ లో ఇంగ్లాండ్ 2-1తో ఆధిక్యంలో ఉంది. అయితే ఈనెల 23 నుంచి మాంచెస్టర్ లో జరిగే నాలుగో టెస్టులో విజయం సాధించాలంటే టీమిండి యాలో కచ్చితంగా ఒక బిగ్ మార్పు జరగాల్సిందేనని వెటరన్ భారత క్రికెటర్ అజింక్య రహానే వ్యాఖ్యానించాడు. ముఖ్యంగా బౌలింగ్ విభాగాన్ని బలోపేతం చేయాలని పేర్కొన్నాడు. మూడో టెస్టులో ఎనిమిదో నెంబర్ వరకు బ్యాటింగ్ చేయగల ఆటగాళ్లను పెట్టుకుని 193 పరుగుల టార్గెట్ ను ఛేదించలేక టీమిండియా చతికిలపడింది. ముఖ్యంగా ముగ్గురు ఆల్ రౌండర్లతో ఆడటంతో అటు బ్యాటింగ్, ఇటు బౌలింగ్ లోనూ అంతగా సత్తా చాట లేక పోయింది. అందుచేత బౌలింగ్ విభాగాన్ని పటిష్టం చేసినట్లయితే బాగుంటుందని పేర్కొన్నాడు. భారత ప్లేయింగ్ లెవన్ లో కీలక మార్పు చేయాలని రహానే సూచించాడు. ముఖ్యంగా ఫ్రంట్ లైన్ బౌలర్ ను మరొకరిని ఆడించాలని పేర్కొన్నాడు. బ్యాటింగ్ లో విఫలమవుతున్న నితీశ్ రెడ్డి స్థానంలో ఏస్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ ను ఆడించాలని సూచించాడు. ఇంగ్లాండ్ లో 20 వికెట్లను త్వరగా తీయగలిగితేనే విజయం సాధించే అవకాశముందని, మూడో టెస్టులో కేవలం ముగ్గురు మాత్రమే ఫ్రంట్లైన్ బౌలర్లు జస్ ప్రీత్ బుమ్రా, ఆకాశ్ దీప్ సింగ్, మహ్మద్ సిరాజ్ లతో మాత్రమే ఆడింది. నితీశ్ తోపాటు రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్ లను ఆడించింది. అయితే వీరు ముగ్గురు బ్యాటింగ్ ఆల్ రౌండర్లే కావడం విశేషం.భారత హెడ్ కోచ్ గౌతం గంభీర్ కు ఆల్ రౌండర్లపై మక్కువ ఎక్కువ. అందుకే జట్టులో ముగ్గురు ఆల్ రౌండర్లు ఉన్నారని తెలుస్తోంది. అయితే ఈ ముగ్గురిలో నితీశ్ బౌలింగ్ లో ఫర్వాలేదనిపిస్తుండగా, బ్యాటింగ్ లో తేలిపోయాడు. అటు జడేజా బ్యాటింగ్ లో ఆకట్టుకుంటున్నప్పటికీ, బౌలింగ్ లో అంతగా రాణించడం లేదు. ఇక సుందర్.. మాత్రం రెండు విభాగాల్లో ఉనికి చాటుకున్నాడు. దీంతో నాలుగో టెస్టులో టీమిండియా కూర్పుపై సందిగ్ధత ఏర్పడింది. ఈ క్రమంలో పలువురు మాజీలు పలు రకాలుగా సలహాలు ఇస్తున్నారు. ఇక రెండో టెస్టులో ఓడిన ఇంగ్లాండ్ అద్భుతంగా పుంజుకుని, విజయం సాధించిందని రహానే ప్రశంసించాడు. ముఖ్యంగా జట్టు కెప్టెన్ బెన్ స్టోక్స్ వంద శాతం ఎఫర్ట్ను అన్ని విబాగాల్లో, మ్యాచ్ అంతటా కొనసాగించాడని పేర్కొన్నాడు. ముఖ్యంగా రిషభ్ పంత్ రనౌట్ విషయం ఈ విషయాన్ని నిరూపిస్తుందని పేర్కొన్నాడు. ఇక నాలుగో టెస్టులో గెలిచి, సిరీస్ నెగ్గాలని ఇంగ్లాండ్ సమరోత్సాహంతో ఉంది. మరోవైపు ఈ మ్యాచ్ లో ఇరుజట్లు తప్పనిసరిగా పలు మార్పులతో బరిలోకి దిగే అవకాశం ఉంది. స్పిన్నర్ షోయబ్ బషీర్ గాయపడటంతో అతని స్థానంలో మరో ఆటగాడిని ఇంగ్లాండ్ ఆడించబోతోంది. ఇక భారత్ కూడా మరో ఎగస్ట్రాబౌలర్ తో ఆడే అవకాశముంది. అలాగే వంసగా విఫలం అవుతున్న కరుణ్ నాయర్ పై కూడా వేటు పడవచ్చు.

## రిషబ్ పంత్ అంటే ఇంగ్లండ్ జట్టుకు కూడా భయం



ఇండియా, ఇంగ్లండ్ జట్ల మధ్య సిరీస్‌లో నాలుగో మ్యాచ్ జులై 23 నుంచి మాంచెస్టర్‌లో జరగనుంది. ఈ మ్యాచ్‌లో టీమిండియా ప్లేయింగ్ ఎలెవన్ ఎలా ఉంటుందనేది పెద్ద ప్రశ్నగా మారింది. గత మ్యాచ్‌లో వికెట్ కీపర్, బ్యాటర్ రిషబ్ పంత్ వేలికి గాయం కావడంతో అతను వికెట్ కీపింగ్ చేయలేకపోయాడు. ఇప్పుడు మాంచెస్టర్‌లో రిషబ్ పంత్ ఆటపై ఎటువంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. ఈ సిరీస్‌లో ఇప్పటివరకు టీమిండియా కెప్టెన్ శుభ్‌మన్ గిల్, రవీంద్ర జడేజా, జస్‌ప్రీత్ బుమ్రా ప్రదర్శన చాలా అద్భుతంగా ఉంది. అయితే టీమిండియా మాజీ క్రికెటర్ సంజయ్ మంజ్రేకర్ మాట్లాడుతూ.. ఇంగ్లండ్ జట్టు ఈ ముగ్గురితో కాదు.. మరో భారత ఆటగాడికి భయపడుతుందని అన్నారు. స్టార్ స్పోర్ట్స్‌తో సంజయ్ మంజ్రేకర్ మాట్లాడుతూ.. “పరిస్థితి ఎలా ఉన్నా రిషబ్ పంత్ తన శైలితో ఆడతాడు. అతనికి ఆ స్వేచ్ఛ ఇవ్వాలి. ఐదో స్థానంలో రిషబ్ పంత్ ప్రస్తుతం అతిపెద్ద ఆటగాడు. ప్రస్తుతం రిషబ్ పంత్ ఇంగ్లండ్ జట్టుకు కూడా భయం కలిగించే ఆటగాడు. మరోవైపు బ్యాటర్లు మంచి ప్రదర్శన చేయాలి. యశస్వి జైస్వాల్ తన ఫామ్‌ను సద్వినియోగం చేసుకోవాలి. గత మ్యాచ్‌లో ఎలా ఔటయ్యాడో ఆలోచించాలి?” అని సంజయ్ మంజ్రేకర్ అన్నారు.కెప్టెన్ శుభ్‌మన్ గిల్ గురించి సంజయ్ మంజ్రేకర్ మాట్లాడుతూ.. “శుభ్‌మన్ గిల్ పాత్ర కూడా చాలా ముఖ్యమైనది. లార్డ్స్‌లో గిల్ విఫలమైనప్పటికీ టీమిండియా బ్యాటింగ్ బాగానే ఉంది. టీమిండియా బ్యాటింగ్ పూర్తిగా శుభ్‌మన్ గిల్‌పై ఆధారపడకపోవడం మంచి విషయం.” అని ఆయన అన్నారు.ఈ టెస్ట్ సిరీస్‌లో రిషబ్ పంత్ మంచి ఫామ్‌లో కనిపిస్తున్నాడు. ఇప్పటివరకు 6 ఇన్నింగ్స్‌లలో రిషబ్ పంత్ బ్యాట్ నుంచి 425 పరుగులు వచ్చాయి. లార్డ్స్ టెస్ట్ మొదటి ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్ చేస్తూ రిషబ్ పంత్ 74 పరుగులు చేశాడు. అయితే రెండో ఇన్నింగ్స్‌లో రిషబ్ పంత్ త్వరగా ఔటయ్యాడు. మొదటి ఇన్నింగ్స్‌లో వికెట్ కీపింగ్ చేస్తున్నప్పుడు రిషబ్ పంత్ వేలికి గాయం అయింది. రెండో ఇన్నింగ్స్‌లో రిషబ్ పంత్ వికెట్ కీలకమని ఇంగ్లండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ కూడా పేర్కొన్నాడు. రిషబ్ పంత్‌కు మ్యాచ్ గమనాన్ని ఎప్పుడైనా మార్చగల సామర్థ్యం ఉంది. మొదటి టెస్ట్ మ్యాచ్‌లో రిషబ్ పంత్ బ్యాట్ నుంచి అద్భుతమైన సెంచరీ వచ్చింది. ఈ కీలక మ్యాచ్‌కు ముందు రిషబ్ పంత్ పూర్తిగా ఫిట్‌గా ఉండాలని టీమిండియా, అభిమానులు కోరుకుంటున్నారు. ఈ కీలక మ్యాచ్‌లో రిషబ్ పంత్ ఆడటం చాలా అవసరం, ఎందుకంటే నాలుగో టెస్ట్ మ్యాచ్‌ను గెలిచి టీమిండియా సిరీస్‌ను 2-2తో సమం చేయాలని చూస్తోంది.

## సొంతగడ్డపై అదరగొట్టిన బంగ్లాదేశ్

### 7 వికెట్ల తేడాతో పాకిస్థాన్‌ను మట్టికరిపించిన బంగ్లాదేశ్

సొంతగడ్డపై బంగ్లాదేశ్ అదరగొట్టింది. ఇటీవల శ్రీలంకతో టీ20 సిరీస్ నెగ్గిన బంగ్లా తాజాగా పాకిస్థాన్?తో సిరీస్‌ను కూడా ఘనంగా ఆరంభించింది. మూడు టీ20ల సిరీస్?లో భాగంగా జరిగిన తొలి మ్యాచ్?లో బంగ్లాదేశ్ 7 వికెట్ల తేడాతో పాకిస్థాన్?ను మట్టికరిపించింది. దీంతో బంగ్లాదేశ్ సిరీస్?లో లీడ్?లోకి దుసుకెళ్లగా, పాకిస్థాన్ ఖాతాలో అత్యంత చెత్త రికార్డు చేరింది.ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్ 19.3 ఓవర్లలో 109 పరుగులకే ఆలౌటైంది. బంగ్లా బౌలర్ల దెబ్బకు పాక్ బ్యాటర్లు విలవిల్లాడారు. ఓపెనర్ ఫకర్ జమాన్ (44 పరుగులు) టాప్ స్కోరర్. ఈ మ్యాచ్?లో పాకిస్థాన్?లో ముగ్గురు బ్యాటర్లే రెండంకెల స్కోర్ సాధించారు. మిగతా ప్లేయర్లంతా సింగిల్ డిజిట్ స్కోరుకే పరిమితమయ్యారు. ఈ క్రమంలోనే పాక్ చెత్త రికార్డు నమోదు చేసింది. టీ20 చరిత్రలో తొలిసారి బంగ్లాదేశ్ చేతిలో ఆలౌట్ అయ్యింది.గతంలో పాకిస్థాన్- బంగ్లాదేశ్ ఈ మ్యాచ్ కాకుండా 22సార్లు టీ20 ఫార్మాట్?లో తలపడ్డాయి. ఇందులో అత్యధికంగా పాక్ 19సార్లు నెగ్గగా, బంగ్లాదేశ్ 3 మ్యాచ్?ల్లో విజయం సాధించింది. కానీ గతంలో పాక్?ను బంగ్లాదేశ్ ఎప్పుడు కూడా ఆలౌట్ చేయలేదు. పాక్ జట్టులోని పదికి పది వికెట్లు నేలకూల్చడం బంగ్లాదేశ్?కు ఇదే తొలిసారి కావడం విశేషం.మ్యాచ్ విషయానికొస్తే, ఛేదనలో బంగ్లాకు కూడా పాక్ గట్టి షాక్ ఇచ్చింది. 7 పరుగులకే రెండు కీలక వికెట్లు పడగొట్టి మ్యాచ్‌పై ఆసక్తి పెంచింది. బౌలర్ సల్మాన్ మిర్జా తంజీద్ హసన్ తమిమ్ (1), లిట్టన్ దాస్ (1)ను పెవిలియన్ పంపి పాక్?కు బ్రేక్ ఇచ్చాడు. కానీ, పర్వేజ్ హెుసన్ (56 పరుగులు), తౌహిత్ హ్రిదయ్ (36) బంగ్లాను ఆదుకున్నారు. ఈ ఇద్దరూ మూడో వికెట్‌కు 73 పరుగులు జోడించి మ్యాచ్‌ను తమవైపునుకు తిప్పుకున్నారు

12.3 ఓవర్ వద్ద హ్రిద య్ ఔటైనా, జెకర్ అలీ (15)తో కలిసి పర్వేజ్ మ్యాచ్ పూర్తి చేశాడు. 110 పరుగుల లక్ష్యాన్ని బంగ్లాదేశ్ 15.3 ఓవర్లలోనే అందుకుంది. హాఫ్ సెంచరీతో అదరగొట్టి, నాటౌట్?గా నిలిచిన పర్వేజ్ హెుసన్?కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు లభించింది. తాజా విజయంతో మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో బంగ్లా 1-0తో లీడ్‌లోకి దూసుకెళ్లింది. ఇరుజట్లు మధ్య రెండో టీ20 మ్యాచ్ మంగళవారం (జూలై 22)ఢాకా వేదికగా జరగనుంది.

## అఫ్రిది తన వంకర బుద్ధిని బయటపెట్టాడు

ప్రపంచ ఛాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్ రెండవ సీజన్ జూలై 18న ప్రారంభమైంది. ఈ ప్రపంచ ఛాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్ సిరీస్‌లో భారత్ పాకిస్తాన్ మధ్య మ్యాచ్ జూలై 20న జరగాల్సింది. కానీ ఈ ఏడాది ఏప్రిల్‌లో పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడిని దృష్టిలో ఉంచుకుని భారత ఆటగాళ్ళు ఈ మ్యాచ్ ఆడటానికి నిరాకరించారు. అంతేకాదు ఈ మ్యాచ్‌ను బహిష్కరించాలని డిసైడ్ అయ్యారు. దీంతో యాజమాన్యం భారత జట్టు ముందు తలవంచాల్సి వచ్చింది. చివరికి మ్యాచ్‌ను రద్దు చేయాల్సి వచ్చింది. ఈ మ్యాచ్ రద్దుకు ప్రధాన కారణాల్లో ఒకటి పాకిస్తాన్ క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ షాహిద్ అఫ్రిది. కొంతకాలం క్రితం అఫ్రిది సోషల్ మీడియాలో భారత్ పై విషం కక్కాడు. ఈ ఛాంపియన్ జట్టులో అఫ్రిది కూడా ఉన్నారు. అయితే ఈ మ్యాచ్ రద్దైన తర్వాత మరోసారి స్పందించారు అఫ్రిది. భారత్, పాకిస్తాన్ మధ్య జరగనున్న ఈ మ్యాచ్ గురించి షాహిద్ విషం కక్కాడు. ఈ మ్యాచ్ రద్దుతో భారత జట్టులోని చాలా మంది ఆటగాళ్లు కూడా నిరాశ చెందారని, జట్టులోని ఒక ఆటగాడి కారణంగా వారు ఈ నిర్ణయం తీసుకున్నారంటూ ఆరోపణలు చేశారు. విలేకరుల సమావేశంలో భారత జట్టు కూడా ఈ మ్యాచ్ ఆడలేకపోవడం పట్ల నిరాశ చెందిందని.. దీనికి భారత మాజీ ఓపెనర్ శిఖర్ ధావన్ కారణమంటూ అఫ్రిది వ్యాఖ్యలు చేశారు. ఈ లీగ్‌లో పాకిస్థాన్‌తో జరిగే మ్యాచ్‌లో తాను పాల్గొనబోనని శిఖర్ జూలై 11న బహిరంగంగా ప్రకటించిన సంగతి తెలిసిందే. షాహిద్ అఫ్రిది ధావన్‌ను కుళ్ళిన గుడ్డు అంటూ పిలిచాడు. అతను టీం ఇండియా ఆటగాళ్లను చెడగొట్టాడని కూడా అఫ్రిది ఆరోపించాడు. “క్రీడలు దేశాలను దగ్గర చేస్తాయి. మీరు క్రీడలలోకి రాజకీయాలను తీసుకువస్తే, మీరు ఎలా ముందుకు వెళతారు” అంటూ ప్రశ్నించారు. సంభాషణ లేకుండా ఏదీ సరైనది కాదని, విషయాలను సరిదిద్దడానికి ఇటువంటి మ్యాచ్‌లు నిర్వహిస్తాయని అన్నారు. కానీ ప్రతి అంశాన్ని పాడు చేసే విధంగా మాట్లాడకూడదు. ఇంతటితో అఫ్రిది ఊరుకోలేదు.. అగ్నికి ఆజ్యం పోస్తూ ధావన్ తన దేశానికి ఇబ్బంది కలిగించే వ్యక్తి అంటూ సంచలన ఆరోపణలు చేశాడు. భారత జట్టు ఆడాల్సిన అవసరం లేకపోతే వారు ఇక్కడికి ఎందుకు వచ్చారు. వారు ఇంట్లోనే ఉండి ఉండాలి కదా అంటూ ప్రశ్నించారు. చివరగా అఫ్రిది మాట్లాడుతూ.. దాదాపు అందరు భారత ఆటగాళ్లు మ్యాచ్ కు ముందు శిక్షణ పొందారని అన్నారు. కేవలం ఒకే ఒక్క ఆటగాడి కారణంగానే వారు మ్యాచ్ నుంచి వైదొలిగారని నేను భావిస్తున్నాను. దీనిపై భారత జట్టు కూడా చాలా కోపంగా ఉంది. వారందరూ ఇక్కడ ఆడటానికి వచ్చారు. మీరు దేశానికి మంచి రాయబారిగా ఉండాలని.. ఇబ్బందికి కారణం కాకూడదని నేను మీకు చెప్తున్నాను అంటూ చెప్పుకొచ్చాడు అఫ్రిది.



ప్రభాత
# నేటి సాక్షి
TGTEL/25/A0100 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..





## పెద్ది మూవీ కోసం రామ్ చరణ్ కసరత్తులు

రామ్‌చరణ్ హీరోగా బుచ్చిబాబు దర్శకత్వంలో రూపొందుతోన్న చిత్రం 'పెద్ది' సినిమా కోసం అభిమానులతో పాటు సినీ ప్రియులంతా ఎదురుచూస్తున్నారు. ఇందులో చరణ్ డిఫరెంట్ లుక్‌లో కనిపించనున్నారు. ఇప్పటికే రిలీజైన పోస్టర్స్ అందరినీ ఆకట్టుకున్నాయి. తాజాగా ఈ సినిమా కోసం తాను వర్క్‌వుట్స్ చేస్తున్నట్లు- తెలుపుతూ రామ్ చరణ్ ఓ ఫొటో షేర్ చేశారు. ప్రస్తుతం అది వైరల్ అవుతోంది. జిమ్‌లో వర్క్‌వుట్స్ చేస్తోన్న ఫొటోను షేర్ చేసిన ఆయన ..'పెద్ది కోసం మారుతున్నాను ఇలా.. దృఢమైన సంకల్పం.. గొప్ప ఆనందం' అనే క్యాప్షన్ పెట్టారు. దీంతో ఆయన న్యూలుక్ ఫొటోను అభిమానులు షేర్ చేస్తున్నారు. ఇప్పటికే ఈ 'పెద్ది' గ్లింప్స్‌లోని కొన్ని సన్నివేశాలతోనే పాన్ ఇండియా స్థాయిలో సినిమాపై ప్రత్యేకమైన ఉత్సుకతని రేకెత్తించింది చిత్రబృందం. అందుకు దీటుగానే బుచ్చిబాబు సినిమాని రూపొందిస్తున్నారు. తాజాగా చెర్రీ లుక్‌తో ఆ అంచనాలు మరింత పెరిగాయి.



## డేంజర్‌లో శ్రీలీల కెరీర్..?

ధమాకా బ్యూటీ శ్రీలీల కెరీర్ డేంజర్ జోన్ లో ఉందా అంటే అవుననే చెప్పాలి. ఎందుకంటే శ్రీలీల సినిమాలు మొదలో సక్సెస్ అందుకున్నాయి కానీ రాను రాను ఆమె సినిమాలు బాక్సాఫీస్ దగ్గర మంచి ఫలితాలు ఇవ్వట్లేదు. తన డాన్స్ ఎనర్జీతో మెప్పిస్తున్నా కూడా ఎందుకో శ్రీలీల సినిమాలు సూపర్ హిట్ అవ్వట్లేదు. శ్రీలీల రీసెంట్ గా జూనియర్ సినిమాతో వచ్చింది. ఆ సినిమాలో కిరీటికి జతగా నటించింది శ్రీలీల. వైరల్ వయ్యారి సాంగ్ తో జూనియర్ సినిమా చూసేందుకు బజ్ తెచ్చినా కూడా సినిమా మాత్రం మొదటి షో నుంచే రొటీన్ సినిమా అనే టాక్ తెచ్చుకుంది. ఐతే ఈ సినిమాలో శ్రీలీల రోల్ కేవలం డాన్స్ ల వరకే అనేలా ఉంది. శ్రీలీల సినిమాలో ఉంటే సాంగ్స్ సూపర్ హిట్.. డాన్స్ లు దద్దరిల్లిపోతాయి. కానీ సినిమాల్లో మాత్రం అంత స్టఫ్ ఉండట్లేదు. గుంటూరు కారం సినిమా తర్వాత శ్రీలీల పెద్దగా సినిమా ఆఫర్లు అందుకోలేదు. వరుస ఫ్లాపులు ఆమె కెరీర్ ని రిస్క్ లో పడేస్తున్నాయి. కేవలం డాన్స్ లు, సినిమాకు ఉపయోగపడని సీన్స్ ఉన్నంత మాత్రాన హీరోయిన్ కి క్రేజ్ వస్తుందని చెప్పడం కష్టం. మరి శ్రీలీల ఎందుకు స్టోరీ సెలక్షన్ లో అంత తొందరపడుతుందని అనుకుంటున్నారు. కేవలం రెమ్యునరేషన్ ల కోసమే అయితే ఇలానే కెరీర్ మూడు నాళ్ల ముచ్చట అవుతుంది. అలా కాకుండా కాస్త కథాబలం ఉన్న సినిమాలు, పాత్రలు చేస్తేనే శ్రీలీల కొన్నాళ్లు సినిమాలు చేయగలుగుతుంది. జూనియర్ శ్రీలీల ఫాలోవర్స్ ని కూడా డిజప్పాయింట్ చేసింది. ఇక అమ్మడు ప్రస్తుతం మాస్ మహారాజ్ తో మాస్ జాతర సినిమా చేస్తుంది. ఆ సినిమాతో అయినా హిట్ కొడుతుందేమో చూడాలి. ఇదే కాదు శ్రీలీల పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ఉస్తాద్ భగత్ సింగ్ సినిమాలో కూడా నటిస్తుంది. హరీష్ శంకర్ డైరెక్షన్ లో వస్తున్న ఉస్తాద్ భగత్ సింగ్ సినిమా పై కూడా భారీ అంచనాలు ఉన్నాయి. అది ఎలాగు పవర్ స్టార్ సినిమా కాబట్టి దాని గురించి ఆలోచించాల్సిన అవసరం లేదు. శ్రీలీలను మళ్లీ సరైన ట్రాక్ లో పెట్టే బాధ్యత రవితేజ, పవన్ కళ్యాణ్ సినిమాలు తీసుకున్నాయి. ఆ రెండు సినిమాలు సక్సెస్ అయితే మళ్లీ శ్రీలీల తెలుగులో దూకుడు పెంచే అవకాశం ఉంటుంది.

## ఆలియా ఇంతకుముందు ఎన్నడూ లేనంతగా!



కొత్త కుర్రాడు అహాన్ పాండే -కొత్తమ్మాయి అనీత్ పద్దా జంటగా నటించిన -సైయ్యారా- ఈ ఏడాది బెస్ట్ ఓపెనర్ గా రికార్డులు సృష్టించిన సంగతి తెలిసిందే. ఈ సినిమాపై సెలబ్రిటీలు ప్రశంసలు కురిపించారు. ఈ అద్భుత ప్రేమకథా చిత్రానికి మోహిత్ సూరి దర్శకత్వం వహించారు. ఆషికీ 2, ఏక్ విలన్ తర్వాత మోహిత్ కెరీర్ బెస్ట్ హిట్ చిత్రంగా ఇది నిలిచింది. సయ్యారాపై ఇంతకు ముందు టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబు ప్రశంసలు కురిపించారు. ఈ సినిమాలో నటించిన డెబ్యూ నటులను, మోహిత్ సూరిని ఆయన ప్రశంసించారు. ఈ సినిమా చూసిన తర్వాత అగ్ర కథానాయిక అలియా భట్ తన ఇన్‌స్టాలో ఒక నోట్ రాసింది. అహాన్ - అనీత్ నటనపై అలియా ప్రశంసల వర్షం కురిపించింది. "ఇద్దరు అందమైన తారలు పుట్టారు. నేను చివరిసారిగా ఇద్దరు నటులను ఇంత విస్మయంతో ఎప్పుడు చూశానో గుర్తు లేదు. నా కళ్లలో నక్షత్రాలతో.. మీ కళ్లలోని నక్షత్రాలను చూస్తున్నాను. మీరిద్దరూ ఇంత గొప్ప వ్యక్తిత్వంతో.. ఇంత నిజాయితీతో ప్రకాశిస్తున్నారు.. నేను మిమ్మల్ని మళ్ళీ మళ్ళీ చూడగలను. నిజాయితీగా చెప్పాలంటే.. నేను మళ్లీ ఈ సినిమా చూస్తాను!" అంటూ ఆలియా వ్యాఖ్యానించింది. ఈ సినిమాను తెరకెక్కించిన మోహిత్ సూరి పైనా ఆలియా ప్రశంసలు కురిపించింది. ఎంతటి గొప్ప అనుభూతి..ఎంతటి అద్భుత సంగీతం! సినిమాలు మాత్రమే మీకు ఇలాంటి అనుభూతినిస్తాయి. సైయారా హృదయంతో, ఆత్మతో నిండి ఉంది. మీతో ఎప్పటికీ నిలిచి ఉంటుంది. అందమైన సృష్టికి అభినందనలు. ఇది కేవలం సినిమా కాదు.. అంటూ ప్రశంసల వర్షం కురిపించింది ఆలియా.

## లక్కీ భాస్కర్ అనుకున్న విజయం సాధించలేదు

### నిర్మాత నాగవంశీ వెల్లడి

విజయ్ దేవరకొండ ప్రధాన పాత్రలో నటించిన 'కింగ్‌డమ్' సినిమా జూలై 31న విడుదల కానుంది. ఈ చిత్రాన్ని గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మించారు. ప్రస్తుతం ప్రమోషన్లలో బిజీగా ఉన్న నిర్మాత నాగవంశీ, తాజాగా ఓ ఇంటర్వ్యూలో తన గత చిత్రాల ఫ్లాప్‌ల గురించి ఓపెన్ అయ్యారు. నాగ వంశీ మాట్లాడుతూ.. ' 'లక్కీ భాస్కర్' సినిమాకు నేను ఊహించినంత వసూళ్లు రాలేదు. అలాగే 'గుంటూరు కారం'పై వచ్చిన ట్రోలింగ్ నాకు ఇంకా అర్థం కావడం లేదు. కానీ నేను తెలిసి చేసిన తప్పు 'రణరంగం'. శర్వానంద్ లవర్ బాయ్ ఇమేజ్ ఉన్న సమయంలో వయసున్న పాత్ర చేయించడం అంత మంచిదేం కాదు అని బాబాయ్ గారు హెచ్చరించారు. అయినా మేము కొత్తగా ప్రయత్నించాలనుకున్నాం. అది వర్కౌట్ కాలేదు. కానీ అది పూర్తిగా ఫెయిల్ అయింది. బహుశా ఆ పాత్రను రవితేజ వంటి వాళ్లు చేసిన, హిట్ అయ్యేదేమో. అలాగే 'ఆదికేశవ' సినిమా విషయంలో కూడా పెద్ద తప్పు చేశా. రిపేర్ చేయాలని ప్రయత్నించిన కుదర్లేదు. ఈ రెండు సినిమాలు నా కెరీర్‌లో చాలా ఖరీదైన తప్పులుగా మిగిలిపోయాయి' అని ఆయన గుర్తు చేసుకున్నారు. తన తప్పులను నిస్సందేహంగా అంగీకరించి, తద్వారా భవిష్యత్తులో మంచి నిర్ణయాలు తీసుకోవాలన్న ప్రయత్నం చేస్తున్న నాగవంశీ మాటలు ఇప్పుడు ఇండస్ట్రీలో చర్చనీయాంశంగా మారాయి. అభిమానులు, సినీ వర్గాలు ఆయన నిజాయతీని మెచ్చుకుంటున్నారు.



## వీరమల్లు మూవీ కోసం చాలా కష్టపడ్డాం

పవన్‌కల్యాణ్ కథానాయకుడిగా నటిస్తున్న పీరియాడిక్ యాక్షన్ ఫిల్మ్ 'హరి హర వీరమల్లు' మూవీ జులై 24న పాన్‌ఇండియా స్థాయిలో విడుదల కానుంది. ఈసందర్భంగా టీమ్ స్పెషల్ ప్రెస్‌మీట్ నిర్వహించింది. ఇందులో పవన్ కల్యాణ్ పాల్గొన్నారు. పోడియం లేకుండా మాట్లాడటం కష్టంగా ఉందని నవ్వుతూ పవన్ తన స్పీచ్‌ను ప్రారంభించారు. నా జీవితంలో సినిమాపరంగా మీడియాతో మాట్లాడడం ఇదే తొలిసారి. సినిమాను ఎలా ప్రమోట్ చేసుకోవాలో నాకు తెలియదు. దీనికోసం ఇంత కష్టపడ్డాం అని చెప్పడం నాకు మొహమాటంగా ఉంటుంది. నేను ఇండస్ట్రీక్రి వచ్చిన కొత్తలో నా ఫొటోలు కూడా పేపర్లో వేయలేదు. దీంతో పబ్లిసిటీ లేకుండానే నా సినిమాలు రిలీజ్ అయ్యాయి. సినిమా గురించి నాకు ఏం మాట్లాడాలో తెలియదు. . సినిమాను తెరకెక్కించాలంటే ఎన్నో యుద్ధాలు చేయాలి. మన చిత్ర పరిశ్రమని పాన్‌ఇండియా స్థాయికి తీసుకువెళ్లిన వ్యక్తి రత్నం. ఈ సినిమా చాలా ఒడుదొడుకులు ఎదుర్కొంది. నేను పాలిటిక్స్‌కు వెళ్లిపోయిన తర్వాత సినిమాకు -టైం ఇవ్వలేకపోయాను. అయినప్పటికీ నా బెస్ట్ ఇచ్చాను. గతంలో నేను నేర్చుకున్న మార్షల్‌ఆర్ట్స్ ఈ సినిమాకు ఎంతో పనికి వచ్చిందని పవన్ వివరించారు. ఈ సినిమాకు క్లైమాక్స్ ఆయువుపట్టు-. కోహినూర్ వజ్రం చుట్టూ కథ తిరుగుతుంది.



క్రిష్ చాలా మంచి కాన్సెప్ట్‌తో ముందుకు వచ్చారు. ఆయనకు మా టీమ్ అందరి తరపున కృతజ్ఞతలు. ఒక్కోసారి ఇండస్ట్రీ చాలా కఠినంగా ఉంటుంది. రత్నం ఎంతో ముందుచూపు ఉన్న నిర్మాత. ఆయన ఈ సినిమా కోసం ఎంతో నలిగిపోయారు. ఈ సినిమా పూర్తవుతుందా, లేదా? అని అనుకున్నప్పుడు దీనికి కీరవాణి ప్రాణం పోశారు. ఒక్కోసారి డబ్బులు, సక్సెస్ కోసం కాదు ఇండస్ట్రీ బాగుకోరే వ్యక్తుల వెంట నిలవడం ఎంతో ముఖ్యం.

అందుకే ప్రత్యర్థులు తిడుతున్నా ఈ మీటింగ్‌కు వచ్చాను. ఫిల్మ్‌డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కు ఛైర్మన్‌గా రత్నం పేరును ప్రతిపాదించాను. నాకు సినిమా అన్నం పెట్టింది. సినిమా అంటే నాకు ప్రాణవాయువుతో సమానం అని పవన్ తెలిపారు. మన ప్రభుత్వం చిత్రపరిశ్రమను ఎంతో ఆదరిస్తోంది. అందుకే ఈ సినిమా ప్రచారంలో భాగం కావాలని వచ్చాను. చిరంజీవి కుమారుడైనా, తమ్ముడైనా ఎవరైనా టాలెంట్ లేకపోతే నిలబడలేరు. రేపు నా కుమారుడైనా అంతే. ఇక్కడ ప్రతిభే ముఖ్యం అని పవన్ పేర్కొన్నారు. ఈ సినిమా కోసం తెల్లవారుజామున 2 గంటలకు లేచి కష్టపడేవాడిని. జ్యోతికృష్ణ ఎంతో సత్తా ఉన్న దర్శకుడు. ఈ సినిమా ఫలితం పూర్తిగా ప్రజల చేతిలో ఉంటుంది. మిగతా వారితో పోలిస్తే నేను కొన్ని పనులు చేయలేను. సుస్వాగతం సినిమాలో బస్సు మీద ఎక్కి డ్యాన్స్ చేయమన్నారు. నేను చేయలేక చచ్చిపోయా. యాక్షన్ సీక్వెన్స్ కూడా మార్షల్ ఆర్ట్స్ చేశా కాబట్టి అవగాహన ఉంది. టాలీవుడ్, బాలీవుడ్, కోలీవుడ్ అని వేరు చేయడం నాకు నచ్చదని పవన్ అన్నారు. ఈ సినిమాలో 20 నిమిషాల ఫైట్ సన్నివేశానికి పవన్‌కల్యాణ్ కొరియోగ్రఫీ చేశారని దర్శకుడు జ్యోతికృష్ణ చెప్పారు. పవన్‌తో నటించే అవకాశం రావడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు- నటి నిధి అగర్వాల్ అన్నారు.

## 50లో 20 ఎలా పాజిబుల్ మలైకా మ్యామ్?

బికినీ బీచ్ విహార యాత్రలతో తన ఇన్ స్టా అభిమానులకు ట్రీట్ ఇవ్వడంలో మలైకా ఎప్పుడూ వెనకాడదు. ఇటీవల కొంత కాలంగా టస్కానీ యాత్ర నుంచి రకరకాల ఫోటోషూట్లను మలైకా షేర్ చేయగా అవన్నీ వైరల్ గా మారాయి. ఇప్పటికీ మలైకా అరోరా టస్కానీ డైరీస్ నుంచి చిల్లింగ్ ఫోటోషూట్లు వెబ్ ని ముంచెత్తుతున్నాయి. మల్లా చిల్ వైబ్స్ చూసి అభిమానులు ఆశ్చర్యపోతున్నారు. మలైకా అరోరా కొద్దిరోజులుగా తన కుమారుడు అర్హాన్ ఖాన్‌తో కలిసి టస్కానీ బీచ్ లలో సెలవులను గడుపుతోంది. వెకేషన్ లో ఆస్వాధనకు ఉన్న ఏ ఒక్క అవకాశాన్ని విడిచిపెట్టడం లేదు. కుమారుడు అర్హాన్ తో కలిసి ఉన్న కొన్ని ఫోటోలను షేర్ చేసిన 51 ఏళ్ల మలైకా.. వాటితో పాటు వరుసగా బికినీ, స్విమ్ సూట్లలో ఉన్న ఫోటోషూట్లను కూడా షేర్ చేస్తుంటే అవన్నీ వెబ్ లో సునామీ సృష్టిస్తున్నాయి.

51 వయసులో ఇంతటి అందం, వేడి ఎలా సాధ్యం మ్యాడమ్ ? యాభైలో ఇరవై చూపిస్తున్నారు! అంటూ అభిమానులు ఈ ఫోటోషూట్లపై కామెంట్ చేస్తున్నారు. తాజాగా మలైకా ఓ యూనిక్ ఫోటోషూట్ ని షేర్ చేసింది. ఈసారి పింక్ బికినీలో దుమారం రేపింది. మలైకా టూపీస్ బికినీ స్పెషల్ గా ఎలివేట్ అవ్వడంతో ఇది క్షణాల్లో వెబ్ లో వైరల్ గా మారింది. అందమైన బీచ్ రిసార్ట్, చుట్టూ బులుగు సముద్రం, అక్కడ మలైకా రకరకాల భంగిమల్లో ఫోజులిచ్చింది. ప్రస్తుతం ఈ ఫోటోషూట్ యూత్‌లో దుమారం రేపుతోంది. టస్కానీ టూర్ ముగించాక తిరిగి మలైకా తన రియాలిటీ షో వ్యవహారలతో బిజీ అవుతుంది.



Printed, Published and Owned by **SHAIK FAREED,** and Printed at Sunday Printing Press, 3-4297, SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006. and Published from 6-1-303, SIDDIPET, TELANGANA - 505528, Telangana State. Editor: **SHAIK FAREED. RNI NO : TGTEL/25/A0100** Email: netisakshinews@gmail.com. Phone No: 9119949944, 966605221

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
సోమవారం
22 జూలై 2025


# 22న ధన్వాడకు పేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి రాక

**మరికల్,ధన్వాడ లో ధన్వాడలో రేషన్ కార్డులు మంజూరైన లబ్ధిదారులకు పత్రాల పంపిణీ**

**నేటి సాక్షి,నారాయణపేట, జులై 21, ( ఇమామ్ సాబ్) :** నారాయణపేట జిల్లాలోని ధన్వాడ మండల కేంద్రంలో మంగళవారం ఉదయం 10 గంటలకు రేషన్ కార్డులు మంజూరైన లబ్ధిదారులకు పత్రాలను పేట ఎమ్మెల్యే చిట్టెం పరిణికా రెడ్డి ఆధ్వర్యంలో అందజేయడం జరుగుతుందని పేట జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్ సూర్య మోహన్ రెడ్డి, ధన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కావలి నరహరి అన్నారు. సోమవారం ధన్వాడ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల పట్ల గత ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి అవలంబించి పదేళ్ల లో పట్టుమని పది రేషన్ కార్డులు కూడా మంజూరి చేయలేదు. మన ప్రజా పాలన లో మన మండలం లోని ప్రతి నిరుపేదకు రేషన్ బియ్యం అందేందుకు అర్హులందరికి రేషన్ కార్డు లు వచ్చేలా మన మండలం పై ప్రత్యేక శ్రద్ధ చూపించి ఎక్కువ మొత్తం లో రేషన్ కార్డులు మంజూరి చేయించిన



ఘనత మన ధన్వాడ ఆడబిడ్డ మన గౌరవ శాసనసభ్యురాలి గారిది కావున రేపు అనగా .22.న మంగళవారం ఉదయం 09.30 గంటలకు స్థానిక ధన్వాడ రాఘవేంద్ర ఫంక్షన్ హాల్ యందు మన మండలానికి చెందిన కొత్త రేషన్ కార్డులు మంజూరి అయిన లబ్ధిదారులకు మంజూరి పత్రాల పంపిణీ మన ఇంటి ఆడపడుచు శాసన సభ్యురాలు డాక్టర్.చిట్టెం.పర్ణికారెడ్డి గారి స్వ హస్తాలతో పంపిణీ కార్యక్రమము నిర్వహించడం జరుగుతుందన్నారు..కావున మీ మీగ్రామాల లబ్దిదారులను మీరు స్వయంగా తీసుకువచ్చి వారికి మంజూరి పత్రాలు ఇచ్చే సమయంలో మీరు దగ్గరుండి ఇప్పించగలరని మనవి.కాంగ్రెస్ పార్టీ సోదరులందరు ఇట్టి కార్యక్రమమనకు హాజరుకాగలరని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు పేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి, కుంభం శివకుమార్ రెడ్డి రేషన్ కార్డుల మంజూరి పత్రాలను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు హరీష్ కుమార్, సీమ గోపాల్, రామకృష్ణారెడ్డి,ఎల్ రాములు నాగరాజు, బొంత మొగులయ్య, రామకృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

# టైటాన్ షో రూం ప్రారంభించిన మంత్రి

**టైటాన్ షో రూం ప్రారంభించిన మంత్రి బిసి జనార్ధన్ రెడ్డి, ఎమ్మెల్యే ఆరణి**

**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) తిరుపతి :** ఎఐఆర్ బై పాస్ రోడ్డులో సోమవారం ఉదయం టైటాన్ షో రూంను రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి బిసి జనార్ధన్ రెడ్డి, ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ప్రారంభించారు. టైటాన్ కంపెనీ వాచ్ లతో పాటు ప్రసిద్ధి చెందిన ఇంటర్నేషనల్ బ్రాండ్స్ వాచ్ లు షో రూంలో లంభించనున్నాయి. ఆయా బ్రాండ్స్, వాటి నాణ్యత వివరాలను షో రూం యజమాని ప్రభాకర్ మంత్రి బిసి జనార్ధన్ రెడ్డి, ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులకు వివరించారు. పుణ్యక్షేత్రమైన తిరుపతిలో టైటాన్ షో రూం ప్రారంభించడం సంతోషంగా ఉందని మంత్రి బిసి జనార్ధన్ రెడ్డి తెలిపారు. సెల్ ఫోన్ లు ఉన్నా వాచ్ లకు ఎప్పటికి ప్రాధాన్యత ఉంటుందని ఆయన చెప్పారు. టూరిజం కేంద్రంగాను అభివృద్ధి చెందుతున్న తిరుపతికి శ్రీవారి దర్శనార్థం వచ్చే భక్తులు తమ గుర్తుగా ప్రముఖ బ్రాండ్స్ వాచ్ లను కొనే అవకాశం ఉందని ఆయన




తెలిపారు. చెన్నై, హైదరాబాద్, ముంబైల కే పరిమితమైన బ్రాండ్స్ ను తిరుపతిలో అందుబాటులోకి షో రూం యజమాని ప్రభాకర్ తేవడాన్ని అభినందిస్తున్నట్లు ఆయన చెప్పారు. తిరుపతిలో అతి పెద్ద టైటాన్ షో రూం అందుబాటులోకి రావడం సంతోషంగా ఉందని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. ప్రపంచ ప్రఖ్యాత బ్రాండ్స్ తిరుపతిలో అందేబాటులోకి తెచ్చిన ప్రభాకర్ ను ఆయన అభినందించారు. టైటాన్ షో రూం దినదినం అభివృద్ధి చెంది రాయలసీమలో మరిన్ని బ్రాంచ్ లతో విస్తరించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టైటాన్ కంపెనీ సౌత్ హెడ్ అజయ్ దివ్వేది, ఏపి హెడ్ అజయ్ మౌర్య. ఏబిఎం ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# ఏపీఎండీసీ ద్వారా అప్పులు ప్రమాద ఘంటికలు

**పార్లమెంటు వేదికగా కేంద్ర ప్రభుత్వం దృష్టికి రాజ్యాంగ, ఆర్థిక ఉల్లంఘనలు- తిరుపతి ఎంపీ గురుమూర్తి**

**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థ అయిన ఆంధ్రప్రదేశ్ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఏపిఎండిసి), రూ.9 వేల కోట్ల విలువైన నాన్-కన్వర్టబుల్ డిబెంచర్లు జారీ చేసింది. ఈ డిబెంచర్లకు సంబంధించి, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రత్యక్ష డెబిట్ ఆదేశం ద్వారా ఒక ప్రైవేట్ డిబెంచర్ ట్రస్టీకి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఖజానా నుండి నేరుగా నిధులను తీసుకునే అధికారం కల్పించబడిందని తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి ప్రత్యేక అధికరణ 377 ద్వారా కేంద్రం దృష్టికి తీసుకెళ్లారు. ఈ అంశం పలు ప్రశ్నలను లేవనెత్తుతోందని, రాష్ట్ర ఖజానా నుండి నిధులను ఉపసంహరించుకోవడానికి శాసనసభ ఆమోదం తప్పనిసరి అని నిర్దేశించే రాజ్యాంగంలోని ఆర్టికల్ 203, 204 లను ఈ ఆదేశం బైపాస్ చేస్తుందని కేంద్ర ప్రభుత్వం అంగీకరిస్తుందా అని ప్రశ్నించారు. అలాగే, ఈ డిబెంచర్ల ద్వారా వచ్చిన నిధులు మైనింగ్ లీజులకు ప్రతిఫలంగా రాష్ట్ర ప్రభుత్వానికి తిరిగి మళ్లించబడుతున్నాయి, ఇది వాస్తవానికి రాష్ట్ర ప్రభుత్వం అప్పు చేయడంతో సమానమన్నారు. కేంద్ర ప్రభుత్వం ముందస్తు అనుమతి లేకుండా రాష్ట్రాలు అప్పు చేయకూడదని నిర్దేశించే ఆర్టికల్ 293(3) నియమావళిని ఉల్లంఘించడం కాదా అని కూడా ప్రశ్నించారు. రాజ్యాంగంలోని ఆర్టికల్స్ 203, 204, 293(3)ల నియమావళిని పరిరక్షించేందుకు కేంద్ర ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకోవాలని తిరుపతి ఎంపీ గురుమూర్తి డిమాండ్ చేసారు.




# రైతు బిడ్డగా, రైతుల కష్టాలు తెలిసిన జేజమ్మ

- **ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాకి కేంద్రం నుండి రూ,100 కోట్ల రూపాయలు మంజూరు చేయించిన జేజమ్మ**

**నేటి సాక్షి నారాయణపేట. జూలై 21, ( ఇమామ్ సాబ్) :** ఉమ్మడి జిల్లాకు కేంద్రం నుంచి రూ.100 కోట్లసాయం తీసుక రావడంలో కీలక పాత్ర పోషించిన మహబూబ్నగర్ పార్లమెంట్ సభ్యురాలు, తెలంగాణ ఎస్ ఎఫ్ సి చైర్పర్సన్ శ్రీమతి డీకే అరుణమ్మ అక్క గారికి అభినందనలను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్ల లక్ష్మికాంత్ రెడ్డి తెలిపారు. సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్ర ప్రభుత్వానికి, ప్రధాని శ్రీ నరేంద్ర మోదీగారికి మరియు డీకే అరుణమ్మ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రైతు బిడ్డగా, రైతుల కష్టాలు తెలిసిన నాయకురాలిగా కేంద్ర ప్రభుత్వం నుంచి మన ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకు 100 కోట్ల రూపాయల భారీ సాయం చేయించిన జేజమ్మకు కృతజ్ఞతలు తెలిపిన బంగ్ల లక్ష్మికాంత్ రెడ్డి, తెలిపారు.ఉమ్మడి పాలమూరు జిల్లాలోని నారాయణపేట,



మహబూబ్నగర్, నాగర్కర్నూల్ జిల్లా ప్రజలకు శుభవార్త

చెప్పిన కేంద్ర ప్రభుత్వం దేశంలో తీవ్ర వర్షాభావ పరిస్థితులున్న ప్రాంతాలపై ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక సర్వే చేయించారు. రాష్ట్రంలోనే తీవ్ర వర్సాబావ జిల్లాలుగా దేశ వ్యాప్తంగా 12 జిల్లాలు గుర్తించారు, అందులో మన తెలంగాణ లోని నారాయణపేట జిల్లా ఉండడం గర్వించ దగ్గ విషయం.రాష్ట్రంలోనే తీవ్ర వర్షాభావ పరిస్థితులున్న జిల్లాలుగా మహబూబ్ నగర్, నారాయణపేట, నాగర్ కర్నూల్ ,ఈ మూడు జిల్లాలకు కలిపి 15వ ఆర్థిక సంఘం సూచనల మేరకు జాతీయ విపత్తు నిర్వహణ కింద రూ. 100 కోట్లు విడుదల చేస్తూ కేంద్ర ప్రభుత్వంనుంచి ఉత్తర్వులు రావడంలో శ్రీమతి డీకే అరుణమ్మ గారి కృషి మరువలేనిది . ఈ రూ.100 కోట్లతో ఈమూడు జిల్లాల్లో వ్యవసాయ ఉత్పత్తి, పర్యావరణ మద్దతు, రైతుల ఆదాయ భద్రత కు వినియోగం ఈ సందర్భంగా నారాయణపేట జిల్లా ప్రజలు, రైతులందరి తరపున శ్రీమతి అరుణమ్మ అక్క గారికి ప్రత్యేక కృతజ్ఞతలు బిజెపి రాష్ట నాయకులు బంగ్ల లక్ష్మికాంత్ రెడ్డి తెలిపారు.

# డ్రగ్స్ డెవలప్మెంట్ లో క్లినికల్ ఫార్మా కాలజీ కీలకం

**నాగేశ్వర్ ఆర్ బుద్ధ**

**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) రామచంద్రాపురం** :ఔషధ అభివృద్ధిలో క్లినికల్ ఫార్మా కాలజీ పాత్ర కీలకమని బివన్ మెడిషన్స్ డైరెక్టర్ నాగేశ్వర్ ఆర్ బుద్ధ తెలిపారు సోమవారం మండలంలోని వెంకట్రామాపురం లో ఉన్న సెవెన్ హిల్స్ ఫార్మాసీ కళాశాలలో క్లినికల్ ఫార్మా కాలజీ ఇన్ డ్రగ్ డెవలప్మెంట్ అనే అంశంపై జాతీయ వర్క్ షాప్ ను ప్రారంభించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న స్విట్జర్లాండ్ కు చెందిన నాగేశ్వర్ ఆర్ బుద్ధ మాట్లాడుతూ ఔషధం శరీరంలోకి ఎలా ప్రవేశిస్తుంది ప్రవేశించిన తర్వాత దాని ప్రభావం ఎలా పనిచేస్తుందని అంచనా వేయడంలో క్లినికల్ ఫార్మా కాలజీ ప్రముఖ పాత్ర పోషిస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో కళాశాల



ప్రిన్సిపాల్ డాక్టర్ నిరంజన్ బాబు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఎన్నో ఔషధాలు ప్రీ క్లినికల్ విభాగంలో విఫమవుతున్నాయని క్లినికల్ ఫార్మకాలజీ ద్వారా క్లినికల్ దశకు ఔషధాలు చేరుకుంటాయని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో కళాశాల బోధన సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# తుడా చైర్మన్ ని కలిసిన టిటిడి కాంట్రాక్ట్ డ్రైవర్లు



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** తుడా చైర్మన్,టిటిడి ఎక్స్ అఫీషియో సభ్యులు డాలర్స్ దివాకర్ రెడ్డి గారిని టిటిడి లో పనిచేస్తున్న కాంట్రాక్టు డ్రైవర్లు మర్యాదపూర్వకంగా కలసి అభినందనలు తెలియజేశారు. టీటీడీలో ఏళ్ల తరబడి తాము డ్రైవర్ గా పని చేస్తున్నమని తెలిపారు. తమను రెగ్యులర్ చేయాలని కోర్టు తీర్పు ఉన్నప్పటికీ టిటిడి స్పందించడం లేదని వాపోయారు. తమను రెగ్యులర్ చేసే విధంగా పాలకమండలి సమావేశంలో తీర్మానం చేయాలని కోరారు. టీటీడీ అధికారులతో మాట్లాడి, పాలకమండలిలో చర్చించి న్యాయం చేస్తామని డాలర్స్ దివాకర్ రెడ్డిగారు వారికి హామీ ఇచ్చారు.

# తిరుపతి జిల్లా స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీగా వెంకట నారాయణ



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** తిరుపతి జిల్లా స్పెషల్ బ్రాంచ్ డిఎస్పీగా పదవీ బాధ్యతలు చేపట్టిన వెంకట నారాయణను ఎస్పీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందించి అభినందనలు తెలియజేసిన ప్రముఖ జ్యోతిష్యులు చక్రధర సిద్ధాంతి ఈ సందర్భంగా చక్రధర సిద్ధాంతి మాట్లాడుతూ పోలీస్ డిపార్ట్మెంట్లో ఎన్నో అత్యున్నతమైనటువంటి సేవలు అందించినటువంటి అధికారి వెంకటనారాయణని ఆయన సేవలను కొనియాడారు భవిష్యత్తులో ఇంకా ఉన్నత స్థానాలకు ఎదగాలని శ్రీ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి యొక్క దివ్య ఆశీస్సులు మెండుగా ఉండాలని ఆశీర్వదించారు. అనంతరం డిఎస్పి వెంకటనారాయణ మాట్లాడుతూ ఈ ద రోజు మీరు నన్ను కలవడం స్వామి వారి యొక్క శేష వస్త్రంతో ఆశీర్వదించడం ఎంతో సంతోషంగా ఉందని తన సంతోషాన్ని వ్యక్తపరిచారు

# పులివర్తి లక్ష్మీ భారతి గారికి ప్రముఖుల నివాళులు

**ఎమ్మెల్యే పులివర్తి నాని గారిని పరామర్శించిన పలువురు నేతలు**



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) పాకాల:** చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నానిమాతృమూర్తి, దివంగత పులివర్తి లక్ష్మి భారతి కి నివాళులర్పించేందుకు పలువురు ప్రముఖులు పాకాల మండలం, అదేనపల్లి పంచాయతీ పరిధిలోని పులివర్తివారిపల్లె గ్రామానికి విచ్చేశారు.ఈ సందర్భంగా ఫార్మర్ యూనియన్ మినిస్టర్, టీటీడీ బోర్డు మెంబర్ పనబాక లక్ష్మి,ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామ గోపాల్ రెడ్డి, శాప్ చైర్మన్ రవి నాయుడు వీరితో పాటు వివిధ ప్రాంతాల నుండి వచ్చిన నాయకులు, ప్రజా ప్రతినిధులు లక్ష్మి భారతి చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం, పులివర్తి నాని గారిని, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



# కొత్త రేషన్ కార్డులు మంజూరు

## మరికల్ మండల తాసిల్దార్ రామకోటి



**నేటి సాక్షి,నారాయణపేట, జులై 21, ( ఇమామ్ సాబ్ ):** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో కొత్తగా దరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారులకు రేషన్ కార్డులు మంజూరు అయ్యాయని మరికల్ మండల తాసిల్దార్ రామకోటి తెలిపారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొత్తగా దరఖాస్తు చేసుకున్న వారికి రాష్ట్ర ప్రభుత్వం దాదాపు మరికల్ మండలాన్ని వివిధ గ్రామాలకు 116 మంజూరు అయ్యాయని ఆయన వివరించారు. ఇట్టి రేషన్ కార్డుల మంజూరు పత్రాలను ధన్వాడ మండల కేంద్రంలోని నారాయణపేట నియోజకవర్గం ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి ఆధ్వర్యంలో లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన వివరించారు. కొత్తగా వచ్చిన రేషన్ కార్డుల లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ విలేకరుల సమావేశంలో మరికల్ మండల ఆర్ఐ సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలి

## బిసి ఫెడరేషన్ కులాల సమితి కన్వీనర్ సమ్మెట అనిల్



**నేటి సాక్షి,గన్నేరువరం, ( బుర్ర అంజయ్య గౌడ్) :** గన్నేరువరం మండల కేంద్రంలో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలని మానకొండూరు నియోజకవర్గం బిసి ఫెడరేషన్ కులాల సమితి కన్వీనర్ సమ్మెట అనిల్ తెలంగాణ ప్రభుత్వాన్ని కోరారు. ఉదయం సాయంత్రం వ్యాయామంతో ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుంది. ఓపెన్ జిమ్ ఏర్పాటు చేస్తే విద్యార్థులకు యువకులకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.

# దొడ్డ నారాయణరావు గారి సంస్మరణ సభ



**నేటి సాక్షి రిపోర్ట్ చిలుకురు :** ఈరోజు చిలుకూరు లో జరిగిన సీనియర్ కమ్యూనిస్టు నాయకుడు, స్వాతంత్ర్య సమరయోధులు కీ.శే. దొడ్డ నారాయణరావు గారి సంస్మరణ సభలో పాల్గొని కీ.శే.దొడ్డ నారాయణరావు గారితో తనకున్న అనుబంధం గురించి, పేదల పక్షాన ఆయన చేసిన పోరాటాల గురించి ప్రసంగించిన . కోదాడ. ఎమ్మెల్యే ఉత్తమ్ పదమ్మావతి గారు కూనంనేని సాంబశివరావు గారు . పల్లా వెంకటరెడ్డి ..చాడ వెంకటరెడ్డి మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి.. లక్ష్మీనారాయణ గారు . పాల్గొన్నారు.జోహార్ కామ్రేడ్ దొడ్డ నారాయణరావు గారికి

# ఘనంగా ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే జన్మదిన వేడుకలు



**నేటి సాక్షి ప్రతినిధి గద్వాల్ : ( రమేష్ ) :** కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు శ్రీ మల్లికార్జున ఖర్గే పుట్టినరోజు సందర్భంగా జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ ఆదేశానుసారం గద్వాల జిల్లా కేంద్రంలోని బృందావన్ గార్డెన్స్ లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకలలో మున్సిపల్ మాజీ చైర్మన్ బి.ఎస్.కేశవ్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ గంజిపేట్ శంకర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కటింగ్ చేసి ఖార్గే గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు..ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ నాయకత్వ విలువలలో నిలకడగా, దశాబ్దాల రాజకీయ అనుభవంతో దేశ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసిన వ్యక్తి అని గుర్తు చేశారు..ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,మాజీ కౌన్సిలర్లు, మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# జులై, 22న 'భారత జాతీయ పతాక దినోత్సవం'

- , 22న 'భారత జాతీయ పతాక దినోత్సవం' సందర్భంగా
- త్రివర్ణ పతాకం - స్ఫూర్తి ప్రతీకం:డాక్టర్ సి ఎల్ చెన్నారెడ్డి



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** 'ఏ దేశానికైనా పతాకం ఆవశ్యకం. అది స్వేచ్ఛకు చిహ్నంగా ఉండాలి." అని అన్నారు మహాత్మా గాంధీ. జాతి గౌరవాన్ని, మర్యాదల్ని, కీర్తి ప్రతిష్టల్ని చాటే నిలువెత్తు కేతనం, జాతి గుండెల్లో దాగిన ప్రేమాభిమాన పతాకం. ప్రతి భారతీ-యుడికి ప్రేరణ మూడు రంగుల జాతీయ జెండా. స్వతంత్ర భారత స్వాభిమానానికి సంకేతం, మన భారత మువ్వన్నెల పతాకం. ముచ్చటైన మూడు రంగుల జెండాను భారత రాజ్యాంగ పరిషత్ ఆమోదించిన రోజు ' భారత జాతీయ పతాక దినోత్సవం' .ఈ దినోత్సవాన్ని జూలై 22 న ప్రతి సంవత్సరం జరుపుకుంటాము. భారత జాతీయ జెండా కాలక్రమేణా పరిణామం చెంది, దాని ప్రస్తుత ఆకృతి జూలై 22, 1947 న స్వీకరించబడింది. భారత రాజ్యాంగ పరిషత్తు జాతీయ జెండాను అధికారికంగా ఆమోదించిన తేదీని స్మరిస్తూ ఈ దినోత్సవాన్ని జరుపుకోవడం ఆనవాయితీ. ఈ సందర్భంగా జాతీయ జెండా గురించి అవగాహన పెంచడం, ప్రజలలో జాతీయ గౌరవం, నూతన తరాలకు ఆత్మగౌరవాన్ని బోధించడం, భారతదేశం యొక్క అసాధారణ ఐక్యతను ప్రపంచానికి చాటి చెప్పటంలో కీలక పాత్ర పోషిస్తుంది. భారత జాతీయ త్రివర్ణ పతాక ప్రయాణం, అది ప్రేరేపించే శక్తివంతమైన విలువలకు నివాళులర్పించే ఒక స్మారక సందర్భం 'భారత జాతీయ పతాక దినోత్సవం'. ఈ రోజు త్రివర్ణ పతాక చారిత్రక నేపథ్యం మాత్రమే కాకుండా, భారతీయులందరిలో స్ఫూర్తిని పెంపొందించి, భారత దేశ ఐక్యత, గుర్తింపు కారనానికి ఈ రోజు చాలా ముఖ్యమైనది. భారత జాతీయ జెండా, అంతర్జాతీయంగా అనేక ప్రాంతాల్లో భారతదేశం గుర్తింపు పొందడానికి ఒక కీలక చిహ్నంగా నిలుస్తుంది. చట్టబద్ధంగా జెండాను గౌరవించడం, వాటి నిబంధనల గురించి అవగాహన కల్పిస్తుంది. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలకు నివాళి అర్పిస్తుంది ఈ రోజు.భారత జాతీయ జెండాను గౌరవనీయ స్వాతంత్ర్య సమరయోధుడు, పండితుడు, మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మచిలీపట్నం సమీపంలోని భట్లపెనుమర్రులో జన్మించిన పింగళి వెంకయ్య గారి విస్తృత పరిశోధనతో జెండాను రూపొందించారు. ఒక జాతికి, ఆ జాతి నిర్వహించే ఉద్యమానికి ఒక పతాకం అవసరమన్న గొప్ప వాస్తవం వెంకయ్యకు 1906 లోనే కలిగిందని చెప్పవచ్చు. ఆయన 1916 నుంచి చేసిన విశేష కృషి ఫలితంగా జాతీయ జెండా రూపకల్పనలో వివిధ దశల్లో పరిణాత్మకం చెందుతూ చివరిగా, 1947, జులై 22 న , డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ అధ్యక్షత వహించిన భారత రాజ్యాంగ పరిషత్తు, జాతీయ జెండాను ఆమోదించింది . పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ ఈ తీర్మానాన్ని ప్రతిపాదించారు, భారతదేశ జాతీయ జెండా తెలుపు మరియు ముదురు ఆకుపచ్చ రంగులలో సమాన నిష్పత్తిలో లోతైన కాషాయ త్రివర్ణ పతాకంగా ఉండాలని తీర్మానించారు. బ్రిటిష్ పాలన ముగింపును సూచిస్తూ, స్వేచ్ఛ మరియు భవిష్యత్తు శ్రేయస్సు పట్ల భారతదేశం యొక్క నిబద్ధతను ధృవీకరిస్తూ రాజ్యాంగ పరిషత్తు ఏకగ్రీవంగా తీర్మానాన్ని ఆమోదించింది. తిరంగ జెండాలో కాషాయ, తెలుపు మరియు ఆకుపచ్చ రంగుల మూడు సమాంతర చారలు ఉన్నాయి, మధ్యలో నీలిరంగు అశోక చక్రం ఉంది. ప్రతి దానికీ భారతదేశ నైతికతలో పాతుకుపోయిన అర్థం ఉంది. ఈ పరిణామం వివిధ నాయకుల సహకారాలతో గుర్తించబడింది మరియు దేశం అణచివేత నుండి సార్వభౌమాధికారం వరకు చేసిన ప్రయాణాన్ని ప్రతిబింబిస్తుంది. ప్రతి భారతీయుడికి, త్రివర్ణ పతాకం కేవలం ఒక జెండా కంటే ఎక్కువ. ఇది త్యాగం, ఐక్యత, న్యాయం మరియు ఆశ యొక్క స్వరూపం.కాషాయ రంగు ధైర్యాన్ని, నిస్వార్థతను సూచిస్తుంది, దేశంలో ధర్మం, సత్యం, త్యాగం యొక్క ప్రతీకగా నిలుస్తుంది. ఇది భారతదేశం యొక్క మౌలిక తత్వాలను, బౌద్ధికతను సూచిస్తుంది. తెలుపు రంగు శాంతి, పవిత్రత, సత్యాన్ని సూచిస్తుంది మరియు శాంతి, ఏకత్వం యొక్క ప్రతీకగా ఈ రంగు సూచిస్తుంది. అన్ని ప్రాంతాల మధ్య సమానత్వం, శాంతి కాంక్షను ప్రతిబింబిస్తుంది. ఆకుపచ్చ రంగు విశ్వాసం శ్రేయస్సును సూచిస్తుంది. పచ్చగా ఉన్న ప్రకృతి, ధరణి యొక్క ప్రతీక. దేశంలో రైతుల కృషి, గొప్పతనాన్ని సూచిస్తుంది. మధ్యలో, నీలం అశోక చక్రం, దాని 24 చువ్వలతో , ధర్మబద్ధమైన చర్య, శాశ్వత పురోగతిని, స్వావలంబన మరియు ప్రతిఘటనను సూచిస్తుంది. భారతదేశ ప్రధాన చారిత్రక మైలురాళ్లను గుర్తుచేసేందుకు ఆగస్టు 15, స్వాతంత్ర్య దినోత్సవం, జనవరి 26 గణతంత్ర దినోత్సవం నాడు జాతీయ జెండాను ఎగురవేస్తారు . ఆయా రోజుల్లో జెండా ఎగురవేయడం ద్వారా జాతీయత, ఐక్యత మరియు ప్రజాస్వామ్య విలువలను సూచిస్తుంది. భారత రాజ్యాంగంలోని 51-ప్రకరణ ప్రకారం ప్రతి భారత పౌరుడు తప్పనిసరిగా భారత రాజ్యాంగం పట్ల, రాజ్యాంగ ఆదర్శాల పట్ల, సంస్థల పట్ల, జాతీయ పతాకం, జాతీయ గీతం పట్ల విధేయత చూపాలని ప్రాథమిక విధుల్లో పొందుపరిచారు.జాతీయ జెండాను ఎగురవేసే సందర్భంలో ఆవిష్కరించేటప్పుడు గౌరవంగా నియమావళి పాటిస్తూ ఎలాంటి అగౌరవం అమర్యాద కలగకుండా చూసుకోవాలి. జాతీయ జెండా నియమావళి ప్రకారం: జాతీయ జెండాలో కాషాయ రంగు పైకి వుండాలి. దాన్ని తిరిగేసి పెట్టకూడదు. జెండాని 3:2 నిష్పత్తి లోనే రూపొందించాలి. జవీలైనంత రహస్యంగా దాన్ని దహనం చేయాలి, లేదా మరే ఇతర గౌరవ పద్ధతుల ద్వారానైనా దాన్ని నామరూపాలు లేకుండా చేయాలి. బహిరంగ ప్రదేశంలో లేదా ప్రజలకు కనిపించే విధంగా భారత జాతీయ జెండాను లేదా భారత రాజ్యాంగాన్ని దహనం చేయడం, వికృతీకరించడం, నాశనం చేయడం, తొక్కడం లేదా ఏదైనా ఇతర చర్యల ద్వారా అగౌరవపరిచే లేదా అవమానించే వారికెవ్వరికైనా మూడు సంవత్సరాల వరకు జైలు శిక్ష, జరిమానా లేదా రెండూ విధించబడతాయి. జెండా ఎగురవేసి ప్రదేశం పవిత్రంగా ఉండాలి, దాన్ని ఎగురవేసే సమయంలో జెండా సున్నితంగా ఎగురవేయాలి. భారత జాతీయ జెండా రాజకీయ లేదా కార్పొరేట్ కార్యక్రమాల్లో, వివాదాలకు దారితీసే పద్ధతుల్లో ఉపయోగించరాదు. జెండాను ఇతర వస్తువులతో కట్టినప్పుడు అది సాధారణ పౌరులకు అంగీకరించదగిన పద్ధతిలో ఉండాలి.త్రివర్ణ పతాకం మనకు శాంతి, ధైర్యం మరియు త్యాగం యొక్క సందేశాన్ని ఇస్తుంది." అని జవహర్‌లాల్ నెహ్రూ గారు అభిప్రాయపడ్డారు. ఈ జెండా భారతదేశం ఐక్యతకు, గౌరవానికి శాశ్వత గుర్తుగా నిలుస్తుంది. ప్రతి భారతీయుడు జెండాను గౌరవంగా ఎగురవేసి, దేశం పట్ల ప్రేమను ప్రదర్శించాలి.

# ఆర్ రమేష్ కుమార్ రెడ్డి గారిని అరెస్టు అక్రమం

- నాయకుడు అన్నవాడు-మార్గదర్శకంగా నిలవాలి
- రాయచోటి నియోజకవర్గం ప్రశాంతంగా ఉండనివ్వండి
- వైయస్సార్సీపి రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి విజయ భాస్కర్



**నేటి సాక్షి అన్నమయ్య జిల్లా ప్రతినిధి :** ఆర్ రమేష్ కుమార్ రెడ్డి గారి పై దాడి చేయాలని చూసి అరెస్టు చేయించడం అమానుషం లక్కిరెడ్డిపల్లి నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా సేవలందించి ఈరోజు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధిగా మాజీ ఎమ్మెల్యేగా కొనసాగుతున్న ప్రజా ప్రతినిధి పై దాడికి ప్రయత్నించి తప్పుడు కేసు పెట్టడం ఆమానుషం అని వైయస్ఆర్సీపీ రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి సిబ్యాల విజయభాస్కర్ మీడియాతో మాట్లాడుతూ. భారతదేశంలో ప్రతి ఒక్కరూ రాజకీయ విమర్శలు చేసుకోవడం సహజం. కానీ రాజకీయ విమర్శలను కూడా వ్యక్తిగతంగా తీసుకొని ఒకరిపై ఒకరు దాడులకు తెగబడడం నిజంగా ఇది సభ్య సమాజానికి మనం ఇవ్వబోతున్న మెసేజ్ ఏమిటి? 2009 నుంచి రాయచోటి నియోజకవర్గం చాలా ప్రశాంతంగా కొనసాగింది కానీ 2024 తర్వాత మళ్లీ రాయచోటి పాత రోజులు గుర్తుకు వచ్చేలా ఈరోజు రాజకీయ మనుగడ సాగుతున్నది. నాయకుడంటే ప్రత్యర్థం మీద గెలవడం కట్టెలు పట్టుకొని దాడి చేసి గెలవడం కాదు. రాయచోటి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపించి ప్రజల మనసులు గెలవడం. కానీ ఈరోజు రాజకీయంగా మనమిందా ఎన్నో విమర్శలు వస్తుంటాయి. వాటన్నింటి కూడా అభివృద్ధిలో చూపించి ముందుకు నడవాలి నాయకుడు. కానీ ఈరోజు అతి చిన్న మాటను కూడా వ్యక్తిగతంగా తీసుకొని ముందుకు సాగాలని చూస్తున్నారు ఈరోజు నాయకులు కానీ మిమ్మల్ని నమ్ముకొని ఉన్న కార్యకర్తలు ఈ రౌడీయిజం రంగు పూసుకుంటే వాళ్ళ జీవితాలు వాళ్ళ కుటుంబాలు చిన్నాభిన్నమైపోతాయి. నాయకుడు అంటే నాయకుడు గానే ఉంటాడే తప్ప కానీ మిమ్మల్ని నమ్ముకోనున్న కార్యకర్తల బ్రతుకులే చిన్నాభిన్నమైపోతాయి. ఇవన్నీ కూడా నాయకుడు అన్నవాడు దృష్టిలో పెట్టుకొని కార్యకర్తలను ప్రజలను తప్పుదోవ పట్టికుండా మంచి జీవితాలను వారికి అందించాలి వాళ్ల పిల్లల మంచి భవిష్యత్తుకై వాళ్లను ప్రోత్సహించాలి. ఇదే నిజమైన నాయకుడి లక్షణం కట్టెలు చేతికిచ్చి వాడిని కొట్టు వీణ్ణినీ కొట్టు అనేది నాయకుడు లక్షణం కాదు. నిజమైన నాయకుడు లక్షణం రాయచోటి నియోజకవర్గన్నీ అన్ని రంగాలలో అభివృద్ధిలో నడిపించి ప్రజల మనసులు గెలిచాలి మనం రాజుల మాదిరి కత్తులు పట్టుకొని యుద్ధాలు చేసి ఒకరిని పడగొట్టి గెలవాలను కోవడం కాదు రాజకీయమంటే.ప్రజలు మనసు గెలవడమే నిజమైన రాజకీయ గెలుపుఉదాహరణకి రాయచోటిలో నీటి కష్టాల మహిళలు రోడ్డు మీదికి వస్తున్నారు మనం రోజు చూస్తున్నాం. అలాగే రాయచోటిలో కూడలి సుందరీ కరణ పనులు పూర్తిగా అయిపోయిన నిరుపయోగంగా దర్శనమిస్తున్నాయి. వివేకాకుండా మునిసిపాలిటీ డైట్ పార్కులో ఓపెన్ జిమ్ పరికరాలు పాడైపోయి శిథిల వ్యవస్థకు చేరుకున్నాయి. శిల్పారామం 30% పనులు అయి నిరుపయోగంగా దర్శనమిస్తున్నది శిల్పారామం పనులు త్వరగా పూర్తిచేసి ప్రజలకు అంకితం చేయాలి. రాయచోటి జిల్లా కేంద్రమై మూడు సంవత్సరాలు అయి-ంపోయినది ఇంతవరకు పర్మినెంట్ భవనాలు లేవు కలెక్టర్ ఆఫీసు ఎస్పీ కార్యాలయము ఇలాగే మిగతా ప్రభుత్వ భవనాలన్నీ కూడా నిర్మించి రాయచోటిని అభివృద్ధి చేయలి. అలాగే రాయచోటికి ఒక మెడికల్ కాలేజీ ఒక యూనివర్సిటీ తీసుకువచ్చి మరింత అభివృద్ధి పథంలో తీసుకెళ్లి. నాయకుడు అన్నవాడు రాయచోటి నియోజకవర్గ ప్రజల మన్నులను పొందాలని కోరుకుంటున్నాం. దౌర్జన్యాలకు తావు ఇవ్వకుండా. మహాత్మా గాంధీ గారి అంబేద్కర్ గారి ఆశయాలను కొనసాగించాలని కోరుకుంటున్నాను అని వైయస్సార్సీపి రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి సిబ్యాల విజయభాస్కర్. అన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు. కౌన్సిలర్ సుగావాసి ఈశ్వర్ ప్రసాద్. బుజ్జి బాబు. వైఎస్ఆర్సిపి నాయకులు అనిల్. సురేష్ కుమార్ రెడ్డి.పలువురు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణపై సమావేశం

- నియోజక ఓటరు నమోదు అధికారి, కమిషనర్ ఎన్.మౌర్య



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** తిరుపతి నియోజకవర్గంలోని పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో నియోజక ఓటరు నమోదు అధికారి, కమిషనర్ ఎన్.మౌర్య సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ఆదేశాల మేరకు సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజక ఓటరు నమోదు అధికారి మాట్లాడుతూ నగరంలో 274 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, ఇందులో 90 పోలింగ్ కేంద్రాల్లో 1200 కు పైన ఓటర్లు కలిగి ఉన్నారని తెలిపారు. ఒక పోలింగ్ కేంద్రంలో 1200 ఓట్లు కంటే ఎక్కువ ఉంటే సమీపంలోనే మరో పోలింగ్ కేంద్ర ఏర్పాటు చేసేలా చర్యలు చేపడుతున్నామని అన్నారు. కొత్త పోలింగ్ కేంద్రాల వివరాలు అందరూ పరిశీలించి అభిప్రాయం తెలపాలని అన్నారు. ఒకే కుటుంబంలోని వారి ఓట్లు ఒకే కేంద్రంలో ఉండేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల నుండి వచ్చిన వినతులను పరిశీలించి పరిష్కరిస్తామని అన్నారు. ఈ సమావేశంలో ట్రైనీ కలెక్టర్ రఘువంశీ, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, తహసీల్దార్ సురేష్ కుమార్, ఈడిటి సుధాకర్ నాయక్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాల వార్తలుగా..
సోమవారం
22 జులై 2025


# కార్యకర్తలను విస్మరిస్తే గద్వాల్ నుండి గాంధీభవన్ కి పాదయాత్ర

- కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో మున్సిపల్ మాజీ చైర్మన్ బి.ఎస్.కేశవ్



**నేటి సాక్షి ప్రతినిధి గద్వాల్ : ( రమేష్ ) :** గల్లి నుండి ఢిల్లీ దాకా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేసిన ఎస్సీ ఎస్టీ, బీసి మైనార్టీ ప్రజల మెజార్టీతో తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన ప్రభుత్వం ఏర్పడిందని అలాంటి ప్రభుత్వంలో గద్వాల ప్రాంతంలోని బడుగు బలహీన వర్గాల ఎదుగుదలను అణచివేతకు కాంగ్రెస్ పార్టీ గురి చేస్తుందని మాజీ మున్సిపల్ చైర్మన్ బీఎస్ కేశవ్ ఆరోపించారు. సోమవారం జోగులాంబ గద్వాల్ జిల్లా కేంద్రంలోని బృందావన్ గార్డెన్ లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు విస్తృత స్థాయి ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గద్వాల మున్సిపల్ మాజీ చైర్మన్ బిఎస్ కేశవ్, టిపిసిసి మెంబర్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గంజిపేట్ శంకర్ మాట్లాడుతూ...గత అసెంబ్లీ ఎన్నికల ముందు గద్వాలలో బలహీన పరిస్థితిలో ఉన్న కాంగ్రెస్ పార్టీని బలోపేతం కోసం అధిష్టాన పిలుపు మేరకు ఇంచార్జి సరిత నేతృత్వంలో గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేశారని అన్నారు. సరిత తిరుపతయ్య నాయకత్వంలో పార్టీ బలోపేతానిలి కృషి చేయడం జరిగిందని,2023 అసెంబ్లీ ఎన్నికల్లో స్వల్ప మెజార్టీతో సరిత ఓటమి పాలయ్యారని గుర్తు చేశారు. కాని రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉందని గంపెడు ఆశలతో ఉన్న పార్టీ కార్యకర్తల మనోభావాలను దెబ్బతీసే విధంగా బీఆర్ఎస్ పార్టీలో గెలిచిన ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీలో చేరడంతో ఇక్కడ ఉన్నటువంటి బడుగు బలహీన వర్గాల కార్యకర్తలను కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పూర్తిగా విస్మరిచ్చిందన్నారు.. ప్రజాపాలన ప్రభుత్వం ఏర్పాటు అనంతరం పార్టీ కోసం శ్రమించిన కార్యకర్తలకు నామినేటెడ్ పదవులు గాని సంక్షేమ ఫలాలు గాని ఏమాత్రం పొందడం లేదని అయినప్పటికీ ఎక్కడ నిరుత్సాహపడకుండా ఇంచార్జీ సరిత నాయకత్వంలో ఇప్పటికి పార్టీ కోసం శ్రమిస్తూ పార్టీ పిలుపు మేరకు పని చేస్తున్నారని అన్నారు. గల్లి నుండి ఢిల్లీ దాక బడుగు బలహీనవర్గాల ప్రజలు రాజకీయంగా ఎదగాలని సంకల్పంతో 42 శాతం రిజర్వేషన్ బీసీల కల్పిస్తూ ఏఐసిసి అగ్రనేత పార్లమెంటు ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ నాయకత్వంలో ముందుకు సాగుతున్న తరుణంలో అందుకు భిన్నంగా గద్వాల బీసీ నాయకత్వంపై అధిష్టానం వ్యవహరించడం ఏమిటో కాంగ్రెస్ పార్టీలో సరితమ్మ గారి పాత్ర ఎంటో సరితమ్మ నాయకత్వం అవమసమో లేదో అధిష్టానం స్పష్టత ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు అన్నారు. కాంగ్రెస్ పార్టీ గద్వాలలో ప్రతిష్ఠాత్మకంగా ఉండాలంటే స్థానిక సంస్థల ఎన్నికలలో సరితమ్మ వర్గీయులకే ఇందిరమ్మ కమీటీ మరియు ఇందిరమ్మ ఇండ్ల పంపిణీలో పార్టీ కార్యకర్తలకు అవకాశం కల్పించాలని, కాంగ్రెస్ పార్టీలో సరితమ్మకు సముచిత స్థానం కల్పించాలని వేదికపై నుంచి కాంగ్రెస్ పార్టీ పెద్దలను కోరారు. 2023 అసెంబ్లీలో ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి సరితమ్మ అధ్వర్యంలో ప్రతి కార్యకర్త సైనికుడిగా పనిచేశారు. నియోజకవర్గంలోని కొన్ని శక్తులు ఆమె ఓటమికి కుట్రలు చేసిన నైతికంగా ఆమె ప్రజల మనన్నలు పొందిన నేతగా ఎదిగినా బహుజన బిడ్డగా చోటు దక్కించుకున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత కాంగ్రెస్ పార్టీ కోసం ఓటు వేసిన కార్యకర్తలను విస్మరించి దొడ్డిదారిన వచ్చిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే లను ప్రాధాన్యత ఇస్తూ, ప్రతి సంక్షేమ పథకాలు వారికి అందేలా ప్రోత్సహించడం ఎంత వరకు సమంజషం అని నిలదీశారు.. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసిన వారిని కాదని ఇతర పార్టీల నుంచి వచ్చిన వారికి అరు గ్యారెంటీలు ఎలా ఇస్తానారో పార్టీ పెద్దలు సమాలోచించలన్నారు. బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే తాను ఏ పార్టీలో ఉన్నాడో తనకే తెల్వదని, అలాంటప్పుడు పార్టీ కండువ కప్పుకోకుండా కాంగ్రెస్ పార్టీ సమావేశాలో ఏ విధంగా పాల్పడు తున్నారో అదిష్టానం తెలుసు కోవాలన్నారు. గద్వాలలో కాంగ్రెస్ పార్టీ బలోపేతమైన సమయంలో పార్టీని బలహీనపరచడానికి ప్రత్యర్థులు కుట్రలు పనుతున్నారని ఆరోపించారు. మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడిన వారి కాకుండా దొడ్డిదారిన వచ్చిన నాయకులకు రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో భీఫామ్ లు అందజేస్తే గద్వాల నుంచి గాంధీభవన్ కు పాదయాత్ర చేస్తామని హెచ్చిరించారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,మాజీ కౌన్సిలర్లు మధు సూదన్ బాబు,బల్గేర నారాయణ రెడ్డి, మహ్మద్ ఇసాక్, మాచర్ల వరలక్ష్మి వెంకటస్వామి గౌడ్, గోనుపాడు శ్రీనివాస్ గౌడ్, పెద్దపల్లి అల్వాల రాజశేఖర్ రెడ్డి,డిటిడిసి నర్సింహులు, భాస్కర్ యాదవ్, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు తిరుమలేష్,జనరల్ సెక్రటరీ యెస్,లత్తిపురం వెంకట్రామిరెడ్డి,పులిపాటి వెంకటేష్, డి.ఆర్,శ్రీధర్, కోటేష్, వాకిటి సంజీవులు,యూసూఫ్,ఎస్.కృష్ణ, మహేష్, పార్వతీ, అడ్వకేట్ షాఫీవుల్లా, సురేష్, నాగరాజు, పాతపాలెం ఆనంద్ గౌడ్, మహానంది రెడ్డి, పటేల్ శ్రీనివాసులు, అరగిద్ద బాలకృష్ణ,సీసాల వెంకట్ రెడ్డి, జనార్థన్ రెడ్డి, మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు..

# సరితమ్మ నాయకత్వానే బలపరిచి ముందుకు పోదాం



- కాంగ్రెస్ పార్టీలో బీఫామ్ లు వస్తాయో రావు అనే సమస్య పక్కన పెడుదాం
- కేటి దొడ్డి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మహానంది రెడ్డి

**నేటి సాక్షి ప్రతినిధి గద్వాల్ : ( రమేష్ ) :** సోమవారం గద్వాల్ జిల్లా కేంద్రంలో ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో గద్వాల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి ఆత్మీయ సమీక్షంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ : గత అసెంబ్లీ ఎన్నికల్లో సరితమ్మ పోటీ చేసి ఓడిపోవడం జరిగింది అయినా భాధ పడాల్సిన అవసరం లేదు ఎందుకుంటే నైతికంగా విజయం సరితమ్మ దే అన్నారు ఎందుకు అంటే ఒక్క బిసి బిడ్డను ఓడించడానికి జిల్లాలో చాలా ప్రయత్నాలు జరిగాయి అందువల్ల సరితమ్మ పోటీ చేసి ఓడిపోవడం జరిగింది అని ఈ సందర్భంగా ఆయన వ్యాఖ్యానించారు అనంతరం మాట్లాడుతూ నిజమైన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సరితమ్మ వెంట ఉన్నది అని అన్నారు కావునా ఈ స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీలో బీఫామ్ లు వస్తాయో రావు అనే సమస్య పక్కన పెడుదాం అందరూ సరితమ్మ నాయకత్వానే బలపరిచి ముందుకు పోదాం అని కార్యకర్తల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం లో అన్నారు అదే విదంగా బీఫామ్ లు రాకపోయినా ఇండిపెండెంట్ గా పోటీ చేసి సరితమ్మ నాయకత్వం ఏంటో ప్రభుత్వానికి చూపించాల్సిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలపై బాధ్యత ఉన్నదని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పద్మ రెడ్డి సి నరేష్ వడ్డే వెంకట రాములు తదితరులు ఉన్నారు.

# కార్పొరేషన్ పదవిపై కాంగ్రెస్ లో కొట్లాట

- గద్వాల జిల్లా రాజకీయాల్లో కాంగ్రెస్ పార్టీకి చెందిన నేతల మధ్య అణగారిన అసంతృప్తి మళ్లీ రాజుకుంటోంది



**నేటి సాక్షి ప్రతినిధి గద్వాల్ : ( రమేష్ ) :** గద్వాల జిల్లా రాజకీయాల్లో కాంగ్రెస్ పార్టీకి చెందిన నేతల మధ్య అణగారిన అసంతృప్తి మళ్లీ రాజుకుంటోంది. ఈ క్రమంలో గద్వాల అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ ముఖ్య నేతలు, అనుచరులతో కలిసి సోమవారం జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో కీలక సమావేశం నిర్వహించారు గత అసెంబ్లీ ఎన్నికల ముందు బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్‌లో చేరిన మాజీ జడ్పీ చైర్‌పర్సన్ సరిత తిరుపతయ్య పార్టీ తరఫున అభ్యర్థిగా పోటీ చేసిన విషయం తెలిసిందే. అయితే ఆమె అప్పట్లో బీఆర్ఎస్ అభ్యర్థి బండ్ల కృష్ణమోహన్ రెడ్డితో ఐదు వేల ఓట్ల తేడాతో పరాజయం పాలయ్యారు. అయినప్పటికీ, పార్టీ ఆమెపై నమ్మకాన్ని ఉంచి నియోజకవర్గ ఇన్చార్జిగా బాధ్యతలు అప్పగించింది. అయితే ఎన్నికల అనంతరం బీఆర్ఎస్ నుంచి గెలిచిన ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరతారనే ప్రచారం జోరుగా కొనసాగింది. దీనిపై సరిత వర్గం తీవ్రంగా విరుచుకుపడుతూ హైదరాబాదులో పెద్ద ఎత్తున నిరసనలు వ్యక్తం చేసింది. అయినా కాంగ్రెస్ అధిష్టానం ఆయనను పార్టీలోకి ఆహ్వానించింది. దీంతో ఒకే నియోజకవర్గానికి చెందిన ఇద్దరు ప్రధాన ప్రత్యర్థులు ఒక్క పార్టీకి చెందిన వారవడంతో, అంతర్గత సంఘర్షణలకు వేదికగా మారింది గద్వాల. మంత్రుల పర్యటనల సమయంలో కార్యకర్తల గుంపులు రెండు ముక్కలుగా కనిపించడం, అంతర్గత వర్గ పోరాటాలు ముదురుతుండటం పార్టీకి సవాలుగా మారాయి. కాగా, సరిత తిరుపతయ్యకు మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్ష పదవో, లేదా కార్పొరేషన్ చైర్మన్ పదవో దక్కుతుందని పలుమార్లు హామీలు ఇచ్చినప్పటికీ వాటిపై స్పష్టత లేకపోవడంతో ఆమె వర్గంలో అసంతృప్తి పెరిగింది. తాజాగా, మండల-జిల్లా స్థాయి కమిటీల ఏర్పాటులో సరిత వర్గానికి తగిన ప్రాధాన్యం ఇవ్వకపోవడం ఈ అసంతృప్తిని మరింత పెంచింది. ఈ నేపథ్యంలో, నియోజకవర్గంలోని అన్ని మండలాల నేతలు, అనుచరులతో కలిసి ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసిన సరిత వర్గం, తమ డిమాండ్లను స్పష్టంగా అధిష్టానానికి తెలియజేసేలా నిర్ణయించింది. సమావేశం ముగింపుతో పార్టీ అధిష్టానంపై ఒత్తిడి తెచ్చే దిశగా కదలికలు కనిపిస్తున్నాయి.

## రహదారికి మోక్ష మెప్పుడో



**నేటి సాక్షి, కోటపల్లి:** చెన్నూరు నియోజకవర్గం కోటపల్లి మండలంలోని కొత్తపల్లి రాజారం గ్రామానికి వెళ్లే రహదారి అధ్వాన్నంగా ఉన్నదని ప్రజలు వాపోయారు. పరిస్థితి తరాలు మారిన, నాయకులు మారిన, ఎమ్మెల్యేలు మారిన ఈ రోడ్డు మారే పరిస్థితి లేదనీ అన్నారు. చెన్నూరుకి 10 కిలోమీటర్ల దూరంలో ఉన్న రహదారికి కనీసం కంకర కూడా పోయలేని పరిస్థితిలో నాయకులు ఉన్నారని ఇకనైన ఈ గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పించాలని గ్రామస్తులు కోరారు.

## నేడు ధన్వాడలో రేషన్ కార్డుల పంపిణీ

ధన్వాడ మండల తాసిల్దార్ ఎన్.సింధుజ



**నేటి సాక్షి,నారాయణపేట, జులై 21, ( ఇమామ్ సాబ్ ) :** రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన కొత్త రేషన్ కార్డులను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని ధన్వాడ మండల తాసిల్దార్ ఎం సింధుజ తెలిపారు. సోమవారం ధన్వాడ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ నారాయణపేట జిల్లాలోని ధన్వాడ మండలంలోని వివిధ గ్రామాలకు 520 తెలిపారు. అదేవిధంగా మండలంలోని అన్ని గ్రామాలలో రేషన్ కార్డుల యాడింగ్ లో భాగంగా మొత్తం 1350 వచ్చాయని ఆమె వివరించారు. లబ్ధిదారులకు మంగళవారం నాడు ధన్వాడ మండల కేంద్రంలో నారాయణపేట నియోజకవర్గం ఎమ్మెల్యే చిట్టెం పరిణికా రెడ్డి ఆధ్వర్యంలో అందజేయడం జరుగుతుందన్నారు. ఇట్టి అవకాశాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ధన్వాడ మండల ఆర్ ఐ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఫౌంటెన్ సైజు తగ్గించి ప్రమాదాలను నివారించాలి

బిజెపి పార్టీ ఆధ్వర్యంలో నిరసన



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** పట్టణంలోని తడకమల క్రాస్ రోడ్డులో గల ఫౌంటెన్ పరిమాణం సైజ్ తగ్గించి, ప్రమాదాలను నివారించాలని బిజెపి పట్టణ వన్ టౌన్ ఆధ్వర్యంలో సోమవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఈ పౌటెన్షన్ నిత్యం ప్రమాదాలకు నిలయంగా మారి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని బిజెపి నాయకులు అన్నారు. తక్షణమే ప్రభుత్వ అధికారులు ఫౌంటెన్ ను కుదించాలని అన్నారు. తడకమళ్ళ క్రాస్ రోడ్ నుండి యాదగిరి పల్లి వరకు 100 ఫీట్ల రోడ్డుకు నిధులు మంజూరు అయ్యి సంవత్సరాలు కావస్తున్న నేటికీ పనులు మొదలు పెట్టలేదని, తక్షణమే రోడ్ల వెడల్పు పనిని ప్రారంభించాలని, బిజెపి మిర్యాలగూడ 1 టౌన్ అధ్యక్షులు బంటుగిరి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాధినేని శ్రీనివాస రావు, ఎడ్ల రమేష్, రేపాల పురుషోత్తం రెడ్డి, బంటు సైదులు, అశోక్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ సజ్జల నాగిరెడ్డి, సీతారామరెడ్డి, లక్ష్మణ్ సింగ్, బంటు యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## చెట్లను పెంచితే మానవ మనుగడ కొనసాగుతుంది



**నేటి సాక్షి,వేమనపల్లి :** చట్లను పెంచడం వల్ల మానవ మనుగడ ఆహ్లాదకరంగా ఉంటుందని నీల్వాయి అటవీ రేంజ్ అధికారి హఫీజోద్దీన్ అన్నారు. వన మహోత్సవం సందర్భంగా నీల్వాయి రేంజ్ పరిధిలోని కల్మలపేట గ్రామంలో 55 మొక్కలు నాటారు. వీరితో మాజీ జడ్పీటీసీ సంతోష్ కుమార్,ఎమ్మార్పీస్ జిల్లా అధ్యక్షులు చెన్నూరి సమ్మయ్య,కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు ముల్కల్ల సత్యనారాయణ, గాలి మధు, ఒడిల రాజన్న, అటవీ సిబ్బంది, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 26న జరిగే చలో హైదరాబాద్ ను జయప్రదం చేయండి



**నేటి సాక్షి ప్రతినిధి గద్వాల్ : ( రమేష్ ) :** రాష్ట్రవ్యాప్తంగా మున్సిపాలిటీలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ ను వెంటనే పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేస్తూ, 26 న జరిగే సిడిఎంఏ కార్యాలయ ముట్టడి కార్యక్రమానికి మున్సిపల్ కార్మికుల అధిక సంఖ్యలో హాజరుకావాలని తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్( సిఐటియు అనుబంధం) జిల్లా అధ్యక్షుడు ఘట్టన్న కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. సోమవారం జిల్లా కేంద్రంలోని స్థానిక సిఐటియు కార్యాలయంలో జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా మున్సిపాలిటిలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేస్తూ, ఈనెల 26న అనగా శనివారం నాడు హైదరాబాదులో సిడిఎంఏ కార్యాలయ ముట్టడి కార్యక్రమానికి, తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్( సిఐటియు) పిలుపునిచ్చిందని, జిల్లాలోని మున్సిపల్ కార్మికులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కార్మికులను కోరారు. మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని గత కొన్ని సంవత్సరాలుగా పోరాటాలు చేస్తున్న ప్రభుత్వాలు స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. చేసిన కష్టానికి వేతనాలు సక్రమంగా రాక, ఉద్యోగ భద్రత లేక,వేతనాలు పెంచకుండా మున్సిపల్ కార్మికులతో ప్రభుత్వాలు వెట్టి చాకిరీ చేయించుకుంటున్నాయని విమర్శించారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనాన్ని చెల్లించాలని సుప్రీంకోర్టు సూచించిన, ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదని విమర్శించారు. ఈ సందర్భంగా సీఐటీయు జిల్లా అధ్యక్షుడు ఏ వెంకటస్వామి మాట్లాడుతూ గత కొన్ని దశాబ్దాలుగా మునిసిపాలిటిలలో ప్రజలకు సేవలు అందిస్తున్న మున్సిపల్ కార్మికుల పట్ల ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. కార్మికులకు కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ పోరాటాలు చేస్తున్నప్పటికీ ప్రభుత్వాలు స్పందించడం లేదని విమర్శించారు. జిల్లాలో కార్మికులకు సంబంధించిన పిఎఫ్ నగదు ఆరు నెలల నుండి కార్మికుల ఖాతాలో సక్రమంగా జమ కావడం లేదని, దీనివల్ల కార్మికులు తమ అవసరాల కోసం %ఉాఖీ% వినియోగించుకుందామంటే అధికారులు అనేక రకాల ఇబ్బందులకు గురి చేస్తున్నారని విమర్శించారు. అధికార యంత్రాంగం చేసే బాధ్యతరాహిత్యమైన పనులకు కార్మికులు బలి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులకు సంబంధించిన ESI కూడా సక్రమంగా అమలు కావడం లేదని, కార్మికులు రోగాల బారిన పడితే,తమ సొంత డబ్బులతో ఆసుపత్రులకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. అధికార యంత్రాంగం స్పందించి పిఎఫ్ ఈఎస్ఐ లు సక్రమంగా అమలు జరిగేలా చూడాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా మరణించిన కార్మికులకు సంబంధించిన పెండింగ్ లో ఉన్న క్లెయిమ్స్ వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోసం మున్సిపల్ కార్మికుల చేస్తున్న పోరాటాలకు సీఐటీయు అండగా ఉంటుందని,26 న హైదరాబాద్ లో జరిగే సి డి ఎం ఏ ముట్టడి కార్యక్రమానికి జిల్లాలోని ప్రతి మున్సిపాలిటీలో పని చేస్తున్న కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ కార్మికులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో జిల్లా కోశాధికారి మహేష్ కుమార్ ఉపాధ్యక్షులు సంజీవరాజు, ఆనంద్ సహాయ కార్యదర్శులు రాకేష్, రాజు, మధు, గద్వాల పట్టణ అధ్యక్ష కార్యదర్శులు శివ, ఎచ్. రవి సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ పాల్గొన్నారు. ధన్యవాదాలతో శివ (తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు అనుబంధం) పట్టణ అధ్యక్షుడు జోగులాంబ గద్వాల జిల్లా

# అచ్యుతానందన్ మృతి ఎర్రజెండాకు తీరని లోటు

జూలకంటి రంగన్న



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు, కేరళ మాజీ ముఖ్యమంత్రి విఎస్ అచ్యుతానందన్ అకాల మరణం ఎర్రజెండాకు తీరనిలోటని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని స్థానిక సిపిఎం కార్యాలయంలో అచ్యుతానంద చిత్రపటానికి పూలమాలు వేసి, ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పెద్దగా చదువు లేకపోయినా కార్మిక నాయకుడిగా అంచలంచెలుగా ఎదిగి, కేరళ ముఖ్యమంత్రిగా పని చేశారని ఆయన హయాంలో అనేక సంస్కరణలు చేపట్టారని గుర్తు చేశారు. ఊహ వచ్చినాటి నుండి చివరి శ్వాస వరకు ఎర్రజెండా నీడలో పోరాటాలు సాగించాలని చెప్పారు. కేరళ ప్రజలతో అచ్యుతానందన్ ఎంతో ఆప్యాయతగా ఉండేవారని నిత్యం పేద ప్రజల పక్షాన పోరాటాలు సాగించారని చెప్పారు. ఆయన మరణం సిపిఎం పార్టీకి, కేరళ నాయకత్వానికి తీరని లోటు అన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, వన్ టౌన్, టూ టౌన్ కార్యదర్శులు డాక్టర్ మల్లు గౌతంరెడ్డి, భావండ్ల పాడు, మండల కార్యదర్శులు రవి నాయక్, పాదూరి శశిధర్ రెడ్డి, రొండి శ్రీనివాస్, సీనియర్ నాయకులు సత్యనారాయణ రావు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఆర్ఎస్, బిజెపి నాయకులు



**నేటి సాక్షి, దేవరకద్ర జులై 21 :** మహబూబ్ నగర్ జిల్లా పరిధిలోని దేవరకద్ర నియోజకవర్గం చిన్నచింతకుంట మండలం అమ్మాపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు శ్రీనివాస్ రావు, సునీల్ శెట్టి, జెట్టెం నవీన్, అశోక్, సింగోటం, బాల కొండ మరియు 21 మంది బిఆర్ఎస్ యువ నాయకులు, కార్యకర్తలు మరియు పలువురు బీజేపీ కార్యకర్తలు సోమవారం ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఎమ్మెల్యే సాదరంగా ఆహ్వానించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా పార్టీలో కలిసిన నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే జిఎంఆర్ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరామని తెలిపినట్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారని కాంగ్రెస్ నాయకులు తెలిపారు.

# దళిత-బహుజనులకు అండగా నిలవాలి



**నేటి సాక్షి - మేడిపల్లి :** తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు.. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర టి పి సి సి ప్రధాన కార్యదర్శిగా నియమితులైన గజ్జెల కాంతంని మేడిపల్లి మండల శాఖ అధ్యక్షులు బంగారు దీపక్ కలిసి అభినందనలు తెలిపారు. శాలువా తో సత్కరించి పుష్పగుచ్చం అందజేసారు. మర్యాదపూర్వకంగా కలిసిన దీపక్ రానున్న రోజులలో గజ్జల కాంతం చట్టసభలో కూడా అడుగుపెట్టి యావత్ దళిత బహుజన జాతులకు అండగా నిలవాలని దీపక్ ఆకాంక్షించారు.

# నేడు దేవరకద్రలో పోచమ్మ బోనాల వేడుకలు

ముస్తాబైన దేవాలయం



**నేటి సాక్షి, దేవరకద్ర జులై 21 :** మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర పట్టణ ప్రజల ఆరాధ్య దైవమైన గ్రామదేవత పోచమ్మ బోనాల వేడుకలు మంగళవారం అంగరంగ వైభవంగా జరగనున్నాయి. ప్రతి ఏడాది దేవరకద్ర పట్టణ ప్రజలు అమ్మవారి బోనాల వేడుకలను ఐకమత్యంగా, కలిసికట్టుగా ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. అందులో భాగంగానే ఈ ఏడాది కూడా అమ్మవారి బోనాల వేడుకలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. వేడుకల సందర్భంగా గ్రామ దేవత పోచమ్మ అమ్మవారి గుడిని రంగురంగు విద్యుత్ బల్బులతో శోభాయ మానంగా అలంకరించారు. మామిడి తోరణాలతో అలంకరించారు. వేడుకల రోజు పట్టణ మహిళలు పెద్ద ఎత్తున ముస్తాబు చేసిన బోనంకుండలతో ఊరేగింపుగా కూరగాయల మార్కెట్ వద్ద ఉన్న గుడి వద్దకు చేరుకుంటారు. సన్నాయి, బ్యాండ్, డోలు వాయిద్యాల మధ్య ఈ ఊరేగింపు ముందుకు కదులుతుంది. శివసత్తుల పూనకాల మధ్య భక్తులు సాంప్రదాయ రీతిలో, ఎంతో భక్తి శ్రద్ధలతో ఈ బోనాల ఊరేగింపులో పాల్గొంటారు. అనంతరం అమ్మవారి గుడి చుట్టూ బోనంకొండలతో ప్రదిక్షణలు చేసి అమ్మవారికి ప్రీతిపాత్రమైన నైవేద్యాలు సమర్పిస్తారు. ఈ వేడుకలకు పట్టణ ప్రజల పెద్ద ఎత్తున కూరగాయల మార్కెట్ వద్ద ఉన్న గుడి వద్దకు చేరుకుంటారు. దీంతో గుడి ప్రాంతం పట్టణ ప్రజలతో కిటకిటలాడుతుంది. బోనాల వేడుకల రోజు ముందు కురుమ యాదవులు అంబలి వేడుకలు నిర్వహిస్తారు. అమ్మవారికి పూజలు చేసిన అనంతరం అందరూ పరిగెత్తుకెళ్ళి తమ తమ గొర్లమందలపై అంబలిని చదువుతారు. ఇది ఇలా ఉండగా పోచమ్మ బోనాల వేడుకలకు ముందు గ్రామ దేవతలైన తాయమ్మ, చెరువు కట్ట మీది మైసమ్మ వేడుకలను పట్టణ ప్రజలు ఇదివరకే నిర్వహించారు.

# రైల్వే ట్రాక్ వద్ద ఫ్లైఓవర్ నిర్మించాలి

బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణా రాష్ట్ర కన్వీనర్ దశరథ్ నాయక్

**నేటిసాక్షి, మిర్యాలగూడ :** పట్టణ పరిధిలోని వెంకటాద్రిపాలెం గ్రామ సమీపంలోని ఎఫ్సిఐ రైల్వే ట్రాక్ వద్ద కోదాడ- జడ్చర్ల జాతీయ రహదారిపై ఫ్లైఓవర్ నిర్మించి, రాకపోకల అంతరాయాన్ని నివారించాలని బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణా రాష్ట్ర కన్వీనర్ మాలోత్ దశరథ్ నాయక్ కోరారు. సోమవారం ఆయన రైల్వే ట్రాక్ వద్ద జరిగిన అంతరాయం విషయమై విలేకరులతో మాట్లాడుతూ, ఉదయం 10-30గంటలకు మరియు 12 గంటల సమయంలో రెండు సార్లు ట్రాక్ మీదుగా గూడ్స్ వ్యాగన్ వెళ్ళగా ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని తెలిపారు. రెండు సందర్భాల్లోనూ మూడు అత్యవసర అంబులెన్సులు ట్రాక్ ట్రాఫిక్ లో చిక్కుకొని రోగులు ఇబ్బందులకు గురి అయ్యారని చెప్పారు. నిత్యం రద్దీగా వుండే 167 జాతీయ రహదారిపై తక్షణం ఫ్లైఓవర్ నిర్మించాల్సిన అవసరం ఉందని చెప్పారు. ట్రాక్ పై రైలు రోడ్డు దాటి సందర్భంలో అంతరాయం ఏర్పడుతుందని చెప్పారు. ఇప్పటికైనా రైల్వే అధికారులు, జాతీయ రహదారి నిర్వహణ అధికారులు



సమన్వయం చేసుకొని ఎఫ్సిఐ నుండి శ్రీనివాస్ నగర్ వరకు భారీ ఫ్లైఓవర్ నిర్మించి ట్రాఫిక్ అంతరాయం, అంబులెన్స్ లో వచ్చే రోగులకు ఇబ్బందులు లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# బోనాల ఉత్సవాలలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు

**నేటి సాక్షి ప్రతినిధి పటాన్చెరు:** పటాన్‌చెరు పట్టణంలోని వివిధ దేవాలయాలు, కాలనీల్లో, నిర్వహించిన బోనం సమర్పణ, ఘట్టాల ఉత్సవాల్లో బీఆర్ఎస్ నాయకులు మాదిరి ప్రిథ్వీరాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు ఆలయాలలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించగా, భక్తులతో కలిసి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ పండుగ భక్తుల నమ్మకాన్ని ప్రతిబింబించే పర్వదినమని పేర్కొన్న ఆయన, ఇలాంటి వేడుకల్లో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. ప్రతి ఒక్కరి ఇంటిలో శాంతి, సంపద, సుఖసంతోషాలు నిండిపోవాలని, అమ్మవారి కృపతో ప్రజలంతా ఆరోగ్యంగా, విజయవంతంగా జీవించాలని ఆకాంక్షించారు. జిఎంఆర్, యువసేన ఆధ్వర్యంలో నిర్వహించిన ఫలహారం బండి, సాయి ముదిరాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తొట్టెల ఊరేగింపు కార్యక్రమాల్లో ప్రిథ్వీరాజ్ పాల్గొన్నారు. ఊరేగింపు సందర్భంగా పెద్ద సంఖ్యలో యు-వత, మహిళలు, స్థానిక ప్రజలు పాల్గొని అమ్మవారికి తమ భక్తిని అర్పించారు. పట్టణంలోని సమైక్యతను, సాంస్కృతిక వారసత్వాన్ని ప్రతిబింబించే ఈ తరహా కార్యక్రమాలను యువత ప్రోత్సహించడం అభినందనీయమని అన్నారు.



# బీసీలను ఓటు బ్యాంకుగా చూస్తున్న పార్టీలు

- **బీసీ సంక్షేమ సంఘం ప్రచార కార్యదర్శి ఓరగంటి భార్గవరాం ప్రెస్ మీట్**



**నేటి సాక్షి, జగిత్యాల ప్రతినిధి: ( గుండ ప్రశాంత్ గౌడ్ ) :** జాతీయ బీసీ సంక్షేమ సంఘం ప్రచార కార్యదర్శి ఓరగంటి భార్గవరాం. ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ ఆగస్టు ఏడవ తేదీ నాడు గోవా రాష్ట్రంలో.. మహాసభ నిర్వర్తిస్తున్న జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు శ్రీ జాజుల శ్రీనివాస్ గౌడ్ నాయకత్వంలో బీసీ లందరూ గోవాలో జరుగుతున్న సమావేశానికి రావలసిందిగా ఆహ్వానిస్తున్నాం ప్రస్తుతం తెలంగాణలో బీసీల వాణి జోరుగా సాగుతున్న నేపథ్యంలో కొన్ని బీసీ ద్రోహుల పార్టీలు స్థానిక సంస్థల ఎన్నికల్లో సిద్ధం కాండీ అని పిలిపి పిలిపియ్యడం సిగ్గు సెట్ అయిన విషయం బీసీలకు ఎల్లలేని ద్రోహం చేసిన పార్టీలు ఈరోజు బీసీల జపం చేయడం బీసీలపై వల్లమాలిన అభిమానం సాటడం ఇదో బ్రోకర్ రాజకీయంగా అభిమానిస్తున్నాం దాదాపుగా 60 శాతానికి పైగా ఉన్న బీసీ సమాజాన్ని వివిధ పార్టీలు బీసీలను ఓటు బ్యాంకుగా చూస్తూ కొందరు బీసీలను బానిసలుగా మలుసుకొని మేము బీసీలకు న్యాయం చేస్తామని ప్రగల్భాలు పలుకుతున్నారు బీసీలరా ఈ దొంగ నాయకుల మాటలు నమ్మకండి మోసపోకండి గ్రామీణ ప్రాంతాలలో ఉన్న బీసీలు బీసీ ద్రోహుల పార్టీలను ఊరి పొలిమేరలకు తరిమి తరిమి కొట్టండి బీసీలకు మద్దతు ఇచ్చి బీసీల రిజర్వేషన్లను అమలు చేస్తున్న పార్టీలను ఆదరిద్దాం బీసీలకు చట్టబద్ధంగా 42% రిజర్వేషన్లను అమలుపరిచే వారికే ఓటు అనే ఆయుధాన్ని ఇవ్వాల్సిన బాధ్యత బడుగు బలహీన వెనుకబడిన వర్గాల వారిపై ఉంది సామాజిక మార్పు ఏది అంత త్వరగా రాదు ఒక అడుగు ముందుకు వేస్తే రెండు అడుగులు వెనక్కు గుంజే నాయకులు ఉన్నారు తస్మత్ జాగ్రత్త బీసీలరా నిరాశపడకుండా బీసీ హక్కుల కోసం ప్రయత్నాలు చేస్తూనే ఉండాలి ప్రతి బీసీ బిడ్డ సామాజిక న్యాయం కోసం ఓపికతో నలుగురిని కలుపుకొని ముందుకు వెళుతూనే ఉండాలి పోరాటాలు కొనసాగిస్తూనే ఉండాలి ఉద్యమాలను ఉరకలు పెట్టించాలి ఇది గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న నీటి బిసి యువత తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది బీసీ బిడ్డగా పుట్టిన ప్రతి ఒక్కరు బీసీ సమాజం బాగు కోసం భవిష్యత్ తరాల అద్భుతమైన భవిష్యత్తు కోసం ఉద్యమించవలసిన అవసరం ఉన్నది పోరాటాలు చేయవలసిన తరుణము ఆసన్నమైందని గుర్తించాలి బీసీలు ఎక్కడికి అక్కడనే మన హక్కుల కోసం సామాన్య ప్రజలకు వివరించాలి మన దేశానికి స్వతంత్రం సిద్ధించి 78 సంవత్సరాల అవుతున్న బీసీలను చైతన్యవంతమైన దిశగా తీసుకోలేకపోతున్నాం ఇప్పటికైనా విద్యావంతులైన యువతి యువకులు మేధావులు ప్రొఫెసర్ న్యాయవాదులు తమ బాధ్యతగా గ్రామీణ ప్రాంతాల్లో పర్యటించి మన బీసీ సమాజం ఈ 78 సంవత్సరాల కాలంలో ఎలాంటి నష్టాలు జరిగినాయి కష్టాలు పడ్డాం దీని వ్యవస్థలో ఎందుకు దిగజారి పోయినాం ప్రస్తుతం మన పరిస్థితి ఏంటిది మనం ఎలా ముందుకు పోదాం అనే విధానాన్ని గ్రామీణ ప్రాంతాలలో విస్తృతంగా ప్రచారం చేయవలసిన బాధ్యత ప్రతి విద్యావేత్త పైన ఉన్నదని గమనించాలి ప్రతి ఒక్కరు బాధ్యతగా మన సమాజాన్ని సంఘటితం చేయవలసిన బాధ్యత ఆశయం ఆయుధముల పని చేయాలి బీసీలను నిద్రావ్యవస్థలో నుండి మేల్కొల్పాలి బీసీలను అణిచివేయడానికి పుట్టిన పార్టీల మోషపూరితమైన హామీలను వారి యొక్క ప్రచారాన్ని సెంటిమెంటు రగిలించే వారిని గుర్తించాలి వారిని ఓటు అనే మహా వజ్రాయుధంతో ప్రజాక్షేత్రంలో నుండి దారి మీ తరిమి కొట్టవలసిన బాధ్యత బడుగు బలహీన వెనుకబడిన వర్గాల ప్రజల మీద ఉందని ఈ సందర్భంగా తెలియచెపుతున్నాం అందరం సమిష్టిగా ఉంటే మన బీసీలు 2028వ సంవత్సరంలో తెలంగాణ ముఖ్యమంత్రి అవ్వడం ఖాయం దానికోసం బీసీలు అగ్రవర్ణ పార్టీలతో జతకట్టకుండా మన ఆశయ సాధనకు కృషి చేయవలసిన అవసరం ఉంది మన రాజ్యం మనకు కావాలి మేమెంతో మాకు అంత అనే దృఢ సంకల్పంతో ముందుకు పోవాలి మహాత్మ జ్యోతిబాపూలే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చత్రపతి వీర శివాజీ కాన్సీరామ్ మరియు బీసీల ఆరాధ్య దైవం మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు అడుగుజాడల్లో నడవవలసిన అవసరం ఎంతైనా ఉంది రెస్టు ఏడవ తేదీ 1990 సంవత్సరంలో అప్పటి ప్రధాని వీపీ సింగ్ బీసీల స్థితి గతులను బీసీలకు రాజ్యాధికారం కల్పించాలని పవిత్ర ఆశయముతో మండల కమిషన్ ఏర్పాటు చేసి బీసీల ఆరాధ్యుడుగా కొనియాడ పడుతున్నాడు బీసీల కోసం శ్రమించిన వీపీ సింగ్ యొక్క సేవలను గ్రామీణ ప్రాంతాలలో ఉన్న పట్టణ ప్రాంతాల్లో ఉన్న ప్రతి బీసీ వారి సేవలను మననం చేసుకోవాలి వారిని హృదయాల్లో ఉంచుకోవలసిన బాధ్యత బీసీ సమాజంపై ఉన్నది అలాంటి మహత్తరమైన నాయకుల అడుగుజాడల్లో బీసీలు నడవవలసిన అవసరం ఉంది తెలంగాణలో త్వరలో జరగబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో అన్ని పార్టీలు బీసీలను నమ్ముకుని ఎన్నికలలో పోటీ చేయాలని బీసీలను మభ్యపెడుతున్నారు బీసీలకు ద్రోహం చేసిన పార్టీలలో ఉన్న బీసీ నాయకుల్లారా బయటకు రండి స్వతంత్రముగా పోటీ చేయండి గెలవండి.. కానీ. బీసీలకు ద్రోహం చేసిన వారికి బానిసలుగా ఉండకండి బీసీల్లారా ఆత్మగౌరవం తో బ్రతుకుదాం బీసీ హక్కుల కోసం ఉద్యమిద్దాం మనకు రావలసిన హక్కులను రిజర్వేషన్లను. సాధించుకుందాం ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు జాతీయ బీసీ సంక్షేమ సంఘం ప్రచార కార్యదర్శి ఓరగంటి భార్గవరామ్ గొల్లపల్లి మండలం బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు బంగుడపు తిరుపతి ధర్మపురి నియోజకవర్గ ము బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఓరగంటి పెద్దిరాజు కాళ్ల రాజయ్య ముదిరాజ్.. ఏలవేణి గంగయ్య ముదిరాజ్ తదితర నాయకులు పాల్గొనడం జరిగినది.

# నేడు బిజెపి జిల్లా స్థాయి స్థానిక ఎన్నికల వర్క్ షాప్

**హాజరుకానున్న బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు చింతల రామచంద్రారెడ్డి**



**నేటి సాక్షి, దేవరకద్ర జులై 21:** మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో మంగళవారం ఉదయం 10 గంటలకు పార్టీ జిల్లా స్థాయి స్థానిక ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికల వర్క్ షాప్ నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ దేవరకద్ర నియోజకవర్గం ఇంచార్జ్ కొండ ప్రశాంత్ రెడ్డి సోమవారం విలేకరులకు తెలిపారు. ఈ వర్క్ షాప్ కు బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చింతల రామచంద్ర రెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతారన్నారు. త్వరలో జరగబోయే స్థానిక ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికల విధివిధానాలు, ఎన్నికలలో అవలంబించవలసిన వ్యూహాలు మరియు కార్యాచరణ హగురించి ఈ వర్క్ షాప్ లో చర్చించడం జరుగుతుందన్నారు.ఈ వర్క్ షాప్ లో జిల్లా అధ్యక్షులు, జిల్లా రాష్ట్ర పదాధికారులు, జిల్లా ప్రబారి, జిల్లా కన్వీనర్, జిల్లా పదాధికారులు, అసెంబ్లీ ఇన్చార్జిలు, మండల అధ్యక్షులు, మండల ప్రబారీలు, వివిధ మోర్చాల జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, జిల్లా మాజీ అధ్యక్షులు, మాజీ జెడ్పిటిసిలు, మాజీ ఎంపీపీలు, జిల్లా ఎలక్షన్ మేనేజ్మెంట్ కమిటీ, ఎన్నికైన కోఆపరేటివ్ సొసైటీ సభ్యులు తప్పనిసరిగా హాజరుకావాలని కొండ ప్రశాంత్ రెడ్డి కోరారు.

# మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మల్లిఖార్జున ఖర్గే జన్మదిన వేడుకలు

**పాల్గొన్న రాష్ట్ర మంత్రి వర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్**



**నేటి సాక్షి, జగిత్యాల ప్రతినిధి ( గుండ ప్రశాంత్ గౌడ్ ) :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఏఐసీసీ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే 83వ జన్మదిన వేడుకలో రాష్ట్ర మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని కేక్ కట్ చేసి పార్టీ శ్రేణులతో కలిసి సంబరాలు చేసుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ భీమా సంతోష్ వైస్ చైర్మన్ పురాపాటి రాజిరెడ్డి మాజీ సర్పంచులు రెవెళ్ళ సత్యనారాయణ గౌడ్ చిర్ర గంగాధర్ పురంశెట్టి వెంకటేశం సరసాని తిరుపతి రెడ్డి మాజీ ఎంపీటీసీ సభ్యులు దాసరి తిరుపతి గౌడ్ నాయకులు రాపల్లి గంగన్న కాసారపు ప్రవీణ్ గౌడ్ గురిజాల బుచ్చిరెడ్డి చిట్యాల శ్రీకాంత్ తడగొండ విజయ్ తాడూరి సత్యనారాయణ బుర్ర భూమయ్యా గౌడ్ అవునూరి శ్రీధర్ కస్తూరి హరికిరన్ ఆకుల సుమన్ గౌడ్ నల్ల రాంరెడ్డి చెవులమద్ది గంగాధర్ చిర్ర దిలీప్ కంది వెంకటేష్ కషా గంగాధర్ ఎల్లాల లింగారెడ్డి సట్ట ఎల్లయ్యా పస్తం నారాయణ తూర్పటి అంజన్న పట్టణ అధ్యక్షులు నేరెళ్ళ మహేష్ యూత్ మండల ఉపాధ్యక్షులు ఓర్సు విజయ్ మార్కెట్ డైరెక్టర్ జేరిపోతుల కొమురయ్య కుక్కల జలంధర్ చాడ సత్తయ్య కట్ట లక్ష్మణ్ రావు గడప రవి కమ్మరి సత్తన్న నల్ల విక్రమ్ రెడ్డి ఆవుల ప్రవీణ్ యాదవ్ దాసరి వెంకటేష్ గౌడ్ మారం కుమార్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటాలి

**రసమయి బాలకిషన్ మాజీ ఎమ్మెల్యే**



**నేటి సాక్షి, బెజ్జంకి:** భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీ కార్యకర్తలు ప్రజల మధ్య సైనికుల్లా పనిచేయాలని మాజీ ఎమ్మెల్యే డా. రసమయి బాలకిషన్ పిలుపునిచ్చారు. ప్రతి పల్లెలో గులాబీ శ్రేణులు కలియతిరగాలని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపు లక్ష్యంగా కృషి చేయాలని సూచించారు.సోమవారం బెజ్జంకి మండలకేంద్రంలోని సత్యార్జున ఫంక్షన్ హాల్ లో బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి మండల అధ్యక్షులు పాకాల మహిపాల్ రెడ్డి అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా మానకొండూరు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు డా. రసమయి బాలకిషన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రసమయి బాలకిషన్ మాట్లాడుతూ, “కార్యకర్తల కృషితోనే పార్టీ బలోపేతం సాధ్యమవుతుంది. ప్రతి కార్యకర్త పార్టీ పట్ల నిబద్ధతతో ఉండాలి. రాబోయే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఓటర్ దగ్గరికి వెళ్లి బీఆర్ఎస్ పాలన ఫలితాలను వివరించాలి” అన్నారు. ఈ సందర్భంగా ఆయన పార్టీ గత గెలుపును ప్రస్తావిస్తూ, బెజ్జంకి మండలంలోని 6 ఎంపీపీ స్థానాల్లో 3 బీఆర్ఎస్, 2 టీడీపీ, 1 కాంగ్రెస్ కైవసం చేసుకున్నాయని గుర్తు చేశారు. ఇది పార్టీ బలాన్ని చూపెడుతుందన్నారు. “కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేసింది. అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేకపోయింది. సంక్షేమ పథకాల అమలులో పూర్తిగా విఫలమైంది. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారు” అని విమర్శించారు.ఈ సమావేశంలో మాజీ సిరిసిల్ల జెడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, మాజీ ఎంపీపీ లింగాల నిర్మల లక్ష్మణ్,నాయకులు కనగండ్ల తిరుపతి, సీనియర్ నాయకులు చింతకింది శ్రీనివాస్ గుప్తా, బోయినపల్లి శ్రీనివాస్ రావు,మాజీ సర్పంచ్లు చింతలపల్లి సంజీవ రెడ్డి, జెల్ల అయిలయ్య, అన్నాడి సత్యనారాయణ రెడ్డి, కనగండ్ల రాజేశం,ఎంపీటీసీ లు దుంబాల రాజా మహేంధర్ రెడ్డి, నాయకులు ముక్కిస తిరుపతి రెడ్డి, హన్మండ్ల లక్ష్మారెడ్డి,చెలుకల తిరుపతి రెడ్డి, ముక్కిస రాజిరెడ్డి, నాయకులు ఎల శేఖర్ బాబు, బిగుళ్ళ మోహన్, బిగుళ్ళ దుర్గ సుదర్శన్,కార్యకర్తలు,మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రేక్షకులను అలరించిన కీచక వధ



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) రామచంద్రాపురం :** మండలంలోని చుట్టూ గుంట రామాపురంలో జరుగుతున్న మహాభారత వార్షికోత్సవంలో భాగంగా సోమవారం కీచక వధ హరికథ ప్రేక్షకులను ఎంతగానో అలరించింది హరికథ భగవతధారిణి అనసూయ భక్తులను ఆకట్టుకుని విధంగా తన పద్య గానాలతో లయబద్ధంగా అర్థమయ్యే రీతిలో కీచక వధ హరికథ లో భాగంగా విరాట రాజు కొలువులో సైరంధ్రి పేరుతో ద్రౌపది దేవి సుదీష్ణ దేవి దగ్గర దాసిగా పనిచేస్తుండేది సుధేష్ణ దేవి తమ్ముడు కీచుకుడు సైదిరి పై మోజు పడటం ఘటనాలను క్షుణ్ణంగా కథ రూపంలో వివరించారు సైరంధ్రి భర్త భీమునికి తెలపడం భీమసేనుడు మారువేషంలో వంట గదిలో కి కీచుకునిని రమ్మన్నడం అక్కడ వారి మధ్య బేకరీ యుద్ధం జరగడం భీముడు కీచకుని వధించడం తమ హవ భావాలతో భాగవతదారని వర్ణించారు ఆదివారం రాత్రి తెలుగుదేశం నాయకులు దుర్గ సముద్రం మురళి ,హరిప్రసాద్ లు తమ కుటుంబ సభ్యులతో కలిసి తండ్రి దుర్గ సముద్రం రామకృష్ణయ్య జ్ఞాపకార్థం భక్తులకు అన్నదానం చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దివంగతులు కీర్తి శేషులు మా తండ్రి రామకృష్ణయ్య గారి జ్ఞాపకార్థం మహాభారత వార్షిక ఉత్సవాల్లో భాగంగా ప్రతి ఏటా భక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు అదేవిధంగా సోమవారం రాత్రి తొట్టికాడఇండ్లు గ్రామానికి చెందిన భారతి భక్తులకు అన్నదానం చేశారు ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వాహకులు భక్తులు పాల్గొన్నారు

# స్థానిక సంస్థల ఎన్నికల్లో సరితమ్మను గెలిపించుకోవాలి

- **కేటి దొడ్డి మండల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆనంద్ గౌడ్**



**నేటి సాక్షి ప్రతినిధి గద్వాల్ : ( రమేష్ ) :** సోమవారం జోగులాంబ గద్వాల్ జిల్లా కేంద్రంలో బృందావనం ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న కేటి దొడ్డి మండల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆనంద్ గౌడ్ మాట్లాడుతూ : 2023 వ సంవత్సరంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో నడిగడ్డ బిసిబిడ్డ సరితమ్మ పోటీ చేసి తక్కువ ఓట్లతో ఓడిపోవడం జరిగింది ఓడిపోవడానికి గల కారణాలు నియోజకవర్గంలో ప్రతి ఒక్క కార్యకర్తకు తెలుసు అని ఈ సందర్భంగా అన్నారు రెండు బంగ్లాలు ఒక్కటై ఒక బీసీ బిడ్డను ఓడించారని వ్యాఖ్యానించారు అనంతరం మాట్లాడుతూ అయినా కూడా సరితమ్మ వర్గం ఎక్కడ కృంగిపోకుండా గా సరితమ్మ వెంట ఇప్పటికి నడుస్తుందని ఎవరో కొందరు పదవుల కోసం ఆశపడి దొంగ కాంగ్రెస్ కార్యకర్తలు వచ్చారు వాళ్లు వచ్చింది కేవలం పదవులు అనుభవించడానికే అని ఈ సందర్భంగా అన్నారు నిజమైన కాంగ్రెస్ కార్యకర్తలు ఎవరో ఈ నియోజకవర్గ ప్రజలకు బాగా తెలుసు అని ఆయన అన్నారు అదేవిధంగా ఈ స్థానిక సంస్థల ఎన్నికల్లో సరితమ్మ అడుగుజాడల్లో మరొక్కసారి నడిచి గ్రామాల్లో ఎంపీటీసీలు జడ్పీటీసీలు సర్పంచులు వార్డ్ మెంబర్లు కైలాసం చేసుకోవాల్సిందిగా ఈ సందర్భంగా ఆయన కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు.

# అనారోగ్య బాధితులకు అండగా సీఎం రిలీఫ్ ఫండ్

**అర్హులైన 27 మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత**

**అందజేస్తున్న బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు**




**నేటి సాక్షి ప్రతినిధి (బాపట్ల జిల్లా) జూలై 21:** అనారోగ్య బాధ్యతలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో ఉపయోగపడుతుందని బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ అన్నారు. బాపట్ల పట్టణం లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బాపట్ల నియోజకవర్గంలో అర్హులైన 27 మంది లబ్ధిదారులకు వైద్య ఖర్చుల సహాయార్థం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంక్షేమ నిది సీఎం రిలీఫ్ ఫండ్ నుండి వచ్చిన సి యం ఆర్ యాఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేసి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ మాట్లాడుతూ ఇది ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంక్షేమ దృక్పథానికి నిదర్శనమని ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రజా సమస్యలు త్వరగతిన పరిష్కరిస్తూ, ప్రజలకు అన్ని విధాలుగా సహాయ సహకారాలను అందిస్తుందని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రజలకు వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా బాధిత కుటుంబాలకు, నిరుపేద కుటుంబాలకు సీయం సహాయ నిధి అందజేసి కూటమి ప్రభుత్వం వారికి ఆపదలో అండగానిలుస్తుందని అన్నారు. వైద్య ఖర్చులు భరించలేని కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మద్దతు ఇవ్వడం ప్రభుత్వ బాధ్యతగా భావిస్తామని, అర్హులైన మధ్యతరగతి పేద కుటుంబాలు సీయం సహాయ నిధి కోసం దరఖాస్తు చేసుకోగలరని ఈ సందర్భంగా తెలియజేశారు. మరింత మందికి ఈ సహాయం అందేలా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాపట్ల పట్టణ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ అమ్మకాలు చేస్తున్న షాపులపై ఆకస్మిక తనిఖీలు

**90 కిలోల సింగిల్ యూస్ ప్లాస్టిక్ ను స్వాధీనం**

**బాపట్ల మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి**



**నేటి సాక్షి ప్రతినిధి,(బాపట్ల ) జూలై21:** బాపట్ల పురపాలక సంఘ పరిధిలో సింగిల్ ప్లాస్టిక్ పై నిషేధం ఉందని, వ్యాపారస్తులు ఎవరు కూడాను నిల్వచేసి అమ్మకాలు చేయకూడదని సోషల్ మీడియా ద్వారా మరియు ప్రసార మాధ్యమాల ద్వారా పత్రికా ముఖంగా తెలియజేస్తున్నప్పటికీ వ్యాపారస్తులు కొందరు గోడౌన్లలో ప్లాస్టిక్ ని విలువ చేసి అమ్మకాలు కొనసాగిస్తున్నారు. మునిసిపల్ కమిషనర్ జి. రఘునాథ రెడ్డి ఆదేశాలతో ప్లాస్టిక్ నిలువలు ఎక్కువ మోతాదులో నిల్వ చేసారనే పక్కా సమాచారంతో సోమవారం శానిటరీ ఇన్స్పెక్టర్ లైన సయ్యద్ నజీర్ మరియు సి. హెచ్ కరుణా వారి సిబ్బందితో కలిసి భావన్నారాయణ స్వామి దేవస్థానం సమీపంలోని బొడ్డుపల్లి వారి వీధి నందు తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల నందు సుమారు 90 కిలోల సింగిల్ యూస్ ప్లాస్టిక్ ను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం కమిషనర్ జి. రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు మరియు వ్యాపారస్తులకు అనేకమార్లు సింగిల్ యూస్ ప్లాస్టిక్ వల్ల కలిగే అనర్థాల గురించి అవగాహన కల్పిస్తున్నామని అయినప్పటికీ అయినా వ్యాపారస్తులు విచ్చలవిడిగా ప్లాస్టిక్ అమ్మకాలు చేస్తున్నారని అన్నారు. ఇకపై ఇదే విధంగా అతిక్రమించి సింగిల్ యూస్ ప్లాస్టిక్ అమ్మకాలు చేసినచో కఠిన చర్యలు తీసుకోవడానికి వెనుకాడబోమని హెచ్చరించారు. ప్రజలు కూడాను స్వచ్ఛందంగా ప్లాస్టిక్ నిషేధించి గుడ్డ సంచులను ఉపయోగించాలని విజ్ఞప్తి చేశారు. ఈ తనిఖీల నందు పురపాలక సంఘ సిబ్బంది సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ మండల సమన్వయ కమిటీ సభ్యుల పర్యటన

- **ఎమ్మెల్యే జిఎంఆర్ ఆదేశానుసారం నాయకుల గ్రామాల బాట**



**నేటి సాక్షి, దేవరకద్ర జులై 21:** మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గ పరిధిలోని దేవరకద్ర మండలం కోయిల్ సాగర్ అడవి అజిలాపురం గ్రామాలలో సోమవారం కాంగ్రెస్ పార్టీ మండల సమన్వయ కమిటీ సభ్యులు పర్యటించారు. దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జి. మధుసూధన్ రెడ్డి(జిఎంఆర్) ఆదేశానుసారం సమన్వయ కమిటీ సభ్యులు ఈ గ్రామాలలో పర్యటించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత జరిగిన అభివృద్ధిని వివరించిన అనంతరం కోయిల్ సాగర్, అడవి అజిలాపూర్ గ్రామాలకు సంబంధించిన సమస్యలు తెలుసుకొని ఎమ్మెల్యే జి. మధుసూధన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తామని ఆయా గ్రామాల ప్రజలకు కమిటీ సభ్యులు తెలిపారు. త్వరలో జరిగే స్థానిక సంస్థ ఎన్నికలో అందరూ కలిసి కట్టుగా సమన్వయంతో పనిచెసి కాంగ్రెస్ పార్టీ సర్పంచ్, ఎంపిటిసిలను గెలిపించాలని ఆయా గ్రామాల ప్రజలకు సమన్వయ కమిటీ సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో దేవరకద్ర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భూనేటి అంజల్ రెడ్డి మరియు దేవరకద్ర మండల సమన్వయ కమిటీ సభ్యులు కొండ గోవర్ధన్ రెడ్డి, హన్మంత్ రెడ్డి, గోపాల్, గోవర్ధన్ యాదవ్, రామాంజనేయులు, మాచేందర్ రెడ్డి, విజయ్ రావు, వెంకటేష్, మాధవు లు, నాగిరెడ్డి, చందు, రాజు గౌడ్, చినయ్య, రంగయ్య గౌడ్, శ్రీకాంత్ రెడ్డి, జైపాల్ రెడ్డి, %ఎం% జాఫర్, వెంకటేష్ గౌడ్, చంద్రమౌళి, రెండు గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజల్లో చిరస్థాయిగా నిలిచే పార్టీ కాంగ్రెస్ పార్టీ

- **బీఆర్ఎస్ ప్రభుత్వంలో అవినీతి, కమిషన్లే మొత్తం**
- **ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి**



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి, ప్రజల్లో చిరస్థాయిగా నిలిచిపోతుందని శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. ప్రజా ప్రభుత్వం గడిచిన 18 నెలల పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే లక్ష్యంగా 18 నెలలు, 18 పథకాలు, 18 రోజులు అనే కార్యక్రమంతో వేములపల్లి, మడుగులపల్లి, మరియు మిర్యాలగూడ మండలాల్లోని పలు గ్రామాలకు సోమవారం స్థానిక ఎమ్మెల్యే బిఎల్ఆర్ వెళ్లి, కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాల కరపత్రాలను ప్రజలకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని సంక్షేమాలు కేవలం ధనవంతులు, ఇంకా ధనవంతులు కావడానికే తప్ప పేదలకు చేసిందని, కమిషన్ల కోసం ప్రజా ధనాన్ని వృథా చేసి రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన కేవలం 18 నెలల్లోనే రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను చక్కదిద్దుతూనే, మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకై మహిళలకు అనేక సంక్షేమ పథకాలు, అందించడంతో పాటు పదేళ్ళగా వాళ్ళు ఇవ్వలేని రేషన్ కార్డులు అందించిందని అన్నారు. ప్రతి పేదవాడికి సన్నబియ్యం పంపిణీ, ఇళ్లు లేని వారికి ఇందిరమ్మ ఇళ్లు మంజూర్, రైతు రుణమాఫీ, బీసీ లకు 42 % రిజర్వేషన్ ఇవ్వాలని ఆమోదించిందని అన్నారు. అతి తక్కువ కాలంలోనే పేద ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందించి పేదల ప్రభుత్వంగా ప్రజాధారణ పొందింది అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అందిస్తున్న సంక్షేమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో మనం వెనకబడిపోయామని, ప్రతిపక్ష నాయకులు చేస్తున్న దుష్ప్రచారాలను తిప్పి కొట్టలేకపోతున్నారు అని కార్యకర్తలకు సూచించారు. కాంగ్రెస్ పార్టీ సంక్షేమాలను ఈ కరపత్రం ద్వారా గడప గడపకు చేరవేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, గ్రామ శాఖ నాయకులు, కార్యకర్తలు మరియు బిఎల్ఆర్ బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.

# "అతిథి" అధ్యాపక పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం







**నేటి సాక్షి - మెట్ పల్లి :** తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా శాఖ – కళాశాల విద్యా కమీషనర్ ( సీసీఈ) శ్రీమతి ఏ.శ్రీదేవసేన మరియు మల్టీ జోన్ జాయింట్ డైరెక్టర్ (జేడీ) ప్రొఫెసర్ డీ.ఎస్.ఆర్. రాజేందర్ సింగ్ లు జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఖాళీగా ఉన్న తెలుగు, పొలిటికల్ సైన్స్, కామర్స్ మరియు కంప్యూటర్ అప్లికేషన్స్ పోస్టుల నియామకం కోసం అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.వేంకయ్య తెలిపారు. సోమవారం రోజున ఆయన విలేకరులతో మాట్లాడుతూ, సంబంధిత సబ్జెక్టులో పోస్ట్ గ్రాడ్యుయేషన్ (పీ.జీ)తో పాటు యుజిసి నెట్, సెట్, పీహెచ్.డి వంటి అర్హతలు గల అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఉంటుందని, ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఈ నెల 22వ తేదీ నుంచి 24 వ తేదీ వరకు కళాశాల కార్యాలయంలో దరఖాస్తులను సమర్పించాలని ఆయన సూచించారు. దరఖాస్తుతో పాటు తమ బయోడేటా మరియు అర్హత, అనుభవం వంటి అన్ని సర్టిఫికెట్ల "జిరాక్స్ కాపీల సెట్"ను విధిగా సమర్పించాలని ఆయన స్పష్టంగా పేర్కొన్నారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు మాత్రం తప్పకుండా ఈ నెల 25 వ తేదీన అనగా శుక్రవారం రోజున అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్స్ తో నేరుగా కోరుట్ల పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉదయం 11 గంటల వరకు తప్పకుండా హాజరు కావాలని ఆయన స్పష్టం చేశారు. దరఖాస్తుదారులు ఆలస్యంగా వస్తే మాత్రం వారి దరఖాస్తులను పరిశీలించడం జరగదని ఆయన స్పష్టం చేశారు. ఇంకా ఇతర వివరాలకు మెట్ పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల కార్యాలయంలో పని వేళల్లో కళాశాల సిబ్బందిని సంప్రదించాలని మెట్ పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.వేంకయ్య అభ్యర్థులకు సూచించారు.

# వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన తుడా చైర్మన్

- **ఏ డే విత్ చైర్మన్..**
- **తుడా పరిధిలోని అన్ని మండలాల్లో అధికారులు ప్రజాప్రతినిధులతో కలిసి పర్యటన**



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి 'ఏ డే విత్ తుడా చైర్మన్' కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. తుడా పరిధిలోని అన్ని నియోజకవర్గాలల్లో స్థానిక శాసనసభ్యులతో కలసి తుడా అధికారులు, స్థానిక ప్రభుత్వ అధికారులు కలసి పర్యటించి ప్రజల అవసరాలు గుర్తించి అక్కడే అనుమతులు మంజూరు చేసే విధంగా నూతన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. అదేవిధంగా ఆయా ప్రాంతాల్లో అనుమతులు లేని లేఅవుట్లను, అనుమతి లేని భవన నిర్మాణాలను గుర్తించి వారు తుడా అనుమతులు పొందే విధంగా చర్యలు తీసుకుంటారు. డ్రైనేజీ నిర్మాణాలు, సిసి రోడ్లు, చెరువుల బ్యూటిఫికేషన్, ప్రభుత్వ పాఠశాలలకు ఆట వస్తువులు మంజూరు చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమం పై సోమవారం తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి తుడా ధికారులతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించి వివరించారు. ఈ సందర్భంగా తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి మాట్లాడుతూ తుడా అభివృద్ధిపై రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు సానుకూలంగా ఉన్నారని కావలసిన నిధులు మంజూరు చేస్తామని సి ఎం హామీ ఇచ్చారని తెలియజేసారు. ప్రతి మండలంలో 5 నుంచి 10 కోట్లు తుడా నిధులతో అభివృద్ధి పనులు చేపడుతున్నామని ఏఏ అభివృద్ధి పనులు కావాలో గుర్తించడానికి ఏ డే విడ్ తుడా చైర్మన్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. తుడాకు మంచి పేరు తీసుకువచ్చే విధంగా తుడా అధికారులు కృషి చేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తుడా సెక్రటరీ శ్రీకాంత్, సూపరింటెంట్ ఇంజనీర్ కృష్ణారెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రవీంద్ర, ప్లానింగ్ ఆఫీసర్ దేవి కుమారి ఇతర అధికారులు పాల్గొన్నారు.